పల్లెపడుచు

[నాటకం]


పినిశెట్టి శ్రీరామమూర్తి



దేశి కవితా మండలి
విజయవాడ - 2

దేశీ ప్రచురణ
ద్వితీయ ముద్రణ
నవంబరు — 1955
హక్కులు రచయితవి
వెల : రూపాయిన్నర

దేశీ ప్రెస్
విజయవాడ-2.



సంపాదకులు :

బొందలపాటి శకుంతలా దేవి

శివరామకృష్ణ

పాత్రలు:

పురుషులు

సూరయ్య	:	గృహస్థు, రైతు	వయస్సు	50	సం॥
గోపి	:	సూరయ్యకొడుకు	,,	12	,,
గంగులు	:	సూరయ్యపాలేరు	,,	40	,,
రంగయ్య	:	సూరయ్యబావమరది	,,	48	,,
చంద్రం	:	రంగయ్యకొడుకు S. I.	,,	22	,,
కామేశం	:	జమీందార్ కొడుకు	,,	18	,,
ఖాసిం	:				

స్త్రీలు:

రమాదేవి	:	జమీందారిణి	వయస్సు	30	,,
కాంతం	:	సూరయ్యకూతురు	,,	14	,,

1950 వ సం॥రంలో కాకినాడలో ప్రఖ్యాతి పొందినటువంటి పృథ్వీ రాజా సమక్షాన జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు నాటక పోటీలలో ప్రథమ బహుమతి పొందిన నాటకం.

* * *

పరిషత్తు ప్రదర్శనంలో పాల్గొన్న నటీనటులు :

సూరయ్య : శ్రీ పినిశెట్టి శ్రీరామమూర్తి
రంగయ్య : ,, ఎ. వి. సుబ్బారావు
చంద్రం : ,, చంద్రమౌ సూర్యనారాయణ
గంగులు : ,, పోకల నరసింహారావు
గోపి : ,, కె. యస్. చలం
కామేశం : ,, లంక సుబ్రహ్మణ్యం
ఖాసిం : ,, జక్కంపూడి సత్యం
కాంతం : శ్రీమతి పి. సీతాకుమారి
రమాదేవి : ,, పి. హేమలత.

మ్యూజిక్ :
శ్రీ టి. గంగరాజు

ఆర్కెస్ట్రా :
శ్రీ పేకి ఆంజనేయులు, పరశురాం, అప్పారావు

పల్లెపడుచు

—★—

ఒకటవ రంగం

ప్రదేశం : [చేలమధ్య [illegible], [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] చేలు చేయుచుంటూ [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]]

పాట :

చేయర [illegible] [illegible]
చేయర ముందడుగు సోదరా ॥చే॥

కన్నతల్లి ధాన్యమిచ్చి కనుపించు చుంటెరా ॥చే॥

వాలుగాలి పిలిచెనే [illegible] [illegible],
ఎగురబోతె [illegible]. [illegible] [illegible] పోవుగా ॥చే॥

గట్టికొంకి బట్టరా, గడుసు మొదలాగరా,
మోపుకట్టి [illegible] [illegible] [illegible] చేయరా. ॥చే॥

[[illegible] [illegible] [illegible] [illegible], [illegible]
[illegible] – పాట పాడుతూ వస్తుంది.]

పాట :

లే లెండోయ్, రా రండోయ్
కూలి రైతూ సోదరులారా,

గోపీ :

ఆకలిదేవత నాశముకోరి

కాంతం :

అందరుకలసి ముందుకుదారి

గోపీ - కాంతం :

వేయగ వేగమె రా రండోయ్

భారతదేశపు యోధుల్లారా. ॥తే లెండోయ్॥

[పాట అనంతరం, గోపి, సైన్యగిగా టిఫిన్ కేరియర్ మూత తెరుస్తాడు.]

గోపి : నాన్నోయ్ ! నాన్నా ! మా బలేకూర

సూర : (వచ్చి) ఏం కూర ?

గోపి : చేపముక్కలు లాగున్నాయ్.

కాంత: వాలుగకూర నాన్నా !

[గంగులుకూడా లోపలనుంచి వస్తాడు]

సూర : ఎక్కడిదమ్మా కాంతం ?

కాంత: చంద్రం బావ పట్టుకొచ్చాడు. ఆళ్ళ చెరువులో వేటాడా రంట.

సూర : గంగులూ ? ఆడికున్న దయ రంగయ్య బావకూడా లేదు. అంతా దానిపోలిక.

గంగు: ఆ తల్లి అన్నపూర్ణమ్మ కదుండే. ఆ యమ్మని తల్సుకుంటేనే పాపాలుపోతాయి.

సూర : బెల్లముండగానే చీమలు చేరతాయిరా ! డబ్బులేని మనిషి చచ్చినవాడితో సమానం. అంతెందుకురా !

మా గోపీగాడి తల్లి ఉన్నప్పుడు రంగయ్య మా యింట్లో నేగా బతికింది. "చెల్లెమ్మా చెల్లెమ్మా" అంటూ వచ్చేవాడు; చేతికి దక్కింది పట్టుకు పోయేవాడు. యిప్పుడంటాడంట...సూరయ్యకూ నాకూ చుట్టరిక మేంటి...అని.

గోపీ : అల్లాగా నాన్నా !

గంగు: సరాలమీద కుసుపు పడిమంత్రాన్న సిరి అన్నారు. డబ్బుండీ డబ్బు! డబ్బే పలికిత్తాదా పలుకులు.

కాంత: కూర చల్లారిపోతుంది నాన్నా !

సూర: తిండికే మొచ్చిందమ్మా, తల్చుకుంటే గుండెలు తరుక్కుపోతున్నాయ్ ... ఒకనాడు ఇరవయి యకరాల కం డ్రికి మోతుబరి రైతుని. ఈ రోజుని రెండెకరాల్లో నిలబడ్డాను. కాలు బయట పెడితే యెక్కడ కంది పోతాయో నీ పాదాలని కళ్ళల్లో పెట్టుకుని కాపాడాను. ఈ నాడు గడసత పొలాలలోన కుండు తెప్పించుకోవల సిన గతి పట్టింది.

కాంత: పదిబారల దూరంలో వున్న యింటికి దగ్గర్నుంచి, అన్నం తీసుకు రావడమే తప్పా నాన్నా ?

గోపీ : గడిచేవాళ్ళు బురకాలు కప్పుకోని గోసాలు సేస్తారు. రెక్కాడితేగాని డొక్కాడదు. మనకెందుకు లే ఆనీటూ గోటూను.

సూర : అంటే సరిపోద్దంట్రా. సీటిగలవాళ్ళు వీధిలో నిలబడితే వేలెట్టి సూపిస్తారు. ఘోషాచేస్తే విలువ. మంచున్నా,

చెప్తున్నా యెంత మర్యాదగల కుటుంబంరా అని పొగిడేస్తారు.

గంగు: రమాదేవిగోరి యవ్వారంలో ఉన్న కిటుగద్దదే! రంగయ్యగోరు బాగుపడ్డానికి కారణం యేంటి?

కాంత: ఉష్. గంగులూ! రంగయ్యమావొస్తున్నాడు.

గంగు: అదేనమ్మా రాస్కారం! ఉన్నోళ్ళు మాటంటే వూరవతలున్నోళ్ళు కూడా ఉలుక్కు మడతారు. లేనోడి మాటల్లో సత్తెంవున్నా లెక్కేలేదు...మాయదారి పెపంచకం...

[రంగయ్య ఆ మాటలు వింటూ వస్తాడు]

రంగ: ఏవిఁటోయ్! సూరయ్య బావకు వేదాంతాలు చెబుతున్నావ్?

గంగు: నే నెంతటోణ్ణి బాబయ్యా ఏదాంతకాలు సెప్పటానికి. యేవన్నా సెపితే మీలాంటి గ్యానం తెలిసినోళ్ళు సెప్పాలిగాని...

రంగ: యేం బావా! వీణ్ణి పాలేరుగా ఉంచింది, మాటలు చెప్పడానికే అనుకుంటాను.

గంగు: యేమండోయ్ బాబూ! ఇది మీ పొలవ్వాం కాదూ, మీపనీ సేయటల్లా, నా పెత్తాపన మీకెందుకంట?

రంగ: నోరుముయ్యరా! తలబిరుసు తగ్గించుకోకు కూలివాడి లక్షణాలతోనే బ్రతుకు?

గంగు: ఏం? ఇప్పుడు కలకటేర్నయ్యానా! ఇదిగో బాబూ మీ రెలా పెద్దరైతులయ్యారో మీరుకూడా గ్యాపకం పెట్టుకోని...

సూర: గంగులూ! పొగరమోస్తనం యెక్కువగా ఉందే? పెద్దోళ్ళతో పేచీకి దిగుతావెందుకురా? నీ పని నువ్వు చూసుకోరాదూ?

గంగు: ఉన్న మాటంటే పొగరుమోస్తనవేం అంటారులెండి. అంతా... పెద్దమనుసులే... (అంటూ వెళ్తాడు.)

సూర: వాడికేం తెలీదు బావా!

రంగ: ఎందుకు తెలీదూ! నువ్వు లోకువిచ్చి నెత్తిమీదయెక్కించుకోని వాణ్ణలా తయారుచేశావ్.

సూర: నేను తయారుచేసేదేముంది బావా!... కూలీ, రైతు, అని భూదేవి దగ్గర ఫేదాలెత్తుకుంటే పనులెలా సాగుతాయి.

రంగ: బాగుంది. ఇంట్లోకి తీసుక వెళ్ళి అన్నం పెట్టలేక పోయావ్? వాడుకూడా పెద్దరైతయ్యేవాడు?

సూర: పెట్టుకోస్తే కులాలు గిలాలు పక్కనే పెట్టి, వాడికీ ఇంట్లో అన్నం పెట్టాలి. వాడూ రైతేనా అంటున్నావు. నిజం ఆడితే నిష్ఠూరం గాని, రైతంటే ఎవరు? మట్టి పిసకనివాడు రైతేట్రా...

రంగ: మరి యీ భూముల్లో దేవుళ్ళంగారా!

సూర: చెట్టుపేరు చెప్పుకోని కాయలమ్ముకునేవాళ్ళు.

రంగ: యేమిటి?

శంకర: నిజమేనాబావా! వాళ్ళను భూస్వాములనో, పెట్టుబడి దార్లనో అనాలి. అంతేగాని రైతోడంటే నాకు నచ్చదు.

రంగ: గడవక స్వంతంగా వ్యవసాయం చేసుకునేవాళ్లు ఈలా గనడంలోనే గొప్పతనముంది.

గోపి: పొరపాటు మామయ్యా! అన్యాయంచేసి మా నాన్న మన్నా ఆస్తిగడిస్తే బావలాగ బి. యే. దాకా చదివి ఏ ఇనస్పెక్టర్ ఉద్యోగం కోసమో పాకులాడేవాణ్ణి.

రంగ: అందుకేగా అ, ఆ లతోనే అంతమైంది నీ చదువు. నీలాంటివాడు పుట్టాడు కాబట్టే మీ నాన్న మహా సుఖాన్ననుభవిస్తున్నాడు.

గోపి: నువ్వు రమాదేవిగారి యిల్లు పట్టుబట్టే జమీందారు గారు పోయారు. నువ్వు అన్యాయం చెయ్యబట్టే మా నాన్న యిలా అయ్యాడు.

సూర: గోపీ!

రంగ: ఈ మాత్రందానికే యింత మిడిసిపడుతున్నాడు. ఇంకా వుంటే వీణ్ణి పట్టగలమా.

కాంత: ఇప్పుడైనా ఎవరిసొమ్మూ ఊరికే తినడం లేదులే మావయ్యా!

రంగ: ఓ, హో, హో! కాంతమ్మగారా! ఇంతవరకూ చూడనేలేదు కోడలా!

కాంత: చూస్తే మాత్రం నీకు కనపడతామూ! మా అమ్మతో పాటే...

రంగ : మావయ్యకూడా పోయాడు. అంతేగా? అనమ్మా అను. నీకడ్డేముంది. అనవలసినదానవు నువ్వు; పడవలసిన వాణ్ణి నేను. కాలం!

సూర : పిల్లలతో యేమిటి బావా!

రంగ : పెద్దమాటలాడే పిల్లలదగ్గర పెద్దవాళ్ళు కూడా చిన్నవాళ్ళే. మంచీ మర్యాదా తెలిసుంటేగా...

సూర: నిజం రంగయ్యబావా! నీ మర్యాద ముందు మా మర్యాదెంత? ఆస్తిపోతే...మర్యాదకూడాను.

గోపి : ఆస్తి వుంటేనే యేమిటి, మర్యాద? అయితే మావయ్య ఆస్తికన్న రంగసానికే యీ వూళ్ళో యెక్కువ ఆస్తి ఉందే!

సూర: ఊరుకోరా! మర్యాద తెలిసున్న మామయ్య దగ్గిర అలా మాటలాడితే కోప్పడతాడు.

రంగ: పిల్లలూ తెలుసుకున్నారు, నువ్వూ తెలుసు కున్నావ్ మర్యాద. ఇంతకన్నా మర్యాదేముంది? సిగ్గూ శరం లేకుండా వయస్సొచ్చిన పిల్లని చేలగట్లుల్లో తిప్పుతున్నావ్ గా...రేపటినుంచి...

సూర: రంగయ్యబావా! నిదానించి మాట్లాడు? మంచి మనిషి కొకమాట, మంచి గొడ్డుకొక దెబ్బ. నీతిని చంపుకుంటే నేనూ నీలాంటి వాడినే; చుట్టరికాన్ని చూసి ఊరుకున్నాను.

రంగ : లేకపోతే...

సూర: నువ్వన్న మాటకు 'నీ కళ్ళు తెరిపించేవాణ్ణి!

రంగ: కళ్ళు తెరుచుకునే కాలం త్వరలోనే వస్తుంది. కంగా రెందుకు? ఖాసిం, కామేశం, వస్తున్నారు. ఆ కబురు చెప్పడానికే వచ్చాను. రేపే పట్నంబడి. (వెళ్తాడు)

కాంత: అబ్బా...యెంతకోపమో మావయ్యకి...

గోపి: (టిఫిన్ కేరియర్ తీసుకొని) ఇదిగో సూరయ్యబావా! కాసిం, కామేశం వస్తున్నారు. రేపే పట్నంబడి...ఇది... మనపట్నంబడి. (అంతా నవ్వుతారు. సూరయ్య గోపీ లోపలకు వెళ్తారు)

[కాంతం ధాన్యం కొలుస్తూ పాడుతుంది. చంద్రం వెనకాల నుంచివచ్చి పాడతాడు.]

పాట:

కాంతం:

ఎరో! మారి ఎరో! మారి ఏరో!

చంద్రం:

ఓహో

కాంతం:

చెట్టూమీద తుమ్మెదాల ఝుమ్మురేలరా

చంద్రం:

ఆహా ॥ఎరో॥

నవ్వుచున్న పువ్వుగుండె తేనెచూడగా
తేనేచూడగా

దవ్వునుంచి చివ్వుమంచు దరికిచేరగా
దరికిచేరగా ॥ఎరో॥

శాంతం :

కోకిలమ్మ పాటలోని కోతలేమిరా....

కోతలేమిరా, కోతలేమిరా.

నీతిజాతి మరిచిపోయి మోతలేలరా,

మోతలేలరా, మోతలేలరా.

చంద్రం :

వలపులోనె కులుకుచూడ పలుకుచున్నదీ పలుకుచున్నది,

పలుకు, లోనె మురిపెమూడ వలపుయున్నదీ

వలపుయున్నది ॥ఎదో॥

శాంతం :

గాలిలోనె వాసనలా గోలలేమిరా !

గోలలేమిరా, గోలలేమిరా !

సోలిపోయె మనసుచూడ, చోద్యమాయెరా,

చోద్యమాయెరా, చోద్యమాయెరా ! ॥ఎదో॥

చంద్రం :

జోహాఁ.

శాంత: నువ్వు దొంగతనం చెయ్యడానికి వచ్చావ్.

చంద్ర: ఎవర్ని ?

శాంత: ఒంటరిగా వున్న ఆడదాన్ని.

చంద్ర: అలాగా ?

శాంత: అందుకు నిన్ను ఖైదు చేస్తా.

చంద్ర: చిత్తం !

శాంత: దొంగని కట్టిపారేస్తాను.

చంద్ర: నీ చేతుల్లోనేనా ?

కాంత: ఎవరెదురుగా మాట్లాడుతున్నావో తెలుసా ?

చంద్ర: ఎవరు ?

కాంత: ఇనస్పెక్టర్ !

చంద్ర: ఎప్పటినుంచీ ఉద్యోగం ?

కాంత: ఎంత ?... రేపో మాపో మనకి ఆర్డరొస్తుంది.

చంద్ర: మనకే నేవిటీ దెబ్బలు. (ఇద్దరూ నవ్వుకుంటారు)

కాంత: నువ్విక్కడుండగానే మానయ్యను పట్టపగ్గాల్లేకుండా పోతున్నాయి; నువ్విక ఉద్యోగానికెళ్ళావంటే...

చంద్ర: వెళితే...

కాంత: ఉన్న భూమి అమ్మిస్తాడు. మాకొంప కూడా లేకుండా చేస్తాడు.

చంద్ర: ఎవరు ?

కాంత: మీ నాన్నే... మానాన్నని అమాయకుణ్ణిచేసి యీ గతికి తీసుకు వచ్చాడుగా; ఇకనుంచి...

చంద్ర: అలాగెప్పటికీ జరగదు కాంతం. నేను యెంతదూరంలో ఉన్నా, నా మనస్సెప్పుడూ యిక్కడే వుంటుంది.

కాంత: (విచారంగా) ఏమో... మాకు అమ్మలేదు. మావయ్యకూడ దూరమయ్యాడు.

చంద్ర: ఛీ ! అవేంమాటలు కాంతం ! కాంతం ! ఇలారా !

[కాంతం దగ్గరకు వస్తుంది]

చంద్ర: ఆ పిట్ట లేంచేస్తున్నాయి ?

కాంత: పక్షు తింటున్నాయి.

చంద్ర: కాదు...ఆ జంట...

కాంత: మాట్లాడుకుంటున్నాయి.

చంద్ర: అదీకాదు...(దగ్గరగావస్తాడు)

కాంత: (గ్రహించి) అదా! నీ చెవి పట్టుకోమంటున్నాయి. ఇలాంటి చిలిపిపనులు చెయ్యొద్దంటున్నాయి. (చెవిపట్టుకుంటుంది)

చంద్ర: నేయను తే విడిచిపెట్టు ?

కాంత: ఇంక అలాంటివి చూపించకేం ?

[రంగయ్య వస్తాడు - చంద్రం కాంతం నివ్వెరపోతారు.]

రంగ : ఇంతక్రితమే అన్నాగా. సూరయ్యకు పెద్దకోపం వచ్చింది. చంద్రం! ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి పసశాల చచ్చినట్లు యివేం పనుల్రా !...వేటగాడు గాలం వేశాడనుకున్నా, చేపకూడ త్వరగా వళ్ళ, ఎరనూ ముట్టుకోలేదే; ఇంత చదువూ చదివి...

చంద్ర: ఏమిటి మీరనేది ?

రంగ : ఎరకే పడటానికి ముందు వెర్రివాడవౌతున్నావూ అని.

చంద్ర: నేనా ?

రంగ : కాదు.

కాంత: ఎవరు ?

రంగ : నువ్వే.

చంద్ర: వేటగాడు మావయ్యా, చేపను నేను, అర్థమైందా కాంతం. నాన్నా నిన్న నే మన చెరువు వేటాడారు కదూ ! ఆ జ్ఞాపకంలో యేదో అనేశారులెండి. న్యాయంగా చూస్తే; ఆమె ఎరా కాదు, నేను చేపనూ కాదు, మొదదున్న మానవ్రులం మాత్రమే !

[కాంతం మరోకవైపు వెళ్తుంది]

రంగ : అందుకే నేవిటీ సిగ్గులేకుండా చేలగట్లల్లో...

చంద్ర: ఆడుకుంటాం ! పాడుకుంటాం !

రంగ : ఆ పైన మొత్తుకుంటాం.

చంద్ర: ఎందుకు ?

రంగ : ఇంకా యెందుకని అడుగుతావేమిట్రా! బి. ఏ. చదువు కున్న నువ్వు ఆ పిల్లను ... ?

చంద్ర: పెళ్ళిచేసుకుంటా.

రంగ : ఆఁ.

చంద్ర: ఆలోచించండి నాన్నా !

రంగ : ఏమిటి ?

చంద్ర: అత్తయ్యకిచ్చిన వాగ్దానం.

రంగ : ఏమనిచ్చాను ?

చంద్ర: కాంతానికి నన్నిచ్చి పెళ్ళి చేస్తానని.

రంగ : ఎవరన్నారు ?

చంద్ర: మీరే అన్నారు. నేనుకూడా విన్నాను. అప్పుడు బాగా చిన్నవయస్సు నాది. కాని, ఆనాటి విశా

మాటలు ఈ వయసులో బలవత్తరమైన కోర్కెలుగా మారాయి. మీ కళ్ళను మే మెప్పుడూ యింత చనువుగా కనుపించలేదు. కనుపించింతర్వాత దాచడం కూడా నా చేత కాదు. నేను కాంతాన్నే పెళ్ళాడ్తానని మరోకమారు చెపుతున్నాను.

రంగ : చంద్రం ! ఆమె తృప్తిగా చావడంకోసం ఆ మాటన్న మాట నిజమే. కాని, బ్రతికున్న వాళ్ళ భవిష్యత్తును బాగు చేయటం చచ్చినవాళ్ళుకాదు, బ్రతికున్నవాళ్లే... కాబట్టి, చచ్చినవాళ్ళకిచ్చిన వాగ్దానాన్ని తెలివైనవాడు వచ్చినవాళ్ళతోనే సమాధిచేస్తాడు.

చంద్ర: నాన్నా !

రంగ : నువ్వు నాతో ఈ విషయంలో ఏకీభవించాలి.

చంద్ర: నా చేతగానిపని.

రంగ : చంద్రం !

చంద్ర: ఆత్మను చంపుకోలేను.

రంగ : నేనూ ! చెబుతున్నది...

చంద్ర: ఎవరు చెప్పినా సరే.

రంగ : నన్ను ఎదిరించి ఇల్లూవాకిలీ లేకుండా పోయేవాడికి అల్లుడికి ఏలాగా ?

చంద్ర: నాన్నగారూ! మానవుడు మానవుడుగానే బ్రతకాలి. జంతువుగా బ్రతకడం నా చేతగాదు.

[నిష్క్రమిస్తారు – చంద్రం, రంగయ్య వేర్వేరుగా.]

సూర: కాంతమేది, చంద్రం ?

చంద్ర: అలా వెళ్ళింది. (వెళ్తాడు)

రంగ : కాంతానికి చంద్రాన్ని కాపలా పెట్టావా బావా ?

సూర: అలా అడుగుతావేమిటి ?

రంగ : అబ్బే యేమీలేదులే. (నవ్వి) పాపం. నువ్వు చాలా ఆశలో పడ్డావు.

సూర: అంటే ?

రంగ : నా చెల్లెలు పోతున్నప్పుడిచ్చిన వాగ్దానాన్ని జవుప్రతా ననే నమ్మకంతో నీ వుంటే, ఆ ఆశ నిరాశ అవు తుందని యెప్పటినుంచో చెప్దామనుకుంటున్నాను.

సూర: కాంతం పెళ్ళిగురించా ?

రంగ : అవును.

సూర: పేదవాణ్ణి !

రంగ : అందుకే. లక్షాధికార్ని అల్లుడుగా చేసుకోవడం తప్పంటున్నాను.

సూర: ఆడి తప్పడం మంచిది కాదు బావా ! పనిమిపోయినా మాట నిలుస్తుంది.

రంగ : నీతనే ఖ్యాతికోసం నేను బ్రతకడంలేదు.

సూర: అందుకు నీతిలేని గోతిలోనే కూలిపోతావా ?

రంగ : మాటలు పెంచడం అనవసరం.

సూర: బావా !

రంగ : బానా! అని పిల్చినా నా బంగారం నీకేమీ అంటదు.

సూర: నా దగ్గర బంగారమున్నప్పుడు, నువ్వు నాకు బానిసవే అయ్యావ్. నువ్వు కానీకికూడా ఆశించే ఆ రోజుల్లో, నా ఆస్తిచూచి, ఆశపడి మా అమ్మాయికి మీ అబ్బాయిని చేసుకుంటానని మాటన్నావ్. కాంతానికీ, చంద్రానికీ, పెళ్ళవుతుందని పదిమంది బంధువులు అనుకున్నారు. కాలం మారింది. నువ్వాస్తిపరుడవయ్యావు, నేను పేదవాణ్ణయ్యాను. అది కారణంగా అన్నమాట తప్పుతావా? యిది నీకు ధర్మంగా ఉందా? ఇక నేను పదిమందిలో తలెత్తుకుని ఎలా బ్రతకను?

రంగ : ఒకళ్ళ బ్రతుకును గురించి మరొకళ్ళు ఆలోచించవలసిన రోజులు ఇవికావు. పీటలమీద పెళ్ళిళ్ళే ఎగిరిపోతున్నప్పుడు యిదొక లెక్కే కాదు. (వెళ్తాడు)

[సూరయ్య స్తబ్ధుడై అలాగే చూస్తూంటాడు. కాంతం విచారంగా వస్తుంది]

సూర: (బాధగా) అమ్మా!

కాంత: విన్నాను నాన్నా!

[యేడుపు మొగంతో నిలబడుతుంది. సూరయ్య కాంతాన్ని ఓదార్చగల ధైర్యంలేక వచ్చిన దారినే విచారంగా వెళ్తాడు. గంగులు, కాంతం వచ్చిన దారినే వచ్చి కాంతాన్ని చూసి, కాంతం చూస్తున్న శూన్య ప్రదేశాల దెసకు చూస్తాడు.]

గంగు : అంతా అంతే! అమామీకులు, మా అయ్య సొప్ప లేదో రంగయ్యంటే; రంగులు మడిసిరాఅని; కాంతమ్మ

గోన్నా ? (కాంతం పరధ్యానంగా గుర్తిస్తుంది) అంటారేం యెందుకు ? మీ సంసారం చితికిపోయినప్పుడు కారణం యీ రంగయ్యగోరు కాదేంటి ! మీ అమ్మగోర్ని- జబ్బుచేసినప్పుడు. మందుకనీ మాపులకనీ, నాంకోరనీ, కూరంతో అప్పుచేస్తే ఒప్పులకి ఒప్పులు కొంటి బంగారం లాంటి పదెకరాల బూములు పోగొట్టుకున్నారు గదా. అప్పుడు సెంటు బూమురాదా యీ రంగయ్యగోరికి. రాస్తారంగా రమాదేవిగారి దగ్గర తీలుదిగున్న డబ్బేగా ఆయన ఆస్తంతాను.

కాంత: ఏం గంగులూ ! రమాదేవిగారికి ఇంకా మా నాన్న బాకీ ఉన్నాడటగా !

గంగు: ఏంబాకీ అమ్మా ! న్యాయం చేయిస్తేగా. మాలాటోళ్ళ కితం మురికినిలిసి, సంటబూములన్నీ సాగుచేస్తే మగతాకింద దస్తావేజులు రాయించేదాకా ముక్క- ట్టుకు యెక్కిసెట్టారుగా యీ రంగయ్యగోరు. మీ నాన్న గోరు దైబంలాంటోరు కామట్టి సరిపోయింది.

కాంత: రమాదేవిగారికి మాత్రం న్యాయం లేదు ?

గంగు: న్యాయం ! న్యాయానికీ ఆవిడగోరికి సాలా దూరం తల్లీ ! అసలు జమీందారుగోరు సచ్చిపోడానికి కారణం యేంటి ? పోలీసోళ్ళ నిగాలో ఆ కేసింకావుంది లెండి. యిదుగో శవం తగలబెట్టిన తర్వాత ఆ రాస్కారం ఆళ్ళకి తెలిసిందంట. లేకపోతే నాయాల్ది, ఆ రంగయ్యని డోక్కసించేసి, డోలు కట్టియ్యరూ.

ఆళ్ళొత్సల్లి సిత్తాకోరుగ్యా! ఒక్క దారుణమయిందే.
ఆవిడ సవితి కొడుకున్నాడు, కామేశంగోరు——

కాంత: ఎవరూ ?...పిచ్చిగా మాట్లాడతాడు.

గంగు: ఆఁ ఉద్దుగదీ—అమాయికురాలివమ్మా! పిచ్చి కాదమ్మా మందెట్టారు. మందు ..ఓలమ్మో...ఎక్కడన్నా అని గినేవ్...మా సెడ్డ అసాకారం.

కాంత: మందెవరు పెట్టారు ?

గంగు: ఓరి బాబో! మీకు చెప్పడం నా పేనంమీదకే వచ్చిందే, లమ్మోయ్! కలోళ్ళ రాసాకారాలు, కడుపులో ఎట్టుకోవాలి...రంగయ్యగోరంటా...టా...టా

[ఖాసిం బెడ్డింగ్ సూట్‌కేసుతో ముందుకువస్తాడు, వెనుక సెల్లో కెమెరా చేసుకొని కామేశం వస్తాడు]

ఖాసిం: తూ త్తేరీ - టా - టా - టా - క్యారే గంగుల్.

గంగు: మరేదాగా మాట్లాడనయ్యా! సాయిబయ్యా!

ఖాసిం: మరేదా గిరేదా హెందుక్కు గానీ రంగయ్యగార్ హెక్డా?

గంగు: కాపలా ఎట్టావా? కావలిత్తే ఎతుక్కో?

[కాంతం వెళ్ళబోతుంది.]

కామే: ఏయ్ సిల్లా! వెళ్ళిపోకు!

కాంత: ఏయ్ పిల్లా! ఏయ్ యేంటి? గేదనుకున్నావా?

ఖాసిం: అదికారీ బిడ్డల్కి హాలా సమాదానం సెప్పాకూడదమ్మా!

కాంత: యెవరికీ అధికారులు ? భూములపగాని మనుష్యులక్కాదు.

గంగు: గూబ గుయ్యిమనే మాటనేశావ్ తల్లీ !

ఖాసిం: పేడ్డవలసినా మాటా పేడ్డావ్.

గంగు: ఏయ్ ! కాశిమోయ్! నేను సర్రైనోణ్ణికాదు తెలుసా !

ఖాసిం: కాకపోతే మాకీ సరీచేస్తాంలే. మాదీ ముస్లింకిబేటా.

కామే: (కెమేరా సర్దుకుని) రెడీ, మీరిద్దరూ కుస్తీ పడుతున్న పోజులో నిలబడాలి.

కాంత: వాళ్ళతో నీకేంటిరి గంగులూ ! నీ పని నువ్వు మానుకో! నేను నాన్నను తీసుకొస్తాను.

[గంగులు వెళ్తాడు, కాంతం వెళ్ళబోతుంది]

కామే: ఏయ్ వెళ్ళకు. ఆగు.

కాంత: బుద్ధుందా లేదా. యెన్నిసార్లు చెప్పాలి మీకు. ఏ.యే ఏమిటి ?

కామే: (కెమేరా చూస్తూ) బ్యూటిఫుల్ పోజ్ ...అలాగే ఉండాలి...వన్...టూ...(కాంతం వెళ్తుంది) త్రీ...

ఖాసిం: (నవ్వుతూ) మన్సీ పెళ్ళింగతర్వాత యేడ్పిపా పడుతుంది వండి.

కామే: యూస్ లెస్. ముందు చెప్పొద్దా మాట.

ఖాసిం: అరె...అయ్యాగార్. హిందూ ఆడామన్సుల్కీ పోటోలు తీస్తే హీపుల్కీ సెడ్తాయ్.

కామే: నాకు తెలుసులేవోయ్. క్రితం తీశాను నాలుగు ఫొటోలు.

ఖాశిం: వాళ్ళ దేశాన్నై...నై...

కామే: ఏం. యేంచేస్తారేంటి...మరచాను. అవన్నీ జేక్ పోజులే.

[రంగయ్య ఆనందంగా వస్తాడు]

రంగ: కామేశంగారు వచ్చారేమిటి ! మీ కోసం యిక్కడికి రెండుసార్లు రావడం పోవడం జరిగిందంటే నమ్మండి.

కామే: స్టాప్ – కదలకండి ! నైస్‌గా ఉన్నాయ్, ఫీలింగ్సు.

ఖాసిం: (కెమేరాకు చెయ్యి అడ్డుపెట్టి) పెద్దమన్సుల్కి వస్తే పోటోల్ గిటోల్. తప్పునండి...రంగయ్యగార్! కోపం దాన్కి తిప్పిచ్చావద్దూ అండి.

రంగ: నాకు తెలియదు ఖాసిం. అచ్యుతంగారు పోయారు పాపం! ఈయనది చిన్నవయస్సు. అంతా రమాదేవి గారిమీద పడింది. ఆమెది మాత్రం ఏమంతవయస్సు. వీరి నాన్నగారికీ నాకూ ఉండే స్నేహాన్నిబట్టి ఆయన పోవడంతోనే–ఆ కుటుంబ బాధ్యతనూ, ఇటు భూముల భారాన్ని మోయవలసి వచ్చింది.

ఖాసిం: ఔను పాపం. మాదీకళ్ళతో రోజూ చూస్తాపుండాన్ గాదూ మారాజ్ !

రంగ: లోకులేమనుకున్నా సరే ! బ్రతికినంత కాలం జమీందారుగారంటూ తిరిగి, పోయింతర్వాత దూరంగా వుంటే బాగుంటుందంటావా ఖాసిం ?

ఖాసిం: లోకుల్ కాకుల్ వండి. మంచీ చెడ్డా అంటార్. చెడ్డా మంచీ అంటార్.

కామే: (ఏడుస్తూ) రంగయ్యగారూ! చంపేస్తున్నారండీ. గడ్డిలో పెట్టి ఆ దూడల్ని చంపకపోతే బయట పెట్టి కొట్టకూడదాండి?

రంగ: (నవ్వి) అది తప్పనూర్పండీ.

ఖాసిం: అరెహల్లా! బైట పెట్టికొట్టి బాడీ పంపించవాలె హెక్క బుద్ధీవండి మీదీ.

కామే: ఇక్కడే దేవుండు ఖాసిం. నాలుగుపాట్లు లాక్కొస్తా.

ఖాసిం: బాప్రా యాద్ కరో — ఉడవాళ్ళ...

కామే: పోవోయ్! నాకు చెప్పాలేమిటి. త్రీ యియర్స్ యక్స్పీరియన్స్ లైబ్రిల గెంతివ్వాలో, ఏ యాంగిల్లో యే పాటు లాగాలో... (వెళ్ళిపోవు)

రంగ: ఇంత పైత్యంమనిషి ఎట్టా వ్యాడేటురే?

ఖాసిం: ఖర్మం అండిబాబూ ఖర్మం. లచ్చాచి కొరి బేటాయేన్నిం! పిచ్చివాడి పద్దది హేష్ట్రి! రంగయ్యగార్! నౌకరీకి వచ్చి నాల్గామూసాలు అయింది. హమేశా దేఖ్తా. రోజూ రోజూ బడాపాగల్ హైపోతూ హుండాడ్. హేష్ట్రీ జబ్బా అండి?

రంగ: నాకూ అదే అర్థం కావడం లేదు.

ఖాసిం: [illegible]రె! మీరాంకీ ఎంద్కు- అర్థం అవుతుంది. పెద్దాపెద్దా డా[illegible]లే యీ జబ్బూ హేంటో తెల్వాలేదు-క్యాజీ! సుమా [illegible]క్యా హేంట్రా?

రంగ: [illegible] మనం కనిపెస్తామూ, [illegible] లేకపోయినా [illegible]షం జాస్తి.

ఖాసిం: [illegible] చెప్పాడ్ బాకీ?

రంగ: నా మాటలెక్కా- సత్తెమా. యేదో కావలసిన వాడు గదా అని కనుప్పుండబట్టలేక ఆ అయిదెకరాల పొలం అమ్మగార్నడిగి యిప్పించాను.

ఖాసిం: సగతా హిష్టూ హిచ్చేదీ లేదూ హేంట్రా?

రంగ: మగతా యిస్తాడులే. లోగడబాకీ రాబట్టుకోవడం కష్టం.

ఖాసిం: హిచ్చేదీ లేదూ అంటే అమ్మాగార్ ఊర్కో-వద్దూ [illegible]హామాండ్.

రంగ: [illegible] అమ్మగారు చెప్పినట్టు అక్షరాలా అలాగే [illegible]. కంగారుపడి[illegible]నేగాని – (సూరయ్యవస్తాడు)

రంగ: ([illegible]) ఆ – కంగారుపడితే యెలా ఖాసిం. ఏదో – [illegible] చెయ్యా [illegible]డు.

సూర: [illegible]యింపయ్యా ఖాసిం, వచ్చి.

ఖాసిం: [illegible]దీ [illegible]చ్చేదాంస్కి- మీరాకూ సంబంధం లేదూ [illegible]. సగతా, గిగతా ముట్టాచెప్ప పైసా, గియిసా [illegible]స్తే పట్కుపోతాం.

సూర: లంకమేతకు గోదావరీతకు సరిపోతుందాయె యేం చెయ్యను ఖాసిం. కళ్ళారా చూస్తున్నావ్. ఎకరానికి పన్నెండు బస్తాలు మగతా. రాసులు చూడబోతే ఎనిమిది బస్తాలు అంచనా తేలింది. ఎంతవరకు తరుగు తుందో చెప్పలేను. అర్వై బస్తాలు మిాకిస్తే – మిగి లేయి యిర్వై. రంగయ్యబావకు పదిబస్తాలివ్వాలి. పాలేరుకు పదిబస్తాలు. చూడబోతే సంవత్సరం పొడు గున పడ్డశ్రమంతా – బూడిదలోపోసిన పన్నీరు.

ఖాసిం: దీనిలో మిగిలేదీ నైతో....

సూర: స్వంతంలో దిమ్మంటావా ?

ఖాసిం. హెచ్చేదాన్కి లేకాపోతే చిక్కుల్కి పడ్తార్.

రంగ : యేదో లేదనిపించుకుంటాడులే ఖాసిం – బావా! కాస్తో కూస్తో యిచ్చి...

సూర: మిా కడుపులన్నీ నింపాలంటావ్. నా కుప్ప నూర్చు కోవడం నీ కళ్ళారా చూశావ్. కుంచెడు గింజలు మిగిలాయా ? మిగిల్తే నీబాకీ యిప్పటిదాకా ఉంచు కుంటానా? [illegible] పైనుంచి తీర్పులు తీసుస్తు న్నావా ! [illegible] !

రంగ : బాకీ తీర్చమని చెప్పడం నీకు తప్పుగానే కనిపిస్తుందిలే– బాకీ తీసుకున్న తరవాత తీర్చటం మన బాధ్యత.

సూర: నాలికా తాటిపట్టా అది – నేను బాకీ తీసుకోవడం నువ్వు కళ్ళారా చూశావా ?

రంగ: తీసుకోపోతే తిన్నదాసికే రాశావ్ దస్తావేజులు. ఏయ్ ఖాసిం! నేను చెప్పలేదూ? ఈయనగార్కి కోపం యెక్కువని...

ఖాసిం: కోపం దేన్కి కోపం – హెవరికోపం వాళ్ళకే నష్టం. సూరయ్యాగార్! మీాదికోపంతో మాదీ సంబం దాన్కిలేద్. బాకీదేనా...నైతో...

సూర: దావా చేయిస్తావా?

రంగ: దావా యేకాదు.

సూర: ఏం చేయిస్తావేంటి?

రంగ: చేయించేదే.

సూర: అంటే!...

రంగ: చెప్పు? ఖాసిం!

ఖాసిం: మగతాభూమిా మీాదీ చేతిలో ఉండదుతీస్కుంటాం!

సూర: (భయంగా) ఆఁ!

ఖాసిం: (బెడ్డింగ్ తీసుకుని) నడ్వాండీ రంగయ్యాగార్! మకాం మాదీ పొలంమీాదా వేస్తాం.

[రంగయ్య, ఖాసిం వెళ్తారు. సూరయ్య నిర్విణ్ణుడై చూస్తుంటాడు. తెరవెనుకనుంచి పద్యం వినిపిస్తుంది.]

పద్యం:

మునుగతించె వైపరీత్యములు మనకురాగ
అట్టి కాలమ్మె కష్టాలు పుట్టయోను
దాటశక్యంబుకాదిల దారిలేదు,
రక్షణో, భక్షణో యిది రైతుబిడ్డ

[అటునుంచి గంగూ, ఇటునుంచి
గోపి ప్రవేశించి సూరయ్యను చూసి]

గోపి : (భయాశ్చర్యాలుగా) నాన్నా !

గంగు : (ఆశ్చర్యంగా) బాబుగారూ !

సూర : (కళ్ళనీళ్ళతో) రంగయ్యగారూ రైతే – రైతు కష్టం రైతుకు తెలుసుంటాను. సత్యమిది. పేదరైతును చూస్తే పెద్దరైతుకు లోకువ. ఇంకా అణగదొక్కాలనే కోరిక. రైతంటే రెండే అక్షరాలు. అంతా రైతులే... అందరూ రైతుని బాగుచేయాలనే వాళ్ళే. బాగుచేస్తున్నారు. ఎవర్ని ! మెరకనీరూ పల్లానికే – పల్లం నీరూ పల్లానికే.

గోపి : ఏమిటి నాన్నా ! అది ?

సూర: ఏముంది ? గోపిపాలకు మించిన దరిద్రం లేదు. ఇక నుంచి ఈ భూమి మనకుండదు. తినే తిండికూడా బాధపడాలి. ఉన్న యిల్లు, ఆ సంగించుకొంటున్న కొంప్రా ! ఇక మనదికాదు. మనం పదిమందిలో బికారులమైపోతాం ! సర్వనాశనమై పోతాం !

గోపి : (బిగ్గరగా) నాన్నా ! (అని కౌగిలించుకుంటాడు.)

సూర: ఏమీలేదు. (తేరుకొని) పని మొదలెడదాం రండి.

[అని వెళ్తూ ఉండగా తెర పడుతుంది]

———

పల్లెపడుచు

రెండవ రంగం

[సూరన్న యిల్లు - తెల్లవారుఝాము, గోచీ మంటపం మీద పశువు కొని ఉంటాయి. ప్రక్కగా నాపరాయిమీద కాంత పడుకొని ఉంటుంది. రెండవసారి కోడికూత విని కాంత ఆవలిస్తూ లేస్తుంది. పాటపాడుకుంటూ పనులు చేసుకొంటూ ఉంటుంది.]

పాట :

కాంతం :

మలికోడి కూసింది! తెలిమబ్బు పోయింది!
మలుపులో వెలుగునే కిలకిలా నవ్వాయి ||మ||

వెలుగు యీనెలనన్ని చీపురిగ తాగట్టి,
చీకటి పాచినీ, ఊడిచెగా సూరన్న ||మ||

గోమాత నీ పిలుపు! ఏమాట హృదయమ్ము!
కదలదే వైభవం కల్పవృక్షమ్మ? ||మ||

చల్లని నీళ్ళతో మెల్లగా చారిపని
పల్లాడి ఒల్లితే యిల్లు ... ||మ||

[సూరన్న వస్తాడు]

సూర: (అటుఇటు చూసి) అమ్మా! కాంతమ్మా! ఎక్కడి
కెళ్ళావ్ తల్లీ (చుట్టుచూడటాడు)

[కాంత 'మలికోడి కూసింది' అని పాడుకుంటూ వస్తుంది]

సూర: మలికోడి కూసిందా అమ్మా!

కాంత: చాలా సేపయింది నాన్నా!

సూర: చాలా సేపయిందీ ? (లేస్తాడు)

కాంత: ఎక్కడికి కెళ్తున్నావ్ ?

సూర: పొలం వెళ్ళొద్దూ ? కొలగారం వాళ్ళొస్తారు. కొలిచి ధాన్యం వప్పజెప్పాలి.

కాంత: చద్దన్నంతిని వెళుదువుగాని నాన్నా !

సూర: చద్దన్నానికేంలే అమ్మా ! చాలా బ్రతుకులో హలీడం లేదు, యేడాది పొడుగునా కష్టపడ్డాం—అన్నానికికూడా గింజలు లేకుండా అంతా వప్పజెప్పటం (చుట్ట నోట్లో పెట్టుకొని) దీసం పెద్దచేశావా, అమ్మా !...అగ్గి పెట్టుందా ?

కాంత: ఉంది నాన్నా? (లోపలకువెళ్ళి తెచ్చియిస్తుంది)

[సూరన్న అగ్గిపుల్ల గీస్తుంటాడు]

కాంత: పుల్లలాట్టేలేవు, ఆరిపోతుందేమో !

సూర: (చుట్ట కాల్చుకొని) ఆరదు. యెంతసు కాలుతుందమ్మా! అంటుకుంటే ఆరుతుందా ! పేదరైతుల గుండెలుకూడా ఇలాగే మండుతున్నాయి. మాటాడడం మాటలమ్మా! (అగ్గిపుల్ల కిందపారేస్తాడు) గంగులొచ్చాడా ?

కాంత: రాలేదు నాన్నా !

సూర: అయితే దూళ్ళపాకలో పేడకళ్ళు అలాగే వున్నాయన్నమాట. పోనీ లేగదూడకు పచ్చగడ్డి పరకలన్నా ఉన్నాయా ?

కాంత: నిన్నటివి నాలుగు పరకలుంటే వేసాన్నానాన్నా.

సూర: (గోపీని చూసి) గోపిగాడు మొద్దులాగ యింకా లేవ లేదు. నా పని తెల్లవారుతుంటే మరి... నేనే చేసుకుంటాను. (వెళ్తాడు)

[గోపి నిద్రలో కలవరిస్తుంటాడు; కాంత ఆశ్చర్యంగా వింటూవుంటుంది]

గోపి: ఒరేయ్... గంగులూ! నాన్నని పిలవరా? వీళ్ళు బాబు సొమ్ములా పట్టుకుపోతున్నారు, పండించినపంటంతా...

కాంత: గోపి! అరేయ్ గోపీ!

గోపి: (ఏడుపుముఖంతో) పట్టుకుపోతున్నారా? ఇదేనా మీ న్యాయం. యేడాది పొడుగునా, యెండనక వాననక, చెమటోడ్చి కష్టపడి కడుపు యెండించుకొని ధాన్యాన్ని పండిస్తే; పట్టుకు పోతున్నారా?

కాంత: (వీపుమీద చరిచి) నిన్నే గోపీ!

గోపి: (ఉలిక్కిపడి కళ్ళు నులుపుకొని) ఆఁ.

కాంత: ఏవిటా కలవరింతలు?

గోపి: ఏమో? (తిరిగి ముసుగు తన్ని పడుకుంటాడు

కాంత: నాన్న పొలం వెళ్ళి పోయినాడు లే!

[గోపీ మాట్లాడడు]

కాంత: గోపీ! [illegible] (ముసుగు లాగుతుంది)

గోపి: (హఠాత్తుగా లేచి) అక్కా! నిన్న పొద్దస్తమానం ఒళ్ళంతా హూనమైపోయింది. నాకు బలే నిద్దరొస్తోంది. లేపకు! (తిరిగి ముసుగుతన్ని పడుకుంటాడు)

[కాంతం నవ్వుతూ నిలబడుతుంది]

చంద్ర: (వెలుపలనుండి) కాంతం!... కాంతం!...

కాంత: (విని నెమ్మదిగా) బాగా... (గోపి జుట్టు సవరిస్తుంది)

చంద్ర: (ప్రవేశించి మొగ్గుళ్ళు చూచి) నాటక మేళమా! దొంగనిద్ర ఇంతసేపు [illegible] (కాంత [illegible] కూర్చుని [illegible])

గోపి: నన్ను నిద్దర పోనివ్వరేం అక్కా! (లేచి) ఛీ! ఇక్కడ పడుకోకూడదు. పొలం గట్టుకెళ్ళి పడుకుంటా. (వెళ్ళబోతాడు)

చంద్ర: నేను మీ అక్కనా?

గోపి: (చూసి వెక్కిరిస్తూ) ఓ... హో... బావయ్యా!

చంద్ర: ఏమిటా వెక్కిరింపు?

గోపి: ఎందుకా నిద్రలేపడం?

చంద్ర: పొద్దెక్కి నా నిద్రే!

గోపి: మా నిద్రలలో మెలకువస్తే నీకేంపని బావా? నిజం చెపుతున్నా. యింకెప్పుడూ మా యింటికి రావద్దు.

కాంత: (గోపిని [illegible] చెవి పట్టి) ఏం [illegible] అది?

గోపి: రావద్దంటే రావద్దు... అంతే...

కాంత: నేనూ అడుగుతున్నా.

[చంద్రం నిష్క్రమిస్తాడు]

గోపి: నీకనవసరం అక్కా!

చంద్ర: కారణం చెప్పడం మంచిది.

గోపి: కారణం మీ నాన్నే అడుగు!

చంద్ర: అడగడం—సమాధానం చెప్పడంకూడా జరిగింది.

గోపి : అదిమాత్రం యెంతవరకు నమ్మకం బావా! మాట నిలకడలేని మనుష్యుల్తో మాట్లాడొద్దన్నాడు మా నాన్న. అందుచేత నువ్వు మా యింటికి రాకపోవడం చాలా మంచిది. (ముఖంపుల్లనోట్లో పెట్టుకొని దొడ్లో కెళ్తాడు)

[చంద్రం తలవంచుకొని వెళ్ళిపోతాడు]

కాంత: బావా !

[చంద్రం వెనక్కి తిరుగుతాడు]

కాంత: వెళ్ళిపోతున్నావా ?

చంద్ర: వెళ్ళమన్నప్పుడు వెళ్ళక ఉండడం దేనికి ?

కాంత: ఎవరు వెళ్ళమన్నారు ?

చంద్ర: గోపీగారు అనలేదూ?

కాంత: ఎందుకన్నాడో అర్థంకాలేదూ?

చంద్ర: అర్థమైంది కాబట్టే వెళ్తున్నా !

కాంత: వెళ్ళిపోవడమేనా ! వెళ్ళడానికేనా ఇంతకాలం మా యింటికి వస్తూ పోతూ ఉండడం ? నన్ను నమ్మించి మోసం చెయ్యడానికేనా ఇన్నిరోజులు నటించడం? బావా ! అమాయకమైన ఆడవాళ్ళను అన్యాయం చేయడమే నీకు ధర్మంగా ఉంటే... వెళ్ళు !

[చంద్రం మాట్లాడలేక పోతాడు]

కాంత: (దగ్గరగా వెళ్ళి) ఏం బావా మాట్లాడవ్ ? ఒక రోజున నువ్వు చెప్పిన మాటలు గుర్తు లేవు? "ప్రళయం వచ్చినా

సరే నిన్ను పెళ్ళిచేసుకుంటాను కాంతం," అని అన లేదూ? కన్నతండ్రి మాట కాదని లేక కట్నంగాని కల వాళ్ళపిల్ల కాళ్ళదగ్గర కొస్తుందని...

చంద్ర: (బిగ్గరగా) కాంతం! (దగ్గర కొస్తాడు)

కాంత: (ఏడుస్తూ) బావా!

చంద్ర: (దగ్గరగావచ్చి) కాంతం! ఇంతసూత్రాన నీవింతగా నన్నను మానించడం దేనికి కాంతం? మా నాన్న వద్దన్నా నిన్నే తప్పక పెళ్ళిచేసుకుంటాను. నీకు మాట యిస్తున్నా, నామాట నమ్ము కాంతం!

కాంత: (సంతోషముతో) బావా!

చంద్ర: (యిద్దరు ఒకరి దగ్గర ఒకరు నిలుచుంటారు; కాంతం చంద్రంమీద తల వాలుస్తుంది) మన పెళ్ళి తప్పక జరిగి తీరుతుంది.

[క్రోధంగా రంగయ్య ప్రవేశం. కాంతం, చంద్రం విడిపోతారు. రంగాయ [illegible] రెండవ వైపు [illegible]]

రంగ: (కోపంగా) చంద్రం! (టెలిగ్రాం యిచ్చి) ఇదిప్పుడే వచ్చింది. వెంటనే డ్యూటీలో జాయిన్ కావాలి.

చంద్ర: (కంగారుగా) ఈ రోజునే? ([illegible]సుకుంటాడు)

రంగ: ఔను. ఆలస్యమైతే నీ చదువూ నా శ్రమా వృథా! వెంటనే వెళ్ళి ప్రయాణానికి సిద్ధమా.

[చంద్రం కాంతంతో చెప్పి వెళ్ళాలని ప్రయత్నిస్తాడు]

రంగ: చూస్తావేం ఆలస్యం కానీయకు... వెళ్ళాలి.

చంద్ర: సరే వెళ్తున్నా... (వెళ్ళలేక వెళ్తాడు)

రంగ : (సూరయ్యను చూసి నవ్వి) సిగ్గూ శరం లేకుండా అంటే పెద్దకోపం వచ్చింది. ప్రత్యక్షంగా చూశావుగా బావా! మా అబ్బాయి మగవాడు భయంలేదు... కాని...

కాంత: నీలాటి మోసగాడు కాడు చంద్రంబావ.

రంగ : అబ్బో! ముందున్నది ముసళ్ళ పండుగ-కంగారెందుకు కాంతం! విన్నావుగా సూరయ్యబావా? (వెళ్తాడు)

సూర : వయసొచ్చిన పిల్లవు. నాన్న కోపప్డాడనే నెపం నామీద వేయడానికి కాకపోతే ఊపను లేవిటమ్మా! ఆలోచనలు తక్కువైతే అపాయా లెక్కువౌతాయి. (దుప్పటి తీసుకొని) పొలం వెళ్తున్నా. (వెళ్తాడు)

[కాంతం వీధివైపు చూస్తుంటుంది]

గోపి : (ముఖం తుడుచుకుంటూ వచ్చి కాంతాన్ని చూచి) ఎందు కలా చూస్తావ్! బావకోసమా? వెళ్ళనీ—— ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేయ్యదని నాన్న చెప్పలేదూ?

కాంత: (పరధ్యానంగా) చెప్పాడు...చెబితే?

గోపి : చెబితే యేమిటి; చెబితే? నీకు మతిలేదు. నాకు చద్దన్నం పెట్టు.

[కాంతం లోపలకు వెళ్తుంది]

గోపి : (కాంతాన్ని చూసి పెదవి విరచి) యేమిటో అంతా అదో మాదిరి. (మంచంమీద కూర్చుంటాడు)

[కామేశం తలవంచి గడ్డం కారుతూ వీధిలో నుంచి కంగారుగా పరుగెత్తుకుంటూ వస్తాడు.]

గోపి : ఏంయ్ ? ఎవరనుకున్నావ్ ?

కామే: డోన్ట్ టాక్ మేన్ !

గోపి : మనకు ఆ ఇంగిలీషు అర్థంకాదు. (ఆసనాలుపట్టి)
ఓ...కామేశంగారా !

కామే: మాట్లాడకాయ్ ? మళ్ళీ వస్తాడు.

గోపి : ఎవరు ?

కామే: గంగులు లేడూ ? ఆ రాస్కెల్ !

గోపి : అదుగో అదే వస్తంటున్నా.

కామే: అయాం సారీ.

గోపి : అదే వస్తంటున్నా.

కామే: యక్స్క్యూజ్ మీ...

గోపి : అబ్బబ్బా ! చంపేస్తున్నారండీ.

కామే: నిజం. చచ్చిపోయేవాణ్ణి ఇంకొక దెబ్బతగిలితే.

గోపి : ఎందుకొట్టాడూ ?

కామే: ఊరికే కొట్టలేదు లే !

[కాంతం లోపలినుంచి వస్తుంది]

కాంత: ఎవరు మీరు ?

కామే: మై నేమీజ్ కామేశం (వెనక్కితిరిగి కాంతాన్ని చూచి)
ఓ నువ్వా ! ఈ యిల్లు మీదేనా ? ఓహో బ్యూటి
ఫుల్ గా ఉందే పర్ణశాలలాగ.

గోపి : అందుకే కొట్టాడు.

కామే: అంగు కాక్కడు. వాడిపెళ్ళాన్ని బ్రహ్మాండంగా ఫొటో లాగబోయాను.

కాంత: (కంగారుగా) పెద్దదెబ్బే తగిలిందే పాపం. గోపీ! కాసిని నీళ్ళు తీసుకురా? ఈలా కూర్చోండి?

కామే. ఈజీచైర్ లేదూ?

గోపి : (వెళ్తూ వెనక్కి తిరిగి) అదే వద్దన్నాను.

కామే: (ఉలిక్కిపడి) యుకూస్నజ్ మీా (మంచంమీాద కూర్చొని) ఇలా వస్తాడేమో...

కాంత: ఎవరు?

కామే: ఆ రాస్కెల్...గంగులు.

కాంత: వాడా పరవాలేదు వాడు ఘూ పాలేరే, వచ్చినా యేం చెయ్యడు.

కామే: (ధైర్యంగా నిట్టూర్చి) అమ్మయ్యా! అసలు తీయక పోయేవాణ్ణి. కుండతో నీళ్ళు తీసుకొస్తోంది...వెనకాల చెపవు. ఆ సూర్యోదయపు కాంతి...రోలంతా అయి పోయింది. లాస్ట్ పీస్ మిగిలింది. ఎదురుగా వెళ్ళి కెమేరా పెట్టాను. కుండ విడిచిపెట్టింది. భయాంగా చూస్తోంది. స్విచ్ నొక్కాను. నా బుర్రపైన కర్ర ఛతాలు మంది. అంతా ఒక్కక్షణంలో జరిగిపోయింది..

గోపి : (నీళ్ళతో ప్రవేశించి) వాడు వస్తున్నాడేమో?

కామే: (భయంగాచూసి) నిజమే...(పారిపోబోతాడు)

కాంత: మాట్లాడకుండా కాసేపు కూర్చోండి...వాడురాడు. కట్టుకడతాను.

కామే: ఛాంక్యూ (సర్దుకొని కూర్చుంటాడు)

కాంత: (కట్టుకడుతూ) పాపం... మీకు మతిస్థిరం తక్కువను కుంటాను.

కామే: అందరూ అలా అనుకుంటారు లెండి. అసలు స్థిరమైనేది ప్రపంచంలో ఉండేదేమిటి? ప్రపంచమే అస్థిరం!

గోపి : చిన్నప్పటినుంచీ యింతేనాండి!

కామే: యేమో... జ్ఞాపకం లేదు... కాననుకుంటాను... అసలు మా నాన్నగారు పోయినప్పటినుంచి నా మనస్సేమీ బాగుండ లేదు.

[రంగయ్య వీధిలోనుంచి ప్రవేశం]

రంగ : అరె! ఏమిటండీ కామేశంగారూ ఈ దారుణం!

కామే: ఆఁ... దారుణమేముంది ఇదొక తాజావార్తలే పొండి!

రంగ : గంగులేనా మిమ్మల్ని కొట్టింది?

కామే: ఎవడైతేనేంగాని, మా ఖాసిం రోమున్నా ఫిలిండోల్ని చ్చాపెడా? రంగయ్యగారూ? మిమ్మల్ని ఒక్క పోటో లాగాలని ఉంది.

[కాంతం నవ్వుకుంటూ లోపలికి పోతుంది.]

రంగ : ఏం ఫోటోలండి? వల్లకాదు ఫోటోలు!

కామే: (కోపంగా) షటప్! ఫోటోలు వల్లకాదంటావా? ఫోటోలు లేని జీవితం, ఫోటోలు లేని ప్రపంచం, ఫోటోలు లేని మానవత్వం వృథా!

రంగ : చిత్తం!

కామే: ఫొటోయే నా జీవిత విధానం!

గోపి : మీ దెబ్బకి ఆధారం!

కామే: హృదయం విదారకం! ఫొటోలన్నిగా సినిమా ప్రపంచం ఈ సాహితీపరకు చెక్కు చెదరకుండా నిలచింది.

రంగ : బాగా సెలవిచ్చారు.

గోపి : దంచేస్తున్నారు!

కామే: ముంచేస్తాను ... అయితే రంగయ్యగారూ? ఒక్క తెలుగు పిక్చరు తీయాలంటే, ఎమౌంటు ఏమాత్రం కావాలంటారూ?

రంగ : సినిమా గొడవలు నాకేం తెలుసండీ!

కామే: మీ జీవితం వృధా. (రాగంతో) "వృధా యేకదా జీవితం! జీవితం" (వెళ్ళాడు)

గోపి : అదీ రాగం.

రంగ : ఏమ్మిటో గోపీ! వెళ్ళి ఆయన్ని మరీ రెచ్చగొడుతున్నావ్.

రంగ : దిక్కుమాలిన అల్లుడివేరా? నెత్తికెక్కి కనువిచ్చి చంక నాక్కుంటుంటే ఏలాంటి అపాయం వస్తుందో; ఇప్పుడైనా మీ నాన్న గ్రహిస్తే మీ బ్రతుకులే బాగుపడతాయి.

గోపి : లేకపోతే...

రంగ : అమ్మబువ్వ...అయ్యాబువ్వ..

గోపి : (కోపంగా) మావయ్యా!

[సూరయ్య ప్రవేశం]

సూర: ఏమిట్రా గోపి !

గోపి : ఆ గంగులేదో చేస్తే, మనింటికొచ్చి మాటలు మిగుల్తున్నాడు మావయ్యా.

రంగ : మీం పాలేరు ఈలాంటి పాడుపని చేశాడూ అంటే; యేమాత్రం ప్రోత్సాహం మీంది లేకుండా వుంటుందా అని అందరికీ అనుమానంగానే వుంది.

సూర : అనుమానానికి నిజం చాలా దూరం బావా ! గోపలో ఖాసింకూడా కారణం నేనే అన్నాడు. కాదని చెప్పాను. నీకూ చెపుతున్నాను. అక్కసుతో అమాయకుల్ని కొట్టించే అలవాటు నాకు లేదు బావా! రమాదేవి గారితో ఖాసింకూడా అలా చెప్తాడేమో, నువ్వు వెళ్ళినప్పుడు మాత్రం నావల్ల యేమీ లోపం లేదని మాత్రం చెప్పు, అంతేచాలు.

రంగ : మగతా వప్పచెప్పడం ఉంటుందా?

సూర: ఏది . . . అనుకున్నదానికంతా పది బస్తాలు తక్కువయింది.

రంగ : ఖాసిం వప్పుకున్నాడా ?

సూర : ఖాసింని బతిమాలే అవసరం యేముంది? నీ బకాయే నిలబడింది.

రంగ : అయితే యిప్పుడివ్వవన్న మాట.

సూర : యెక్కణ్ణుంచి తెచ్చేది. . .?

రంగ : అలా కుదరదు. తలో మొలో తాకట్టుపెట్టి నా ధాన్యాన్ని తెచ్చివ్వాలి.

సూర: నా దగ్గర తాకట్టు పెట్టేది మరొకటి యేమీ లేదుగా బావా! ఇల్లు తాకట్టు పెట్టించావ్. పోయిందిపోగా.- మిగిలిన రెండెకరాల కొండ్ర కూడా తాకట్టు పెట్టించావ్. ఈకట్టె మాత్రం నిలబడుంది. కావలిస్తే; కండ తుండులుగా కోసుకొని ప్రాణం తీసుకో ?

రంగ : ఇదేనా మొండివేషం !

గోపి : మాటలు మిగలకు మావయ్యా !

రంగ : పౌరుషమెందుకురా పడిచావక. (వెళ్ళబోతాడు)

సూర: (బిగ్గరగా) బావా !

రంగ : (ఆగి) బకాయి పదిబస్తాలు యిస్తావా...?

సూర : కష్టాలన్నీ ఒక్కసారే కలిసివచ్చాయని నీయిష్టమొచ్చినట్టు మాట్లాడేవు...భూమి...అమ్మి...

[కాంతం వస్తుంది]

కాంత: ఏమంటిరినాన్నా...అది...

సూర : (సంకోచంగా) యేమీ లేదమ్మా !

కాంత: మావయ్యా ! మమ్మల్ని కళ్ళెదురుగా ఉండనివ్వదలచలేదన్నమాట. ఉన్న రెండెకరాలతో తినోతినకో ఈ విధంగా ఉన్నాం. ఆ కాస్త భూమీ కాజేస్తే; కడుపులు చేత్తో పట్టుకొని, అడుక్కుతింటూంటే...

సూర : తప్పమ్మా! కావాలని ఆ గతి కోరుకోవద్దు.

[గంగులు గడ్డపారపుతో వస్తాడు]

సూర : వెళ్ళు బావా ! మూడునాలుగురోజుల్లో ఇస్తాను.

గంగు: బకాయి జొన్నమాండి ?

సూర: (కోపంగా) నీముఖం. నా యెదురుగా లే – వెళ్ళిపో ! కళ్ళు మూసుకుపోయాయేమిట్రా – ఆ కామేశంగార్ని కొట్టావు ?

గంగు: ఒంటిగా జేసి ఆడదాన్నవమానం సేత్తుంటే; మొగదల మొగాడెవ్వడూ సూత్తా వూసకోలేడుండె.

రంగ : గొప్ప మొగాడివి కాబట్టే కొట్టావ్ !

గంగు: మొగోడాకారంలో వుండి ఆడదానిలాగా బతకమని బగమంతుడు నా నొట్ట నేం రాయిలా ?

సూర: నోరుముయ్యరా ! కాస్త యెనకా ముందూ ఆలోచించాలి...

గంగు: ఆలోసించాను కామట్టే అంతటితో సరిపోయిందుండె.

రంగ : లేకపోతే ?...

గంగు: యేం జరిగేదో...

రంగ : జరుగుతుంది. త్వరలోనే జరుగుతుంది. మీ కాముంచు కొచ్చే అపాయాన్ని కూడా కాపాడుదువుగాని. కళ్లు మూసుకుపోయి యేడుస్తున్నావ్ ?

గంగు: మాటలు మింగలకండి ?

కాంత: ఎందుకు గంగులూ ! అనవసరంగా కేకలు.

గోపి : పొలంవెళ్ళి పనిచూసుకో ! వెనకాల నాన్న – నేను వస్తాం.

[దొడ్డివైపునకు గంగులు వెళ్తాడు]

రంగ : బావా! ఎల్లుండిదనరకే వాయిదా యిచ్చాను. ఏం చెప్పుతావు ?

గోపి : ఆపఎల్లుండిగాని మాట్లాడొద్దని చెప్ప లేదూ ?

కాంత: ఎంత కఠినమనస్సు మావయ్యా నీది. మా అమ్మనా గుర్తు లేదూ!

సూర: ఎందుకులే అమ్మా వెనకటి గొడవలు ! అతను మనకు బంధువుకాడు.

గోపి : రాంబందు...

రంగ : (కోపంగా) గోపీ !

గోపి : అవును మావయ్యా ! నీకన్నా రాంబందులే మంచివి. అవి చచ్చిపోయిన జంతువుల్నయినా తింటాయి. నువ్వు బ్రతికున్న మనుషుల్నే పీక్కు తింటావ్ !

రంగ : వచ్చినపేరు యెలాగూ వచ్చింది; నా పాతబాకీ యిస్తేనేగాని కాలు బయటపెట్టను.

గంగు: (ప్రవేశించి) ఇవ్వనంటే మీరు చేసేదేంటో...

రంగ : వీధిలోకిలాగి వసూలు చేస్తా.

సూర: నేనిలా ఉండటం మీ కెవ్వరికీ యిష్టంలేదేంటీ. అతనికి కోపం తెప్పించండి. ఆ తర్వాత ఒకపాపాన్ని కళ్ళారా చూద్దురుగాని......

గోపి : (భయంగా) నాన్నా !

సూర: ఆత్మహత్య మహాపాపమని పెద్దవాళ్ళు వ్రాయకపోతే యేనాడో నా ప్రాణం పోయివుండేది. ఈ కష్టాలన్నీ గట్టెక్కేవి.

కాంత: నాన్నా ! యేమిటా మాటలు.

సూర: మాటలుకాదమ్మా ! మనసులో కత్తిపోటులు !

రంగ : ఏంబావా ! ఏంచెప్పావ్ ?

గంగు: ఏంటయ్యా సొప్పేది. ఏమన్నా సాబితే నేసొబు తా రా ?

రంగ : ఎక్కడికి ?

గంగు: మాయింటికి.

రంగ : ఎందుకు ?

గంగు: ఆయనగోరు బాకీఉన్న పదిబత్తాలు నేనిత్తాను.

సూర: ఒరేయి గంగులూ ! ఏమిటాపని.

గంగు: మీారు జీతమిచ్చిన పదిబత్తాలు...

సూర: సంవత్సరంపొడుగునా ఎలా బ్రతుకుతావ్ !

గంగు: మీారెలా బతుకుతారు ?... పాలుతాగి రొమ్ము గుద్దే బాపతు కాదుండె మంది. ఏడాది పొడుగునా యెల్లా బతకాలో మీాగురించినాకు, నాగురించి మీాకు ఉంటాది గాని, ఈ బాకీదాగ్గ కుండదు కదుండాబాధ. ఇంతకాలం మీా నీడను బతికి మీా కవమానం జరుగు తుంటే; సూత్తాఊరుకోడానికి నేను జంతువునికాదుండె. తిండిలేకపోతే మీాతోమాటు సత్తానుగానీ, మనిసి కట్టం తెలీని మనిసితోమాటనిపించుకుంటా మంటుండె. రావయ్యా రంగయ్యగోరూ ! (వెళ్తాడు)

రంగ : అలా ఐతే నడు ! (గంగుల్తోపాటు ఆశ్చర్యంగా వెళ్తాడు)

[వెనుకనుంచి గానంతో]

ఓహరీ....నిస్వార్థ జీవీ....

నీ బ్రతుకే పునీతమాయెనోయీ ! ఓ హరీ !

సూర: గంగులూ ! (గట్టిగా నిట్టూరుస్తాడు)

కాంత: ఎన్ని జన్మాలెత్తినా గంగులు ఋణం తీర్చుకోలేం.

గోపి : గంగుల్నెప్పుడూ మన పనిలోనే వుంచుకుందాం.

సూర : (మౌనంగానవ్వి) పాలేరు జీతాన్నికూడా యివ్వ లేని పాడుపని. మనపనిలోనే ఉంచుకుందాం ... వాణ్ణి మాడ్చి చంపుకు తిందాం.

కాంత: అదేమిటినాన్నా ! ఇక వాడుండడా ?

సూర : వాడుంటాడు. ఇక మనకుమాత్రం-భూదేవి ఉండదు.

కాంత: ఎందుకుండదు ?

సూర : ఇంత జరిగింతర్వాత యింకా ఉంటుందా ! రమాదేవి మద్దత్తుయిస్తే రంగయ్య ఇంక రాజ్యాలేలే స్తాడుగా !

గోపి : (కోపంగా) మన చేలో కాలుపెడితే మావయ్యను బుర్ర బద్దలకొట్టేస్తాను.

[ఖాసిం కోపంగా వస్తాడు]

ఖాసిం: బుర్రాబద్దల్ కొట్టిందానికి, సమాధానం చెప్పటానికి రమాదేవిగార్ కబురూపెట్టార్ !

సూర : పదిమైళ్ళదూరంలోఉన్న పట్నం - జరిగి అరగంట కాలేదు. అప్పుడే ఆమెకు తెలవడం, నన్ను తీసుకు రమ్మనటంకూడా జరిగిందా ?

కాంత: మానాన్న యెందుకూ రావడం?

సూర: ఖాసిం! రంగయ్యే చెప్పాడా ఇలా చెప్పమని?

ఖాసిం: సెప్పిందీ హైవర్కీ హై తేనేం. సేసిందీ మీది నౌకర్! మీరూ వాడ్కీ మద్దత్ యిచ్చి కొట్టించార్.

సూర: రామ రామ!

ఖాసిం: అరే! రామరామా క్యా— సేసిందీ తప్పూ లేద్. సెప్పే దాన్కి వచ్చింది. సూరయ్యాగార్! మీకీ మాటల్తో పనీకాద్, భల్లున తెల్లవారేసర్కి హోచ్చి రమా దేవిగార్కి కాళ్ళు పట్కోండి!

సూర: ఒళ్ళు తెలిసే మాట్లాడుతున్నావా!

ఖాసిం: లేకపోతే కళ్ళూ తెర్పిస్తాన్.

గోపి: పళ్ళు రాలగొడ్తాను. (మీదకు వెళ్ళబోతాడు)

కాంత: గోపీ! (ఆపుచేస్తుంది)

ఖాసిం: ఎవర్కి పళ్లురాల్తాయో నాదీ నల్లగుండెల్కి సూస్తుంది. సూరన్నగార్! దేఖో? నీదీ యిల్లూ, నీదీ భూమీ, రమాదేవిగార్కి కళ్ళూ తెర్పిస్తే మాదికాళ్ళదగ్గర్కి వస్తుంది. మీదీపిల్లల్, మీదిజల్లల్ హాడుకుక్కతినే రోజూరాకాపోతే నాదీ ముస్లింకా బేటానై.

సూర: (కోపంగా) ఖాసిం! (మీదకువెళ్తాడు; ఖాసింపారి పోతాడు)

గోపి:
కాంత: } నాన్నా! (ఆపుచేస్తారు)

[తెరపడుతుంది]

పల్లెపడుచు

మూడవరంగం

[రమాదేవియిల్లు - సోఫా-కుర్చీలు, డ్రాయరు ఫోటోలతో యిల్లు అలంకారంగా వుండి, జమీందారు ఇంటి వాతావరణాన్ని గుర్తుతెస్తుంది. రమాదేవి లోపలనుంచి వయ్యారంగా రంతో హుషారుగా పాటపాడుతూ వస్తుంది.]

రమా :

యీ నటనా ! మరపురాని సంఘటనా ||న||

పురుషుని సరదాలో - పెరిగిన పరదాలో
మగువుల మరణాలే - మరపించిన నా నటనా ||న||

కలిపించిన శాస్త్రాలే - హృదయానికి అస్త్రాలై
శస్త్రచికిత్స చేసినగాని మచ్చేకనుపించకచేసే ||న||

[కామేశం లోపల్నుంచి వస్తాడు.]

కామే: మై డియర్ మదర్ ! వినలేకుండా వున్నాను.

రమా: ఏమిటది ?

కామే: నీ మధుర మంజులగాన ఝురీప్రవాహం, అంటే నీ సున్నితమైన పాట.

రమా: నోర్ముయ్ !

కామే: యువరానర్.

రమా: నా పాటవింటం నీ కిష్టంలేదా ?

కామే: అమ్మా! బహుయిష్టం. కాని, ఫిలుమ్సన్నీ కడిగి వేశాను. డవలప్ చేసుకోంటున్నాను కాపీలుతీయాలి. చేసింది డార్కురూం లోనే. కాని వెల్తురుకూడా సోక డల్లేదు. నీ పాటనే ధ్వనియొక్క వెల్తురు డిస్ట్రిబ్ చేసి మదీయ ఫోటోలన్నీ నాశనంచేసి వదిలిపెడుతుంది. అందుచేత ఆపుచేయమని కోరుతున్నాను.

రమా: ఆపుచేయనని చెపుతున్నాను.

కామే: అయితే ఒక హండ్రెడ్ రూపీస్ శాంక్షన్ చేయుంచు?

రమా: ఎందుకు?

కామే: మంచి "కొడక్" కెమేరా వచ్చిందమ్మా!

రమా: ఈ కెమేరాలపిచ్చి, ఫోటోలపిచ్చి పోదన్నమాట.

కామే: పిచ్చి...అనుకున్నవాళ్ళకు పిచ్చమ్మా! ఫోటోలు లేనిదే ప్రపంచంలేదు. ప్రపంచంలేందే మనంలేం. యేనాడో చచ్చిపోయిన వ్యక్తిన్ని ఈ నాటివరకూ చూడగలుగుతున్నామంటే, (ఎదరకుచూసి) ఓ...మై డియర్ ఫాదర్!...నాన్నగారి ఫోటో సట్టెంట ప్రేలాడు తుందంటే ఫోటోలు కనిపెట్టడం వల్లకాదూ? గ్రేట్ బ్రిటన్ యిండియాను హండ్రెడ్ ఇయర్స్ పోకెట్‌లో పెట్టుకోగలిగిందంటే...

రమా: యేమిటా వాగుడు?

కామే: యస్సాజ్ మీరా!

రమా: పో! డబ్బు లేపేస్తాలే.

కామే: వెరీగ్లాడ్ - నో అబ్జక్షన్; ఇప్పుడు ఎందుకో అమ్మా!

[వెళతాడు- రమాదేవి పాడుతూ వుంటుంది - ఖాసిం వస్తాడు]

ఖాసిం: అమ్మా! రంగయ్యాగార్ ఆయా.

రమా: (ఆనందంగా) ఎవరూ ?

ఖాసిం: రంగయ్యాగార్కి హోంచ్చింది అండీ!

రమా: రంగయ్యగార్కి వచ్చిందేమిటి ? నీ ముఖం. రంగయ్య గారు వచ్చారా ?

ఖాసిం: జీ...

రమా: వెళ్ళి, నువ్వు బైటుండి రంగయ్యగార్ని రమ్మనమను !

[ఖాసిం వెళ్తాడు. రమాదేవి ఉత్సాహంగా తల్లోపువ్వులు మెళ్ళోవస్తువులు ధరించుకొంటూండగా రంగయ్య వస్తాడు.]

రంగ: దేవిగారు చాలా ఉత్సాహంగా ఉన్నారు.

రమా: దేవరవారు వస్తున్నారని...

రంగ: అయితే ధన్యులం. అటుయిటు ఎవరన్నా...

రమా: ఎవ్వరూ లేరు.

రంగ: ఉండరని నాకూ తెలుసు. కాని, అనుమానం మట్టుకు అలా అడిగిస్తుంది, అంతే.

రమా: చంద్రానికి S. I. పోస్టు వచ్చిందని విన్నాను!

రంగ: వినడమేమిటి ? ఈ వూళ్ళోనేగా ఉద్యోగం.

రమా: ఒక్కసారికూడా కనుపించలేదే ?

రంగ: నిన్న నే ఛార్జి తీసుకోవడమయింది. కనిపిస్తాడు. కాని, రమా!... ఇప్పటికే నా మనస్సు కొంత శాంతించింది.

రమా: దేన్ని గురించి ?

రంగ : అచ్యుతంగారి మరణం విషయం మాయని మచ్చలా గవర్నమెంటు లిస్టులో అలాగేవుంది. 'C. I. D.' లను వేశారనికూడా విన్నాను.

రమా: (గాబరాగా) మనం చాలా జాగ్రత్తగా ఉండాలి !

రంగ : (నవ్వి) పిచ్చిదానా! ఈ రంగయ్య ప్లానుకు భంగపాటు నేదే ఉండదు; నీ దయమట్టుకు విసరాలిగాని.

రమా: యేమిటా ప్రాధేయత ?

రంగ : రాణీగారు కదూ !

రమా: రాజాగారు అర్థించడమూ ?

రంగ : అది లోపాయికారీ వ్యాపారం. (నవ్వుతాడు)

రమా: పిచ్చిగా మాట్లాడినందుకు ఫైన్ (లోపలికి వెళ్ళి కాఫీ తెచ్చి) తీసుకోండి !

రంగ : (కాఫీ త్రాగి రమాదేవి చెయ్యిపట్టుకొని) ఈ ఫైన్‌తో నా జీవితమే ఫైన్ అవుతుంది కదూ !

[రమాదేవి చేతిని ముద్దుపెట్టుకో పోతాడు.
ఖాసిం వచ్చి చూసి సిగ్గుపడతాడు.]

రమా: (కోపంగా) ఎందుకొచ్చావ్ ఖాసిం ?

ఖాసిం: థోడా కాంహై...ఫిర్ ఆవూంగా మాఫ్‌కరో (వెళ్తాడు)

రంగ : నా కంటికి వీడు కాస్త ఘటికుళ్ళాగా కనిపిస్తున్నాడు.

రమా: అందరూ మీ కంటికి అలాగే కనుపిస్తారు. ఖాసిం మాత్రం చాలా మంచివాడు.

రంగ : అందర్నీ నమ్ముతావు – వచ్చే అపాయాన్ని గుర్తించకుండా ?

రమా: మిమల్నలా నమ్మలేదుగదా !

రంగ : (కంగారుపడి) ఎంతమాట ! మోసమనేది నన్నుకోసి చూసినా కనుపించదు.

రమా: ఈ మాత్రందానికి కోతలెందుకులెండి... కామేశాన్ని ఎవరు కొట్టినట్టు నిర్ధారణ చేశారు ?

రంగ : సూరయ్య లేడూ ! అతని పాలేరు గంగులు. వాడు మహా పొగరుబోతులే ... వాడిచేత కొట్టించాడు సూరయ్య.

రమా: సూరయ్యేనా ! అందుకే నేమిటి క్షమించి ఊరుకున్నారు గంగుల్ని.

రంగ : క్షమించిఊరుకోవడమా...వాడినేంచేస్తే యేం లాభం. అసలివాడికే తగిన బుద్ధిచెప్పాలి.

రమా: సూరయ్య మీ దగ్గర బంధువనుకుంటాను...

రంగ : బంధువు...అందుకే నీ వరకూ వచ్చింది. మరొకడైతే అక్కడే పాతిపెట్టేవాడిని.

రమా: వాళ్ళమ్మాయిని మీ అబ్బాయి పెళ్ళి చేసుకోబోతాడని విన్నాను...

రంగ : పెళ్లా...మా అబ్బాయి వాళ్ళమ్మాయినా! కల్ల. అది కలలోమాట. ఆ ఆశ తన నాశనానికి కారణం అవుతుందని గ్రహించలేదు సూరయ్య.

రమా: ఎంత ధైర్యం !

రంగ : నారాణి నా పక్కగా ఉంటే సూరయ్యెంత ? ప్రపంచాన్నే కాదు. త్రిలోకాల్ని కూడా జయించిచేస్తాను.

[వెలుపలనుంచి భాషిం]

అమ్మా ! సూరయ్యాగారొ ఆయా.

రంగ : మంచిసమయానికే వచ్చాడు.

రమా: (బిగ్గరగా) రమ్మనమను. (లోపలికివెళ్ళి పువ్వులూ నగలూ తీసివస్తుంది.)

రంగ : ఇప్పుడు నువ్వు జాలితలిస్తే వీల్లేదు. సవతి కొడుకు కాని, స్వంతకొడుకుకాని, కూలికుంకచేత కొట్టించాడూ అంటే నీ హోదాకే చిన్నతనం.

[సూరయ్య చేతిలో కర్రతో వస్తాడు.]

సూర : కబురు పెట్టారా అండీ.

రమా: ఔను...మా కామేశాన్ని కొట్టించిన వాళ్ళెవ్వరు ?

సూర : రంగయ్యబావ చెప్పేవుంటాడుగా ?

రమా: నువ్వు కొట్టించినమాట నిజమేనా ?

సూర : అని చెప్పాడా ?

రంగ : వేరే చెప్పడం ఎందుకు ? పాలేరు కొట్టాడూ అంటే కామందే కారణం అని కళ్ళున్న ప్రతివాళ్లూ అనుకుంటారు.

సూర : అందుకు రమాదేవిగారిని కూడా అలా అనుకోమని నువ్వు చెప్పావా ? రమాదేవిగారూ !...నిజంగా నా

కేమీ తెలీదు. గంగులు మా పాలేరే. వాడి పెళ్ళాన్ని కామేశంగారు యేదో ఫొటో తియ్యబోతే అది భయపడిందట. ఈ తతంగం యేవిటో వాడిక్కూడా తెలీదు. ఏదో అపాయం జరుగుతుందని వాడు తొందరపడ్డ మాట నిజమే. అందుకు వాడు చాలా బాధా పడుతున్నాడు; భయమూ పడుతున్నాడు.

రమా: వాడి తరుపున నీ వాఙ్మూలం తీసుకోవటానికి పిలవలేదు. అలాంటి పొగరుబోతు పాలేరుని పెట్టుకొని మా భూములు మగతా చేయడమనేది మాకే చిన్నతనం.

సూర: ఆగ్రహించకండి?

రమా: అనుగ్రహించడం నా చేతకానిపని! ఒక జమీందారు బిడ్డను అడుక్కు తింటానికి కూడా ఆధారంలేని వెధవ కొట్టగల ధైర్యం తెచ్చుకున్నాడూ అంటే, కారణం నువ్వు. కొంతగా నీ పట్ల గౌరవముంచాను గాబట్టే నీ పైన కేసు పెట్టకుండా విడిచిపెడుతున్నాను. ఇకనుంచి నా భూమిలో కాలుబెట్టే అధికారం నీకు లేదు.

[కామేశం ఫిలుం ప్లేటు చూస్తూ వస్తాడు.]

కామే: ఓ సూరయ్యగారా! యేమిటీ గలాటాపడుతున్నారు?

రమా: నీ నెత్తి.

కామే: (తల తడుముతూ) ఓ ఇందుకా. గంగులొచ్చాడా; సూరయ్యగారూ?

సూర: రాలేదండి.

కామే: వస్తే లోపలకు వెళదామనుకున్నా లెండి. అసల్నా; ఇంతకూ నేను చెప్పబోయే దేమంటే నన్ను గురించి గొడవ పడ్డం అనవసర మంటాను.

రమా: లోపలికి వెళ్ళు.

కామే: ఇప్పటివరకు డార్కురూంలోనే యేడ్చానుగా. (పిలుం చూపిస్తూ) సూరయ్యగారూ! గంగులు కొడితే కొట్టాడుగాని, వాడిపెళ్ళాం సిక్చరు మట్టుకు అద్భుతంగా పడింది. ఆ భయానక రసం! ఆ కడవ బ్రద్దలవడం! ఆ వాటంగ చిమ్మడం! ఓహోహో! బ్యూటిఫుల్ గా వుందండీ!

రంగ: ఏమిటి? కామేశంగారూ?

కామే: ఫోటోల విషయం. అంటే; నా సొంత విషయం!

రమా: లోనికి వెళ్ళమంటున్నా.

కామే: మాట్లాడకుండా యిక్కడే కూర్చుంటానని నేనంటా. (కుర్చీలో కూర్చుంటాడు)

రమా: (సూరయ్యతో) నువ్వింక యెంత చెప్పినా లాభం లేదు. వెళ్ళిపో సూరయ్యా?

సూర: తమ దయ- పిల్చి ఆనాడు గౌరవంగా యిచ్చారు; ఈ నాడు తీసుకుంటున్నారు. కాని గంగులు కొట్టిన దెబ్బకు కారణం నేనుగా అనుకొని ఈపని చేయడం మంచిదేమో ఒక్కసారి ఆలోచించండి?

కామే: వెరీ బేడ్! మంచిదని మానవుడనడు.

రమా: మాట్లాడకుండా వ్రాయకుంటావా; వ్రాయకోవా

కామే: కొట్టింది గంగులు. తిన్నది ఈ కామేశం. కారణం సూరయ్యగారెలా అవుతారు? ఈ కేసు జడ్జిమెంటు చెయ్యడానికి మీకేమి అధికారముంది. ఆ డ్యూటీ నాది. సూరయ్యగారూ! ఫైన్ కావాలంటే ఐదు రూపాయలు గంగులికి నే నిచ్చుకుంటానని చెప్పండి!

రమా: (వీధిలోకిచూసి) ఖాసిం! కామేశం గోలచేస్తున్నాడు. తీసుకు పో!

కామే: నిజమాడితే నిష్ఠూరం. ఈ మాత్రం దానికి ఖాసిం కూడా ఎందుకు? నేనే వెళ్తున్నాలే. (వెళ్తాడు)

[సూరయ్య వెళ్ళబోతూంటాడు.]

రంగ: రమాదేవిగారూ! సూరయ్య వెళ్ళింతర్వాత అతని బాకీ నిమిత్తం, నన్ను బాధిస్తే నేనేమీ సమాధానం చెప్పలేను.

సూర: (వెనక్కు తిరిగి) ఆవు, దూడ వుండగా మధ్యన గుంజ అరిచిందట. ఇచ్చేవాణ్ణి నేను, తీసుకునేనారు వారు. సమాధానం చెప్పడం నీ కెందుకు?

రంగ: కావలసినవాడవని కోరి దస్తావేజులు వ్రాయించాను కాబట్టి.

సూర: చావకుండా బ్రతక్కుండా కంఠంలో గంటాన్ని గుచ్చి పాసం! కళ్ళనీళ్ళు తుడుస్తున్నావ్!

రంగ: ప్రాణం పోకుండా ఉన్నందుకు సంతోషించు.

సూర: ప్రాణం...ప్రాణం పోతేనే బాగుండేది. మాయదారి ప్రాణం. బ్రతికుండగానే చచ్చినవాడిలాగ సంచరించే దానికంటే; చచ్చి నాలుగు కాలాలపాటు నలుగురి నోళ్ళలో మంచిగా బ్రతకటంకోసమే యిలా అయ్యాను. కట్టుకున్నది పోయింది. ఆస్తి పోయింది. ఇంకా ప్రాణమంటే తీపెందుకు ? కాని పిల్లల్ని గురించే యీ బాధ! వెళ్తాను రమాదేవిగారు ! (వెళ్తూంటాడు)

[రంగయ్య, రమాదేవిని సూరయ్యమీదకు పురికొల్పుతాడు]

రమా: సూరయ్యా ! సమాధానమివ్వకుండా వెళ్తున్నావ్ ?

సూర: (రోషంగా వెనక్కి తిరిగి) ఏం సమాధానం కావాలి మీకు ?

[రంగయ్య భయంగా మాట్లాడలేదు]

రమా: బాకీ గురించి.

సూర: బాకీ గురించి ?

రంగ: ఇల్లూ, ఉన్న భూమి...

సూర: ఉన్న భూమి, ఇల్లు...

రమా: మా క్రిందగా వదిలిపెట్టాలి.

సూర: రమాదేవిగారూ ! రంగయ్య మాటలువిని అంత అన్యాయం చేయకూడదమ్మా ! జమీందారు అచ్యుతంగారిని నే నెరుగుదును. ఆయన ఉండగా, ఈ యింటికివచ్చి, ఇంతవరకూ నిలబడి నే నెప్పుడూ మాట్లాడలేదు. నేనూ రైతుబిడ్డనే, నాకు - మానుషం - పౌరుషం ఉంది. ఓడలు బళ్ళౌతాయి; బళ్ళు

ఓడలౌతాయి. మీ బాగును గురించి పాటుపడుతున్న రంగయ్య ఋణం, ఏనాడో మీ దగ్గర్నుంచి రాబట్టు కుంటాడు, ఇది ఉదారస్వభావం కాదు.

రంగ: చాలాదూరం వెళ్తున్నావు.

సూర: దగ్గరగా ఉండే మాట్లాడుతున్నాను. కాని దగ్గర బంధువైయుండి కుతంత్రాలు పన్నడం నా చేతగాదు.

రంగ: ఆఁ. గొప్పహృదయం మరి !

సూర: రైతునని చెప్పుకుంటూ రైతుహృదయాన్ని రంపంకోత పెట్టే నీచుణ్ణికాను.

రంగ: అబ్బా ! అలాగా !

సూర: యజమానుల యెదుట చేతులునలిపి, వెనకాల గోతులు తవ్వే పద్ధతి నాకు తెలీదు.

రంగ: చాలా పెద్దమనిషివి !

సూర: ప్రేమగాఉంటూ ప్రాణాలుతీయడం నే నెప్పుడూ చేయ లేదు. తల్లీ, అమ్మా అంటూ అమ్మనే |ఆలిగా చేసు కునే అలవాటు నాకు లేదు.

రమా: ఆఁ ! సూరయ్యా ! మర్యాదగా వ్యవహారించడం మంచిది.

సూర: మర్యాదలేని వారికి నేను అమర్యాదగా మాట్లాడినట్లే వుంటుంది.

రంగ: ఎవరిదగ్గర మాట్లాడుతున్నదీ మరచావ్. కళ్ళు నెత్తి మీాద కెళ్ళాయి.

సూర: ఔను – కళ్ళు నెత్తిమీద కిప్పుడెళ్ళలేదు. జమీం దారుగా రెప్పుడైతే పోయాగో ఆనాటినుంచే కళ్ళు నెత్తిమీద కెక్కాయి. రమాదేవిగారి ఆధారంవల్ల అధికారం యెప్పుడైతే చేజిక్కిందో, భూమి కనిపించడం లేదు. పేదవాళ్ళను యెప్పుడైతే ఏడ్పించడం ప్రారంభించావో; కష్టజీవుల నెత్తురుకూటికి ఎప్పుడైతే చేతులు చాచావో; అప్పుడే నీ శరీరం బరువెక్కి, మనస్సు కఠినుగట్టి, కళ్ళు మూసుకుపోయాయి!

రంగ: సూరయ్యా!

రమా: ఖాసిం! (లోపలకు వెళ్తుంది)

సూర: (ఆవేశంతో) ఎవరొచ్చినా నాకు భయంలేదు. తిన డానికి తిండి లేకుండా, ఉండడానికి యిల్లు లేకుండా చేయాలని ఉబలాటపడుతున్న నీకు–రంగయ్యా! నా ప్రాణముండగా ఆపని జరగనివ్వను. ఇది కడుపుమంటతో నే కాదు అంటున్నది. గుండెకోతతో అంటున్నాను. వేడి కన్నీటి బిందువులతో అంటున్నాను. నీకు జాలి లేదూ? నా పిల్లలు నీ బిడ్డల్లాంటి వారుకారూ! వాళ్ళు అనాథలై అడుక్కుతింటూ తిరిగితే, నీ రెండుకళ్ళతో చూడ్డా మను కుంటున్నావా?

రంగ: నోర్మూయ్!

సూర: నన్నేనా అంటున్నది?

రంగ: నిన్నే.

సూర: ఎప్పుడన్నా అన్నావా?

రంగ : ఇప్పుడంటున్నానురా వెధవా !

సూర: వెధవా ! (దగ్గరకు వెళ్తాడు)

[రంగయ్య సూరయ్యను చెంపమీద కొడ్తాడు.]

సూర: (దెబ్బతిని మరల తమాయించుకొని రంగయ్య చొక్కా పట్టుకుని) రంగయ్యా ! కొడతావు కదూ ! ఎంత ధైర్యం. నన్నే కొడతావు కదూ ! ఇదుగో యిప్పుడు నీకంఠాన్ని పట్టుకున్నాను. ఇప్పుడు నిన్ను కాపాడే వాళ్ళెవరు ? కష్టజీవుల కష్టాన్ని కష్టం లేకుండా సుఖంగా తిన్న శరీరం నీది; కాయకష్టంతో చెమటోడ్చి చేవదేలిన శరీరం నాది. నీ గుండెల్లో పిరికితనం కరుడుగట్టుకు పోయింది; నా నరాల్లో ధైర్యం ప్రవహిస్తోంది. నిన్ను దగ్ధం చేయాలనిపిస్తోంది. (రంగయ్యను ఒక త్రోపు త్రోయగా కుర్చీలో పడతాడు) అక్కడే వుండు ! (కర్ర దీసి) ఇప్పుడు నీ ప్రాణాలు కాపాడేవారుంటే పిలువ్. ఇప్పుడే నీతల బ్రద్దలౌతుంది. (కర్ర పైకెత్తుతాడు)

[రంగయ్య భయంతో వెర్రికేక పెడతాడు]

సూర: (కర్రదించి నవ్వి) చేతగాని వాడివి చెయిచేసుకున్నావు. చేతనైనా గూడా కనికరించి వెళ్ళిపోతున్నాను. ఇప్పుడు వెధవ ఎవడయ్యాడో ఆలోచించుకో ? (వెళ్తాడు)

రంగ : (కంగారుగా లేచి) రమా ! ఖాసిం ! (వెర్రిగా అరుస్తాడు.)

[రమాదేవి, ఖాసిం వస్తారు.]

ఆ సౌదవని యింటికి వెళ్ళకుండా అరెస్టు చేయిస్తాను. వాళ్ళయిళ్లు ఆక్రమిస్తాను. పిల్లల్ని అనుకున్నట్టి పట్టిష్టు చేస్తాను.

రమా: ఎంత ఖర్చయినాసరే నే భరిస్తాను. ఖాసిం! రంగయ్య గారికి సహాయంగా వెళ్లు.

రంగ: ఖాసిం! రావాలి! (రంగయ్య, ఖాసిం వెళ్తారు)

[తెర పడుతుంది]

—....—

పల్లెపడుచు

నాలుగవ రంగం

[సూరయ్య యిల్లు. కాంతం చేటతో బియ్యం చెరుగుతూ ఉంటుంది. గోపి, పాటపాడుకుంటూ వీధిలోంచి వస్తాడు]

గోపీ, కాంతం డ్యూయెట్.

గోపి : నాన్నా పట్టణమెళ్ళాడూ

కాంత: తిరిగి వెంటనే వస్తాడూ ॥నాన్నా॥

గోపి : భూమీ యిల్లూ మనదె

కాంత: ఇక భూమీ యిల్లూమనదే ॥నాన్నా॥

గోపి : కాదూ అంటే కపడ్దార్

కాంత: అబ్బో ! అబ్బో ! అన్నితెలుసు ॥నాన్నా॥

గోపి : చెల్లెలూ పెళ్ళి చేస్తా ! బావ వేగమె వస్తాడు.

కాంత: వస్తాడూ ? నోర్మూయ్

గోపి : చిత్తం ॥నాన్నా॥

కాంత: పెళ్లిగిళ్ళంటే నీకు-చెంపకాయలు తగులుతాయి

గోపి : అల్లాగైతే నేనే ముందు

కాంత: పెళ్ళిచేసుకుంటావా - కుక్కపిల్ల నొకదాన్ని
పెళ్ళి చేసుకుంటావా - కోతిపిల్ల నొకదాన్ని

గోపి : నోర్మూయి

కాంత: చిత్తం.

గోపి : నాన్నా పట్టణ మెళ్ళాడూ ॥తిరిగి॥

కాంత: నాన్నింకా రాలేదు...నిన్ననగా వెళ్ళాడు.

గోపి: వస్తాడు. వాళ్ళు పెద్ద జమీందార్లుకదూ? పైగా రంగయ్య మామకూడా అక్కడే ఉన్నాడట.

కాంత: ఎవరు చెప్పారు?

గోపి: అందుకే ఎటుతిరిగి ఎటొస్తుందో అని, గంగుల్ని పొలం నుంచి యింటికి వెళ్ళకుండా సరాసరి పట్నం పంపించాను. పాపం వాడి పెళ్ళానిక్కూడా జబ్బుచేసింది. ఆ ఫొటోతీసిన రోజునే జడుసుకుంది, వెళ్ళలేక వెళ్ళాడు. అసలీపాటికి రావలసిందే.

కాంత: (భయంతో) ఏం జరిగిందో...!

గోపి: ఏం జరుగుతుంది? ఏం జరగదని నాకు తెలుసును. ఎందుచేత నంటావా? వెళ్ళినవి రెండూ పులులు కాబట్టి.

కాంత: అందుకే భయంగా ఉంది. నక్కలుగా ఉండేవాళ్ళకు ఏ అపాయం లేదు. ఉపాయంతో తప్పించుకొంటారు. పులులుగా ఉంటేనే భయం?

గోపి: ఏం, బోనుల్లో బంధిస్తారా?

కాంత: ఆవేంమాటలు గోపీ?

గోపి: ఏం మాటలా! (ఆలోచించి) ఖైదనా? (ఎదరకుచూసి) అడుగో! వస్తున్నాడు నాన్న...అరె! వచ్చేకొద్దీ నెమ్మదిగా వస్తున్నాడేమిటి?

కాంత: (ఆతృతగాచూస్తూ) ఏంజరిగిందో...ఆ మొగంచూస్తే అదోలావుంది. (గోపీ చెయ్యి పట్టుకొని) నాకేమిటో భయంగావుంది.

గోపి: అబ్బ! వస్తున్నాడుండు?

[సూరయ్య విచారంగా వస్తాడు]

కాంత: (దుఃఖస్వరంతో) ఏం జరిగింది నాన్నా!

గోపి: ఏం నాన్నా! ఏమయింది?

సూర: మంచినీళ్లు తీసుకురా అమ్మా!

[కాంతం లోపలకు వెళ్తుంది; సూరయ్య మంచంమీద కూర్చుంటాడు]

గోప: అలాగున్నావేం నాన్నా!

సూర: అబ్బే ఏమీ లేదు. (కండువా దండెంమీద వేస్తాడు)

గోపి: రమాదేవిగారు యేమన్నారు?

సూర: ఏమంటారు? రంగయ్యేదంటే అదే అంటారు.

కాంత: (మంచినీళ్లు తెచ్చిచ్చి) కామేశంగారిని కొట్టినందుకు ఏమన్నా అన్నారా నాన్నా?

సూర: అన్నారు. (కొంచెం నీళ్ళు త్రాగి) అన్నా ఫరవాలేక పోయేది.

గోపి: ఏం చేశారు?

సూర: ఇదిగో...(నవడచూపిస్తాడు)

కాంత: వాచిందేం నాన్నా!

గోపి: ఎవరు కొట్టారు?

సూర: (నెమ్మదిగా లేస్తూ) నా జీవితంలో ఈ వయస్సులో నే నొకడిచేత దెబ్బతిన్నాను. సూరయ్యంటే పౌరుష వంతుడుగా యింతకాలం బ్రతికాడు. నీతివంతుడుగా లోకం చెప్పుకుంది. ఆఖరికి ఎందుకూ కొరగాని పరుల

పొమ్మని తెగతిని బ్రతికే ఒక పిరికిసందచేత దెబ్బ తిన్నాను. (గ్లాసు విసుర్తాడు)

గోపి : మావయ్యేనా నాన్నా !

కాంత: వాడిచేయి విరిగిపోను. చేయి యెలా ఆడింది.

గోపి : ఎందుకూరుకున్నావ్ నాన్నా ! ఏం జరిగితే అదిజరిగేది! నీ కర్రతో బుర్ర బద్దలు కొట్టలేకపోయావా ? వాడి చేత దెబ్బతినటమా ?

సూర: అదే అనుకున్నాను. కర్రయెత్తాను...కొట్టబోయాను. కెవ్వున అరచాడు. గజగజ లాడిపోయాడు...చేయి ఆడలేదు.

[చంద్రం, డ్రస్‌తో మాటలువింటూ వస్తాడు]

చంద్ర: కొట్టలేదా ?

సూర: లేదు. పిరికివాణ్ణి కొట్టడం నా చేతగాదు. (చంద్రాన్ని చూచి) నువ్వా ! ఏమిటిలావచ్చావ్ ?

చంద్ర: ఈ రాక మామూలు రాక కాదు.

గోపి : యాసంలో వచ్చావు—అంతేగా !

చంద్ర: కాదు. ఈ వేషం యిచ్చిన బాధ్యత మరొకటుంది.

కాంత: ఏమిటి బావా అది ?

సూర: ఏముంది ? రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవే లేదు...ఈ మాత్రం చిన్న పనికి నువ్వే రావాలా చంద్రం.

చంద్ర: రానక్కర్లేకుండా సే అయ్యేది. కాని, నీ చేతులను సంకెళ్ళు వేసి వీధుల వెంట తీసుక వెళ్ళటం యిష్టంలేక...

కాంత: ఏం న్యాయం బావా! ఇది? మీనాన్న కొట్టినదానికి బదులు మా నాన్నను తీసుకువెళ్ళడమా?

గోపి: అందుకేగా ఈయనకు ఆ వుద్యోగం యిప్పించింది. తండ్రిచేసిన తప్పులు ఈలాంటి ఉద్యోగస్తుడైన కొడుకుంటే కప్పేస్తాడు.

చంద్ర: గోపీ!

కాంత: నీవు మంచివాడవనుకున్నాను బావా!

చంద్ర: ఇంతమాత్రంలో చెడ్డనుకోవడంకూడా మంచిదికాదు.

సూర: ఇంతకూ నేనుచేసిన నేరం ఏమిటని రిపోర్టిచ్చారు?

చంద్ర: జమీందారు యింట్లో దొంగతనం చేయడానికి దౌర్జన్యంగా ప్రవేశించావట. అడ్డొచ్చిన రఘూదేవినీ, రంగయ్యనూ కొట్టావట.

సూర: ఆఁ! నే...నే...ఎంత అన్యాయం!

కాంత: ఇది నువ్వు నమ్ముతున్నావా బావా!

చంద్ర: లేదు...ప్రభుత్వపు ఆజ్ఞను అడ్డుపెట్టే అధికారం లేదు.

గోపి: న్యాయం చూడరేంటి?

సూర: చూస్తారు. ఆ న్యాయాన్ని గొప్పవారు గుప్పెట్లో పుచ్చుకున్నారు. ధనికులముందు ఆ న్యాయం నాట్యం చేస్తుంది. వాళ్ళు మాట్లాడింది న్యాయం! వాళ్ళుపాడిన పాటలు న్యాయం! వాళ్ళు పేదవాళ్ళరక్తాన్ని పీల్చేది న్యాయం! వాళ్ళు శ్రమశక్తిని దోచుకుతినేది న్యాయం! కాని ఒక్కటే లోపం...ఆ న్యాయంముందు, "అ" చేర్చాలి.

అప్పుడు అన్యాయమౌతుంది ... ఇది అన్యాయం
(వణికిపోతాడు)

చంద్ర: పోవయ్యా!

సూర: ఇంకా బంధుత్వం ఎందుకు?

చంద్ర: సూరయ్యగారూ!

సూర: మంచిది. నడవండి! ఇన్స్పెక్టరు గారూ!

[రెండడుగులు వేసేటప్పటికి పిల్లలిద్దరు నాన్నా అంటూ అరుస్తారు; సూరయ్య వెనక్కి తిరిగి కౌగిలించుకుంటాడు]

సూర: ఏడవకండి! (కళ్ళనీళ్ళతో) ఏంచేస్తాం! డబ్బుగల వాళ్ళదే రాజ్యం...మీకు తల్లి లేదు...తండ్రికూడా దూరమౌతున్నాను.

కాంత: }
గోపి : } నాన్నా!

సూర : ఎప్పుడొస్తానో చెప్పలేను.

[అంతలో గంగులు వస్తాడు]

గంగులూ!

గంగు : ఇన్నాను బాబో! నేనుకూడా అక్కడికి మీ ఎనకాతే వచ్చాను. మీరు నాకు కనుపించలేదు. కామేశంగారంతా చెప్పారు.

చంద్ర: ఆలస్యమౌతోంది...(సూరయ్య చెయ్యిపట్టుకుంటాడు)

గంగు : (సూరయ్య చేయిలాగి తనచేయి అందిస్తూ) అలా జరగడానికి వీల్లేదు. ఇదిగో నా చెయ్యి.

చంద్ర: ఏమిటి?

గంగు : నన్ను తీసుకెళ్ళండి. ఇదేనాయం. నా గురించే ఇంత గొడవా జరిగింది. ఆ కామేశంగోర్ని కొట్టింది నేను. ఆశిచ్చ నాకు మడాలి. అంతేగాని, అన్యాయంగా అయ్యగోర్ని, కొట్టి, తిట్టి, పైగా అరెట్టుచేత్తే, సూత్తా నేనూరుకోలేను. మీా కాళ్ళట్టుకుంటాను. నన్నరట్టు సెయ్యండి? (చంద్రం కాళ్ళపై పడతాడు)

సూర : గంగులూ, లే...ఎవరం వెళ్ళినా ఒకటే; ఈ రైతు కుటుంబానికి పెద్ద నువ్వు. నా బిడ్డల్ని జాగ్రతగా చూస్తూ ఉండు. అంతేచాలు.

చంద్ర: న్యాయం జరిగేదానికి నేనూ ప్రయత్నిస్తాను గంగులూ. ఈపని నేనుచేయడం నాకే బాధగా వుంది. అయితే నాయీా చేతులతో నా తండ్రిని అరెస్టుచేసే సమయం వస్తే; అప్పుడుకూడా వెనకడుగు వేయను.

[సూరయ్య, చంద్రం వెళ్తారు. కాంతం మంచంమీాదపడి ఏడుస్తుంటుంది. గోపీకూడా విచారిస్తూ కాంతం దగ్గరకు వెళ్ళి]

గోపి : ఏడవకూడదు. బాధకలిగితే పైకిఏడవమని వుందా? నాన్న ఏడుస్తూనే వెళ్ళాడు. ఆ ఖైదులో పంజరంలో పడిన చిలకలాగ రెక్కలతో రెపరెపా కొట్టుకుంటాడు. తలుపులు తియ్యరు. బయటకు రానివ్వరు. నాన్న తిండి తినడు. బెంగతో ఎండిపోతాడు. మనస్సు పాడుచేసు కుంటాడు... "గోపీ" అనిపిలుస్తాడు. నా కంఠం విని పించదు..."కాంతం" అని కేకవేస్తాడు. నువ్వు కనుపించవు. కడుపు చెరువైపోతుంది. (బిగ్గరగా) నాన్నా!

కాంత: గోపీ! (గోపిని కౌగలించుకుంటుంది)

గంగు: ఎందుకమ్మా దిగులుపడతారు. మీకసలుకూడా నెయ్యసు కోని పోసంగా బతికారు అయ్యగోరు. కాని కాల మొచ్చింది; పైకెళ్లారు. చిన కామందుగోరు! కాంతమ్మగోరికి వైరాగ్యం సెప్తుతూ వుండండి, కామందుగోరిని యిడిపించటానికి నేనూ ప్రయత్నం సేత్తాను.

కాంత: ప్రయత్నం చేస్తావా, గంగులూ?

గంగు: నా కంటంలో ఊపిరుండగా, నా కామందుగోర్ని యిడిసిపెడతానాండి!

గోపి: ప్రయత్నాలేమీ లాభం లేదు.

కాంత: అని ఊరుకుంటామా?

గంగు: మల్లీ ఎల్తానుకదుండే. ఏం బెంగపెట్టుకోవద్దండేమీరు. ఇంటోదాని కెలావుందో సూసి మల్లీ వత్తాను. ఆయాల పోటోతీసినప్పుడే మూలపడింది దానికీ పాసంమీద కొచ్చింది. (వెళ్తూ వెనక్కు తిరిగి) మీ రేటి సెప్పే నేను సచ్చినంతొట్టు! పైన బగమంతుడున్నాడు. నాయం సూడకుండా ఉంటాడా? ఈయాల కాకపోతే రేపు, అన్నాయం సేసేవోళ్ళు బయట పడతారు (వెళ్తాడు)

కాంత: మనమెలా బ్రతుకుదాం గోపీ!...యేంచేద్దాం...?

గోపి: మనలాగ ఎంతమంది బాధపడుతున్నారో, ఈలాంటి వారిచేతుల్లో పడి! వాళ్ళతోపాటే మనంకూడా చద్దాం.

కాంత: (ఏడుస్తూ) గోపీ!

[లోపలనుంచి రంగయ్య వస్తాడు]

కాంత: (లేచి రంగయ్య దగ్గరగా వెళ్ళి) మావయ్యా! మాకు అమ్మ లేదు. నాన్నను కూడా దాచావా? మాకు చూపించవూ? న్యాయంగా ఉందా మావయ్యా! మేమేం పాపం చేశాం. మా నాన్నను విడిచిపెట్టించవూ!

రంగ : అది నా చేతుల్లో లేదు.

గోపి : ఎందుకుంటుంది? ఖైదులో పెట్టించడమే నీ చేతిలో ఉంటుంది.

కాంత: చచ్చిపోయిన మా అమ్మ మొహం చూసైనా, ఈ సాయం చెయ్యి మావయ్యా! అమ్మవుంటే మమ్మల్నిలా చేస్తావా? త్వరగా గోపీ-నువ్వూ, వెళ్ళండి మావయ్యా!

రంగ : విడుదల చెయ్యరు.

గోపి : (ఏడుస్తూ) నీకు చేతనైతే నన్ను పెట్టించలేకపోయావా ఖైదులో. నాన్నకు వయసు మళ్ళింది. వేళకు తిండిలేకపోతే గడగడలాడతాడు. నాకు భయం లేదు. తిండి లేకపోయినా వారంరోజులు బ్రతుకుతాను. నన్ను పెట్టించు. నే నందుకు సిద్ధంగా ఉన్నాను.

రంగ : నీవల్ల ఏమవుతుంది?

గోపి : కావలసిన కాస్త పని ఎలాగూ అవుతుంది.

కాంత: మావయ్యా! గోపీ మాటలకేం లే.

రంగ : (విషంగానవ్వి) మావయ్య! సిగ్గులేక ... ఇప్పుడు కావలసివచ్చాడు....మావయ్య.

కాంత: మానయ్య మాకెప్పుడూ కావాలి. కాని, మానయ్యతో మేం అక్కర్లేదనే దూరంచేశావు. నీ భాగ్యాలు పొందు కుంటామని, మమ్మల్ని బాధగా చూశావ్ ! ఇంకా మామీద నేరం మోందుకేస్తావ్ ?

రంగ: అలాంటివాడిని విముక్తి చేయించటానికి, నా మనస్సు ఒప్పడంలేదు.

గోపి: ఖైదులో పెట్టించటానికి నీమనస్సు ఒప్పిందనుకుంటాను.

రంగ: నన్నవమానపరచటానికి మీరంతా ఆలోచించారు. అదే ఖైదుకు దారి చూపించింది. సరిపోయిందిగా !!

గోపి: సరిపోలేదు. మమ్మల్ని ఇంట్లోపెట్టి తలుపులు తాళం వేసి నిప్పంటించు, చచ్చి మాడిపోయిన మా శవాల్ని చూసి మనసారా సంతోషిద్దువుగాని...

రంగ: ఇల్లు తగలబడితే నష్టంకాదూ !

కాంత: మా ప్రాణాలు పోయినా పరవాలేదన్నమాట.

గోపి: ఎవరికి నష్టం ?

రంగ: రమాదేవికి...లేకపోతే నాకు.

కాంత: అదేమిటి ?

రంగ: అదే బాధపడుతున్నాను.

గోపి: ఏమిటది ?

రంగ: ఇల్లు కాళీచెయ్యాలి.

కాంత: ఇల్లా ?

రంగ: ఔను. ఒక్క ఇల్లేకాదు. ఉన్న ఆస్తి కొంచెముకూడా మా పరమే అయింది.

గోపి : నీవు కలగంటున్నావు.

రంగ : నువ్వు నిద్రపోతున్నావేమో!

గోపి : అబ్బే పెద్దలమాటలు వింటున్నాను.

రంగ : వినటంకాదు. శిరసావహించి ఆవలకు వెళ్ళాలి.

గోపి : వెళ్ళకపోతే నువ్వు చేసే దేమిటి?

రంగ : ఈడిపిస్తా...

గోపి : కానియ్...నేను సూరయ్య రైతు కొడుకుని. కాని మొగిలికూడు తినే మావయ్య వున్నాడని ఒకోసారి దిగులుపడతాను. అయితే నాన్న నడిచే దారినే; నేనూ నడుస్తాను. నీకు ధైర్యముంటే రా?

రంగ : సింహంతో చిట్టెలుక చెలగాటం....

గోపి : కాదు. ఏనుగుమీదికి సింహంపిల్ల ఎగబ్రాకటం.

కాంత: మావయ్యా! మా నాన్న వచ్చేవరకూ ఆగు. నువ్వు చెప్పినట్లు చేస్తాం. ఇంట్లోనుంచి వెళ్ళిపోతాం. నీకూ మాకూ పొత్తేవద్దు. నీ లాంటి మావయ్య ఉన్నాడనే తల్చుకోం. నీ పాదాలు పట్టుకొని ప్రార్థిస్తాం. (కాళ్ళు పట్టుకుంటుంది)

రంగ : (నవ్వి) ఒక్క క్షణంకూడా ఈ యింట్లో ఉండటానికి వీల్లేదు.

గోపి : (కసురుగా) తన్నుతావా?

రంగ : ముక్క చెక్కలు చేస్తాను.

కాంత: ప్రాణాలు యెలా ఆడింది! నీకళ్లు మూసుకు పోయాయా! నీకు జాలి లేదూ? నువ్వు రాక్షసుడవా; మానవుడవా!

నీచుడా ? కన్నతల్లికి అన్నగార్లయుండి, ఆపదలో వున్న మమ్మల్ని యింటికి తీసుకువెళ్ళి కడుపులో పెట్టుకొని కాపాడవలసిందానికి బదులుగా, నిలువ నీడ లేకుండా చేయడానికి నడుం కట్టావా ? పల్లెగడిచావు ఎందుకు ? జ్ఞానంలేదూ ?

రంగ : కాంతం ! మాటలు మితుల్తున్నావ్ ?

కాంత: నీ పనులు బాగున్నాయేం పాడుపనులు ?

రంగ : పళ్ళూడగొడతాను.

గోపి : జాగ్రత్తగా మాట్లాడు ? ఇల్లు కాళీచేయమంటానికి ఆధారం యేమిటి ? రమాదేవిగారి తరుఫున నువ్వొచ్చావా ? ఆవిడకు నువ్వేమౌతావ్ ? చుట్టానివి కాదే! ఓహో .... స్నేహితుడవు కాబోలు .... ఆ స్నేహం మామూలు స్నేహంకాదు. మహాగొప్ప స్నేహం !.... అంతా నీదిగా చేసుకుందామనే సితిమాలిన స్నేహం!

రంగ : నోర్ముయ్ ?

గోపి : మూయిద్దామనే చూస్తున్నాను.

రంగ : ఎదురు తిరిగిందే వ్యవహారం !

గోపి : ముదరకుండా చూసుకొని ముచ్చటగా వెళ్ళు.

రంగ : నువ్వా నన్ను వెళ్ళగొట్టే వాడవ్.

గోపి : నేనే...నేనే...

కాంత: (ఆవ్రుచేసి) గోపి !

రంగ : ఏంచేస్తావ్ ?

గోపి : బైటకు గెంటుతా.

రంగ : ఓరి వెధవా !

గోపి : మాటలు మిగిల్తే పళ్ళురాలగొడతాను. (మీదికి వెళ్తాడు)

[రంగయ్య కర్రతో గోపీ నెత్తిపై బలంగా కొడ్తాడు. గోపీ పడిపోతాడు.]

[ఖాసిం వెలుపలనుంచి వస్తాడు.]

కాంత: (గోపీపై పడి వెర్రిగా) గోపీ !

రంగ : ఖాసిం ! వీడిని బయటకు తీసుకువెళ్ళు ! వెంటనే ఇంటికి తాళం వేద్దాం.....ఊఁ.....ఊఁ....

[ఖాసిం, గోపీని లాక్కుపోతాడు. కాంతం ఏడుస్తూ వెనకాల వెళ్ళుతుంది. ముందు రంగయ్య పోతూంటాడు.]

[తెరపడుతుంది]

పల్లెపడుచు

ఐదవ రంగం

[రమాదేవి ఇల్లు. మూడవ రంగంలాగునే వుంటుంది. కామేశం, చేతిలో సినిమా పత్రికతో రాగం తీసుకుంటూ వచ్చి వికటంగా నటిస్తూ వుంటాడు. ఖాసిం వచ్చి నవ్వుతాడు]

కామే: (వెనక్కి తిరిగి) ఎవరు? ఖాసిం! ప్రిపేరయ్యాను.

ఖాసిం: పిప్పి హెూందుక్కి తయ్యారా అండీ !

కామే : కాదు. స్క్రీన్లో యాక్టు చెయ్యబోతున్నాను.

ఖాసిం: పిచ్చర్...బహూదాంహైం జీ !

కామే: మనకి మంచిసీళ్ళ ప్రాయం....అందులో ఒకసెట్టింగు ఉంది.

ఖాసిం: ఐసా బోలో....

కామే: చుట్టూ వనం. మధ్యన చెరువు. చెరువులో చంద్రుడూ, నక్షత్రాలూ ఆకాశంనూడా ఉంటాయి.

ఖాసిం: మాయామాటల్ సెప్తారూ అండి.

కామే: అక్షరాలా నిజం.

ఖాసిం: చెర్వులో చంద్రుడ్కి ఏలా ఉంటాడూ అండీ?

కామే: చెరువులో నీడ కనుపిస్తుంది. ఆకాశంలో యింజన్ లేని హెయిరోప్లైన్ ఎగిరిపోతూ ఉంటుంది.

[కామేశం వెనక్కి చూస్తాడు. ఖాసిం పనిచేసుకుంటూ ఉంటాడు.]

వినాలి. అందులో ఆడవేషం వేసుకున్న మగవాడో, లేక మగవేషం ధరించిన ఆడదో, ఎవళ్ళో ఒకళ్ళుం

టాను. క్రిందనుంచి జంతువాకారంలో ఉన్న మనిషి పాడుతుంటాడు.

ఖాసిం: సినిమనెదాన్కి పేరుహుందీ లేదూ? మీాకీ తెల్వాదండీ.

కామే: పేరు ఆలోచిస్తున్నాను. అది ఒక ఫోక్లోర్ స్టోరీ. అంటే జానపదచిత్రం! డబ్బు రాబట్టుకోవడానికి మంచి ఛాన్సు. పాటలో మధ్యమధ్య పందులు "ఘ్రుం" పెట్టాను.

ఖాసిం: అరె! ఛూ...! సువ్వర్కా ఆనాక్యా! తూ త్తేరీ...

కామే: అంటే ఇనిస్ట్రిమెంట్సు సౌండ్సన్నమాట. ఇక పాట లెలావుంటాయంటే ...

పాట: (అరవం)

పన్నె తామర కొండా వాయిల్లే
మధుర రాగం పాడికొండా -
ఎన్న మధుర రాగం పాడికొండా
ఎన్న మదురరాగం పాడికొండా ॥పన్నె॥

ఖాసిం: ఆర్వా గోలాచేస్తావుండార్. హిందీ లేదూ అండి.

కామే: అదికూడా వుందోయ్!

పాట: (హిందీ)

దునియామె కహాఁహోగి మేరి సయాని సజనీ ॥దు॥
అపనీ జిందగీమె....ముఝుకోతో నహీ దేఖా....
ఆఫ్‌సోస్ క్యాకరూఁహై జీ నహీంబడా దేఖా ॥దు॥

ఖాసిం: అరె... తెల్గులేదూ హాండీ.

కామే: అదీ వుందోయ్!

పాట: (తెలుగు)

బావ నాకేసి రావోయ్!
భయపడతావేం? బావ నాకేసి రావోయ్....

ఖాసిం: అరె ఇన్ని భాసల్ యొంచ్కు-హాండీ.

కామే: యిన్ని భాషలు ఉంటే; లేక డబ్ చేస్తే! డబ్బ్వా! డబ్బ్వా! డబ్బ్వా!

[రమాదేవి యింట్లోనుంచి ప్రవేశం]

రమా: ఏమిటది?

కామే: డబ్బు...

రమా: ఏం కామేశం! బొత్తిగా నీకుమతిపోతోంది...ఖాసిం! లోపలికిపోయి కాస్త కాఫీ తీసుకురా?

ఖాసిం: జీ...(వెళ్తాడు)

కామే: అవసరార్థం డబ్బు లేకపోతే అలాగే జరుగుతూ ఉంటుంది.

రమా: డబ్బుకావాలా?

కామే: ఔను...సినిమా తీయబోతున్నాను.

రమా: కెమేరాలపిచ్చి వదిలిందేమిటి?

కామే: అది సైడ్ బిజినెస్...ప్రస్తుతం సినిమాతీయాలి. క్రాక్ మాస్టరనే సాంఘిక జానపద చిత్రం. "గుడ్ లక్ ప్రొడక్షన్స్" వారిచే తయారు గావించబడును. పిక్చరు మొత్తం నాలుగు లక్షలవుతుంది. అందులో ఆఫ్ షేరు మనది. అంటే రెండులక్షలు.

రమా: (భయంగా) రెండులక్ష లే!

కామే: ఆఫ్ట్రాల్! రెండులక్షలు. ఒన్ యియర్లో గైన్ చూసు కుంటే డబుల్! డబుల్! డబుల్!

రమా: ఒక్క కానీకూడా యివ్వను.

కామే: అబ్బే. కానీ యెందుకమ్మా! చెక్కు రాసియ్యి. ఛేంజ్...నేఁ తెచ్చుకుంటా బ్యాంకులో...

రమా: (విసురుగా లేచి) కామేశం!

కామే: అమ్మా!...

రమా: నీ చేష్టల్ని చూస్తూ చాలా కాలంనుంచి సహిస్తూ వస్తున్నా. ఇక సహించలేను. సవ్యంగా ఉంటావా ఉండు...

కామే: లేదా నువ్వే ఇంట్లోంచి వెళ్ళిపో!

రమా: అదే చెప్పబోతున్నాను. ఆస్తి సర్వస్వం నా ఆధీనంలో ఉంది. నా దయా దానభిక్షపై నువ్వు ఆధారపడి ఉన్నావు. వందకాదు, వేయికాదు ... రెండులక్షల రూపాయలంటే మాటల్తో పనికాదు.

కామే: సినిమా తీయడమంటే మాటలనుకున్నావా?

రమా: నీ విలాంటి కోర్కెలు కోరావంటే ఒక్కనిముషం ఇంట్లో ఉండనివ్వను.

కామే: నేనుకూడా ఏది అవసరమో అదేకోర్తాను. అనవసర మైంది ఒక్కటికూడా కోరను. అమ్మా! నేను బ్రతి కుండగా నా జీవితంలో ఒక్క సినిమాతీయించి చచ్చి పోతానమ్మా!

రమా: అయితే నీ పట్టుదల విడిచిపెట్టవూ ?

కామే: విడిచిపెట్టను...విడిచిపెట్టను...విడిచిపెట్టను...

రమా: నేను డబ్బుయివ్వను.

కామే: ఆం! ఇనప్పెట్టెతాళం బద్దలుకొడతాను. సామానంతా తగలపెడతాను. నేను చచ్చిపోతాను.

రమా: చచ్చిపో! చచ్చినా ఈ గోల ఉండేదికాదు. ఇంట్లోనుంచి అవతలకు వెళ్లు! నామనస్సు బాగుండలేదు.

కామే: నేను వెళ్ళను. వెళ్ళను. వెళ్ళను. (కుర్చీలో రెండు మోకాళ్ళపై కూర్చుంటాడు).

రమా: వెళ్ళవూ ? (కుర్చీ ముందుకు తోస్తుంది)

కామే: (కిందపడి ఏడుస్తూ ఉంటాడు. బైటనుంచి ఖాసిం వస్తాడు) అమ్మా! డబ్బు యివ్వకపోతే నిన్ను చంపుతాను; నేనుచస్తాను.

[ఖాసిం కాఫీతో వస్తాడు.]

రమా: వింటున్నావా ఖాసిం ?...

ఖాసిం: జీ !...

కామే: ఇది ముమ్మాటికీ నిజం !

ఖాసిం: అరె తప్పు అయ్యా! అమ్మాగార్కి ఐసామత్ బోలో.

కామే: నిన్ను ముందు తంతాను. తరవాత తన్నులు తింటాను.

[ఖాసిం కాఫీ టీపాయ్‌మీద పెడతాడు]

రమా: బయటికి లాక్కుపో ఖాసిం !

ఖాసిం: ఆవోజీ ! ఆవ్...(బలవంతంగా లాక్కుపోతాడు)

[రంగయ్య వీధిలోనుంచి ప్రవేశం]

రంగ: పిచ్చి మరీ యెక్కువైనట్లుందే. (ఆ కాఫీ త్రాగుతూ) డబ్బు కావాలని కేకలు పెడతాడేవిఁటి ?

రమా: ఆ సినిమా గొడవ గురించే.

రంగ: అలా ఒక పూటుంటుంది, తర్వాత అదే పోతుంది.

రమా: ఈ లోపుగా నా ప్రాణమే పోతుంది.

రంగ: భరిస్తేనే వుంది. భవిష్యత్తు మరి....

రమా: వల్లకాడుంది. స్వార్థంకోసం ఎన్ని అవకతవక పనులు చేశాను....అనుభవిస్తున్నాను.

రంగ: (నవ్వి) ఇంత పిచ్చిదానివేమిటి? కాస్త కష్టం కలిగితేనే కృంగిపోతావు. మానవ జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవిస్తేగాని అనుకున్న వాంఛితం నెరవేరదు. మన సుఖం కోసమేగా ఈ యాతనంతా. ప్రతి విషయం నేను చెప్పడం–అది నువ్వు చెయ్యటం ఇదే అలవాటై పోయింది. అది నాకున్నూడా చాలా కష్టంగానే వుంది.

రమా: అంటే ?

రంగ: ప్రతివాళ్ళకూ స్వతంత్రంగా ఆలోచించుకొనే శక్తి కావాలంటాను. అపాయంలేని ఉపాయం ఆలోచించాలి.

రమా: యేవిధంగా ?....

రంగ: అదే నీలోవున్న జబ్బు. అదికుండా నేనే చెప్పాలా ? ఇంతకూ ఆ కామేశం డబ్బు గురించేగా నిన్ను బాధ పెట్టేది. ఆ డబ్బూ ఆస్తి నీ చేతిలో ఉండబట్టికదూ నీకా బాధకలిగింది....అందువల్ల ...

రమా: ఏం చెయ్యాలి ?

రంగ: ఏముంది ! నీచేతిలో ఉన్న ఆస్తిపాస్తులన్నీ నువ్వు నమ్మిన మరొకని హస్తగతం....ఆఁ....నామకాచేస్తే కామేశాన్ని కాళ్లుగట్టి కుంగదీసి పెడతాను. లేదా, కని పించకుండా చేస్తారు. ఏమంటావ్ ?

రమా: అలా జరగటానికి వీలుండదు.

రంగ: (భుజంపై చెయ్యివేసి లాలనగా) పిచ్చిపిల్ల !

[ఖాసిం ప్రవేశం, రంగయ్య కంగారు]

ఖాసిం: అమ్మా !

రమా: ఎందుకు ?

ఖాసిం: ఇనస్పెక్టర్ సాబ్ ఆయా !

రంగ: (ఆందోళనగా) ఇకస్పెక్టర్ ...

ఖాసిం: (నవ్వి) హాఁ....జీ!...ఆప్కా బేటాహైఁ.

రంగ: మావాడా ! అమ్మయ్య...ఎక్కడ ? (వెళ్లాడు)

ఖాసిం: అరే...కొడుక్కు అంటే ఎంత కుల్కు చూడుఅండి.

రమా: (భయంగా) ఇప్పు డెందు కొచ్చినట్లు !

ఖాసిం: భయాన్కి చూస్తారూ చేన్కివండి.

రమా: భయం ... ఎవరికీ భయం.... ఎందుకొచ్చాడూ అని అడిగాను.

ఖాసిం: అడిగినదాన్కి కాదూఅమ్మా ! గవర్నమెంటువాళ్ళ అంటే మాదిగుండెల్ గాబ్రా గాబ్రా అయిపోతాయి.

[రమాదేవి నవ్వుతుంది. S. I వేషంతో చంద్రం- రంగయ్యతో లోపలకు వస్తాడు]

రంగ: మావాణ్ణి చూశారా? రమాదేవిగారూ! పూర్తిగా మారిపోయాడు.

చంద్ర: నమస్కారం.

రమా: (నమస్కారంచేసి) ఏ విధంగా పలకరించాలో అర్థం కావడంలేదు. హోదాచూస్తే గౌరవమివ్వాలి. మన అనుకుంటే మామూలుగా మాట్లాడాలి.

చంద్ర: (కూర్చుంటూ) ఏ టైంలో ఏవిధంగావస్తే ఆ టైంలో ఆ పద్ధతి అవలంబించండి.

రంగ: అదేమిటండీ, అలా సెలవిస్తారు. తను కామేశం ఒకటీ, వీడొకటీనా.

ఖాసిం: అచ్ఛా! .... మంచీవరసాలండి.

[చంద్రం ఖాసింని పరిశీలనగా చూస్తాడు]

రమా: ఖాసిం! వెలుపలకు వెళ్లు!

[ఖాసిం వెళ్తాడు]

చంద్ర: (ఖాసింని దృష్టిలో పెట్టుకొని) అత నెవరు?

రమా: పూనావాడు. పారిపోయివచ్చి పనిలేక ఏడుస్తుంటే;

చంద్ర: పారిపోయి రావడ మేమిటి?

రమా: ఏదో ప్రాంతంలో ఉండేవాడట. పెళ్ళాం బిడ్డలంతా చెల్లాచెదరై పోయారట. పాపం దిక్కూ దివాణం లేకుండా తిరిగేవాడు.

చంద్ర: అంటే .... జమీందారుగారు పోయింతర్వాతే మీ యింట్లో ప్రవేశించాడన్నమాట.

రమా: ఔను. వారుపోయి సంవత్సరం పూర్తవుతుంది....నీవు ప్రవేశించి ఆరుమాసాలయింది.

చంద్ర: అలాగా ....

[కామేశం వస్తాడు]

కామే: హల్లో .... S. I. గారా! గుడ్ మార్నింగ్.

చంద్ర: గుడ్ మార్నింగ్.

కామే: మా పదనంది చూశారా...మోస్ట్ డేంజరస్ ఫెలో అండి.

రమా: కామేశం!

కామే: అమ్మా! నాకు డబ్బు ఇవ్వనిపక్షంలో డబ్బాకట్టకొని ఊరంతా తంకేస్తాను....ఆస్ట్రాల్ రెండు లక్షలండీ. ఎక్కువ అడిగానా? (S. I. ని గుర్తించి) అరె!...మీపేరు చంద్రంకాదూ? అయితే S. I. కాదన్నమాట. పగటి వేషాలేస్తున్నారా! ఇదెందుకండీ న్యూసెన్సు. మా పిక్చర్లో హీరోగా బుక్ చేస్తాను యాక్టు చేస్తారా?

చంద్ర: కూర్చోండి స్థాయిగా మాట్లాడుకుందాం.

కామే: నో-టైం. చాలా బిజీగా ఉన్నాను. అయితే వచ్చేటప్పుడు మిమ్మల్ని ఒక్క షాట్ లాగాలని ఉంది. కాని ఆ వెధవ కెమెరా క్లోజప్ లాగటంలేదు. అమ్మా! గుడ్ బై. రెండు లక్షలకూ రెండు రోజులు టైమిచ్చాను. ఇవ్వకపోతే నేనుచచ్చి నిన్ను చంపుతాను. (వెళ్తాడు)

రంగ: విచిత్రమైన వ్యక్తి!

చంద్ర: క్రితం యింత యెక్కువగా ఉండేది కాదనుకుంటాను.

రమా: రోజు రోజూ హెచ్చవుతుంది.

చంద్ర: పుట్టుకతోనే ఉందా ?

రమా: ఏదీ...వాళ్ళనాన్నగారు పోయింతర్వాత...

[రంగయ్య దగ్గుతాడు]

రమా: (రంగయ్యవంక చూచి) జబ్బుపడ్డాడు.

రంగ : ఏదో పథ్యంలో పొరపాటు జరిగి ఉంటుందనుకుంటా.

చంద్ర: అంతమాత్రాన్నే పిచ్చెక్కువౌతుందా ? జ్వరపడి నప్పుడు డాక్టరెవరు ?

రంగ : గుర్తేముంటుందిరా ?

రమా: ఏమిటి ఇలాంటి ప్రశ్న లొస్తున్నాయి. ప్రత్యేకించి నువ్వెందుకొచ్చినట్లు ?

చంద్ర: (లేచి) అంతలోనే కంగారెందుకు ? డ్యూటీమీదనే వచ్చాను. (రంగయ్యతో) సూరయ్య మావయ్య జైల్లోనేగా ఉంది ?

రంగ : ఔను.

చంద్ర: వాళ్ళపిల్లలు ?

రంగ : ఏమో !

చంద్ర: ఇంటిదగ్గర లేరూ ?

రంగ : ఏమో? వాళ్ళకు ఇల్లులేదు. ఇల్లూ ఆస్తీ రమాదేవి గారి పరవే అయింది.

చంద్ర: అదెప్పుడూ? అప్పుడే బాహాటపరగడం, నిర్భీకంగానడం కూడా అయిందా?

రంగ: అదేమీ లేకుండానే అయింది.

చంద్ర: రమాదేవిగారూ! దౌర్జన్యాలుకూడా చేయిస్తున్నా రేమిటి?

రమా: నాకేం తెలీదు. అంతా మీనాన్నగారి ఆజ్ఞానుసారమే జరిగింది.

చంద్ర: మీ ఆర్డర్ లేకుండా?

[రమాదేవి మాట్లాడకుండా లోపలికి పోతుంది]

చంద్ర: ఏం నాన్నా?

రంగ: ఎంత గొప్పవాడివయ్యావు? నీ ఉద్యోగ ప్రతిభ వెలగబెట్టడానికి మొట్టమొదట నేనే దొరికానూ? పెంచి పెద్దచేసిన తండ్రిని తృణీకరించి మాట్లాడమనే సోవియట్ ప్రభుత్వం మొట్టమొదట నీకు పాఠాన్ని నేర్పింది.

చంద్ర: మీరు పెంచినదానికి, విద్యాబుద్ధులు చెప్పించిన దానికీ; నాయీ దుస్తులుతీసి గౌరవంగా నమస్కరిస్తాను. కాని మీవల్ల ఏ ఒక్క అన్యాయం జరిగినా సహించమని ప్రభుత్వం నాకు చెప్పదు. మీరు చేసిన పనులు ఒక్కొక్కటిగా తెలిసి వస్తున్నాయి. అనుభవించే సమయంకూడా అతి త్వరలోనే వస్తుందని చెప్పడానికే వచ్చాను...జమీందార్ని హత్య చేయించిం దెవరు? కామేశానికి పిచ్చెక్కించిం దెవరు?

రంగ: (బిగ్గరగా) చంద్రం!

చంద్ర: వెళ్తున్నా

[అని విసురుగా వెళ్తాడు; రమాదేవి వస్తుంది]

రమా: ఏమిటలా అన్నాడు!

రంగ : అనడానికేమిలే...నువ్వేమాలోచించావ్ ?

రమా: ఏమిటది ?

రంగ : ఆస్తి విషయం.

రమా: ఎవ్వరిపేరనూ వ్రాయించను.

రంగ : చిక్కుల్లో పడే కాలంవచ్చింది. మన రహస్యం రచ్చకెక్కేటట్లుంది. ఆలోచించవద్దు. ఆస్తి నాపరం చెయ్యి. నునమీద ఉండే మచ్చను మాపటానికి ప్రయత్నం చేస్తాను. వ్యతిరేకుల్నందర్నీ ఉద్యోగాల్లోంచి ఊడ బెరికిస్తాను.

రమా: ఎన్ని జరిగినా ఆస్తి మాత్రం మరొకళ్ళపేర వ్రాయను.

రంగ : నాపేరను ?

రమా: వ్రాయను.

రంగ : రమాదేవీ !

రమా: రంగయ్యా! హైతుగా వచ్చావ్. హితుడుగా మాట్లాడావ్, కల్మషాన్ని సృష్టించావ్. నా జీవితాన్ని నాశనం చేశావు. ఇంకా నీకు ఆస్తికూడా కావాలా ? ఆస్తి గురించేనా, ఈ అవక తవక పనులు చేయించింది? ఇందుకేనా జమిందారు అచ్యుతంగార్ని...

రంగ : (నోరుమూసి) మాటలు విడిచిపెట్టకు.

[ఖాసిం తీవ్రంగా వస్తాడు]

ఖాసిం: క్యాకర్తాహై తుమ్?

రంగ: ఏమీ లేదు ఫో!

ఖాసిం: కామోష్ (మీదకు వెళ్తాడు)

రమా: ఖాసిం!

ఖాసిం: మాఁ.

రమా: (ప్రేలు చూపుతూ) వెలుపలకు వెళ్ళు?

(ఖాసిం వెళ్తుంటాడు, రంగయ్య చూస్తుంటాడు)

(తెర పడుతుంది)

—•••—

పల్లెపడుచు

ఆరవ రంగం

[ఎదురుగా గుమ్మం. ప్రక్కగావీథి గుమ్మంపై 'ధర్మ సత్రం' అని బోర్డుంటుంది. లోపలినుంచి మాటలు వినిపిస్తూ వుంటాయి]

గోపి : బాబూ! ధర్మమండీ!

(లోపలనుంచి) పోరా వెధవా!

కాంత: మాటలు మిగుల్తా రెందుకు ?

(లోపలనుంచి) అడుక్కునే ముండకు అంతకోపమే ?

గోపి : జాగ్రత్తగా మాట్లాడండి ?

(లోపలనుంచి) ఆరి వెధవా! జాగ్రత్తంటావా!(కొడ్తూ) ఫోరా! ఫో! వెధవా! (బయటకు తోస్తాడు)

[విసురుగా చేతిలో కుండతో, గోపీ కాంతం గుమ్మం ఇవతల కొచ్చి పడతారు.]

కాంత: డబ్బులివ్వక పోయినా దెబ్బలిచ్చాడు.

గోపి : వాళ్ళకి అంతకన్నా యేం చేత కాదుగా.

కాంత: ఏంచేద్దాం గోపీ ?

గోపి : అక్కా! నువ్వు సిగ్గుపడకు. కడుపు కాలిపోతుంటే సిగ్గెందుకు ? అడుక్కుందాం రా అక్కా ?

[కాంతం బాధగా సిగ్గుపడుతున్నా...గోపీ, కాంతం చేయి పట్టుకొని అడుక్కోవడం ప్రారంభిస్తారు.]

పాట :

కాంతం, గోపి

చేయరా ధర్మం నాదా పసు యీ పిర్మం
లేదా వారి మీద జాసరాదా ఏదిసోదిలా ||చే||

[స్త్రీలందరిమీద నవ్వులు ...]

కిలకిల నవ్వుల పువ్వులు పేలా
మలమల మాడే ప్రేమలదీగా
సలసల మరిగే పిచ్చిదిమిదా
ములముల మెరిసే మెరుపేలా ||చే||

[మగల స్త్రీంలో మాటలు]

(లోపలనుంచి) చెబుతుంటే వినాక్కాదూ! దుక్క పిల్లల్లా అడుక్కోపోతే, కూలి చేసుకొని బ్రతకరాదూ?

కోప తాపములు మాకేలా ?
కానీ డబ్బే కోరితిమా
కూలీనాలీ లేదా మీకని
చాలీ చాలని మాటేలా ||చే||

[ఖాసిం చూస్తూ నిల్చాడు. ... ఖాసిం వాళ్ళను చూస్తూ ... మాడకుండా పోతాడు]

కలిగిన వారమె ఒకనాడు
కలగా పోయెను యీనాడు
ఒడలు బండ్లుగ బండ్లు ఒదవై
తెల్లవారును ఏనాటో—— ||చే||

[పాటయ్యేసరికి తిరిగి పళ్ళెంతో ఖాసిం వస్తాడు.]

గోపి : ఖాసిం !

[ఖాసిం దూరంగా తప్పుకుంటాడు]

కాంత: నీకూడా నీచంగా కనిపిస్తున్నామా ఖాసిం!

ఖాసిం: అరె! సూరయ్యాకే బేటా బేటీ హైక్యా?...మైం భూల్ గయా.

కాంత: మానాన్న ఎప్పుడు విడుదలౌతాడు ?

ఖాసిం: అభీతక్ దేఖానై ? హేసిందీ మూడూ మాసాల్కి ఖైద్. (వేళ్ళు లెక్కపెడుతూ) ఏక్ - దో - తీన్ - అరె! టైం అయ్యాపోయిందీ....

గోపి : విడిచి పెట్టారా ?

ఖాసిం: హాం మొక్క కైసామాలుం. హోల్కి రెండూ రోజుల్కి హిడ్చ్ పెట్టి హుండవాలా నైతో....ఈయాల్టికీ, రేపట్కీ హిడ్సీ పెడ్తా హుండవాలా. జైల్కి జానా నై ఆప్.

కాంత: అంటే ?...

ఖాసిం: తెల్గూ హేంక్వా రాకపోవడం హొచ్చిందీ సిక్కు వండీ, మీ నాన్న గార్కి సూడా లేదూ అండి.

కాంత: జైలు దగ్గరకు వెళ్ళాం.

గోపి : చూడనివ్వను పొమ్మన్నారు.

ఖాసిం: అరెబాబా! ...న్నికష్టాల్. (బాధగా) మీది నాది బిష్టల్కి సమా...ం. మీదీ కష్టాల్కి నాదీకొంతా హుంది. నన్ను మనస్సునిండా హేమి అనోక్కవద్దు.

కాంత: నువ్వేం చేయగలవు ఖాసిం!

గోపి : వాళ్ళనిక్కడ చేతులు పిసుక్కుంటూ వాళ్ళు చెప్పుకున్నా వినాలిగా....

ఖాసిం: దేఖో ! (పొట్లాం యిస్తూ) ఇది తినేదాన్కి సెలవు వచ్చింది. ఆప ఖావో ?

(గోపి పొట్లం అందుకుంటాడు)

కాంత: నీకున్న దయ మామయ్యగార్కి లేదు. మావాడి తల్లి లేదు. తండ్రికూడా పోగొట్టుకున్నాడు. ఇలా వాడికి ఒకనికే ప్రాణం ... ఆ తల్లిలేని పిల్లవాణ్ణి అనాథనుచేసి గడిపిస్తోంది. దీనికన్నా ఆస్తిపాస్తులున్నా చావడమే బాగుంటుంది. కాని నన్ను కళ్ళారా చూడాలని వచ్చి పోవాలని ఉంది. (ఏడుస్తుంది)

ఖాసిం: మాం ! మత్ రో ! కష్టాల్కి కష్టాల్ వస్తాయి. సుఖాన్కి రోజూ వస్తుంది. యేడ్చేదాన్కి ఫాయిదా లేదుతల్లీ. మచ్ శాంత్సే. హోల్తాము.

గోపి : ఎక్కడికి ?

ఖాసిం: ఈ దర్మాన్కి సత్తురువ్ సే కామ్ హై. అచ్ఛా. ఖావో !

(వెళ్తాడు)

గోపి : (క్రిందకూర్చొని) రా అక్కా ! తిందాం.

(కాంతంకూడా కూర్చొంటుంది. ఇద్దరూ పొట్లాన్ని విప్పుటకు ప్రయత్నం చేస్తుంటారు. గంగులు చేతిలో కర్ర, మాసిన గడ్డంతో నీరసంగా అటేదారి వస్తుంటాడు. గోపి చూస్తాడు)

గోపి : గంగులు లాగ ఉన్నాడేమిటి ?

కాంత: గంగులు కాదేమో !

గోపి : (లేచి) గంగులే.

కాంత: గంగులూ!

గంగు: ఎవరు ? (వెనక్కి తిరుగుతాడు)

కాంత: నేను ...కాంతాన్ని.

గంగు: (భయాశ్చర్యాలతో) కాంతమ్మగోరా....గోపీగోరా!....
బతికేవున్నారండే బాబూ !...

కాంత: చావకుండా బ్రతక్కుండా ఉన్నాం. నువ్వాలా గున్నావే.

గంగు: కావలసినంత గానుందండి. కామొందుగోరిని కైదుకి తీసుకెళ్ళినతర్వాత, ఇంటికెల్లాను. అప్పటికే దాన్ని సాపలో ఎట్టారు. మల్లీ మిమ్మల్ని చూడ్డానికి దారే లేకపోయింది. పొద్దుమల్లి పోయే టప్పటికి దాని పేనం పోయింది. అనాదన్నాయిపోయాను...

కాంత: కనికి చచ్చిపోయిందా ?

గంగు : (ఏడుస్తూ) అవును తల్లీ !

కాంత: ఏడవకు గంగులూ!

[గంగులు కూర్చోపోయి పడిపోతాడు]

గోపి : కాళ్ళలా పట్టేస్తున్నావే.

గంగు : (ఏడుపులో ఉద్రేకం) ఆ శీకాలం దగ్గిరకొచ్చి, ఈ ఎదవపని సేయించాడు. కట్టుకున్న పెళ్ళాంపోయి, కామందుగోరు కైదులోకెల్లి, మీజాడా జవాబు తెలక మంచం పట్టాను. లెగడంకూడా కట్టమైంది. సాటి

యజమానాయాలు సాయం చేస్తానని చెప్పాను. అందుకే....
వాళ్ళు పడిపోయారు. రంగడొచ్చి ఈ పని చేయిం
చాడు... వాళ్ళు తిరిగిపోయినట్లే ! లేకనూ చేసేం ?
నాయాల్ని కంటంపీక కోరికేసే వాళ్ళి. కూలి చేసుకో
టానికి శక్తిలేదు.... ఆరురోజులనుంచి తిండాని కేమీ
లేదు. పాపం సోలిపోయింది....

[గోపీ, కాంతం ఒకరినొకరు దీనంగా చూసుకుంటారు]

కాంత: (మాటకట్టి) ఇదిగో గంగులూ ! ఇదితిను ?

గంగు : (ఆప్యాయంగా పుచ్చుకుంటూ) నూరేళ్ళు బతుకు తల్లీ. ఆకలంటే అరదం కనుక్కొలేవాళ్ళు తెలుసుకుంటారు.... నీళ్ళు తాగొస్తాను. ఇక్కడే వుండండి.

గోపి : తొందరగా రా గంగులూ !

గంగు : సిత్తం.... (వెళ్తాడు)

కాంత: (వెళ్ళే గంగుల్ని చూస్తూ) అందరికీ ఏలాంటి సుస్థితి వచ్చిందో....

గోపి : ఆకలేస్తుందక్కా ! కొద్దిగానన్నా ఉంచలేదు?

కాంత: (కళ్ళనీళ్ళతో) ఏంచెయ్యను గోపీ! ఏలాంటి గంగులు ఎలా ఐపోయాడో.... సంవత్సరం తన ఆకలి కట్టుకొని, ఒకరోజున పదిబస్తాలు మనబాకీ కింద మానయ్య మొగాన్ని పడేశాడు. గంగులి కీమాత్రం సహాయమేం కాదు. కావాలంటే ప్రాణమిచ్చినా ఋణం మనం తీర్చుకోలేం.

గోపి : అబ్బా ! ప్రాణం నీరసంగా ఉంది. ఇంక నుంచో లేనక్కా !

కాంత: ఈలా కూర్చో...!

గోపి : అబ్బా ! (పడుకోబోయి) అక్కా ! ఇక సాయంత్రం కూడా అన్నం లేకపోతే బ్రతగ్గలమా ?

కాంత: (కన్నీళ్ళతో) భగవంతుడే ఉన్నాడు.

గోపి : (నిస్పృహతో) భగవంతుడు...ఏం భగవంతుడక్కా. ఉన్నాడనే నమ్మకం నాకు లేదు.

కాంత: తప్పు గోపీ !

[గోపీ పడుకోబోతాడు, గోపాలం సత్రం గుమ్మంలోంచి వస్తాడు]

గోపా: మీరేకదూ ? ఇంతకుముందు ఖాసింతో మాట్లాడింది ?

కాంత: అవును.

గోపి : ఏం ? ఏమన్నా తింటానికి తెస్తున్నాడా ?

గోపా: అతనలా వెళ్ళిపోయాడు. చంద్రంగారి క్కూడా ఫోన్ చేశాను. సమాధానం కూడా యిచ్చారు. అంతవరకు మీరు నా గదిలో ఉండండి !

కాంత: (సంతోషంతో) చంద్రంబావ వస్తాడా ?

ఖాసిం: అవును.

గోపి : రా అక్కా ! లోపలికి వెళ్దాం.

[గోపాలంతో బుద్ధిగా లోనికి పోతారు. గుమ్మం తెర తొలుగుతుంది. లోపల బల్ల, రెండు కుర్చీలు, ఒక డ్రాయరు ఉంటాయి. బల్లమీద రెండు టిఫిన్లు–రెండు కాఫీలు ఉంటాయి.........]

గోపి : (ఆశ్చర్యంగా చూసింది) అవిడ నుంచేనా అండీ ?

గోపా: ఆఁ. అలా కూర్చోండి ముచ్చటగా చెప్పుకోండీ !

కాంత: ఖాసిం యెంతో మంచివాడు.

[పక్కనుంచి ఆశ్చర్యంగా చూస్తుంటారు, గోపాలం
పక్కింటివాళ్ళని చూడగా.........]

గోపి : ఖాసింకి యెన్ని సలాంలైనా చెయ్యొచ్చు.

కాంత: పైకి కఠినంగా కనుపిస్తాడు.

గోపి : ఖాసిం మాటలు వింటే బలే నవ్వుగా వుంటుంది కాదూ.!

కాంత: మనల్ని యిబ్బందిపెట్టకుండా ఆ గొడవ
మామయ్యకు సాయం చేశాడు.

గోపి : అది మామయ్య చెయ్యమంటే చేశాడు లే-

గోపా: మీ నాన్న గారు జైల్లోనే వున్నారట కదూ ?

గోపి : ఔనండీ !

గోపా: మీ మావయ్యే కదూ ఖైదు చేయించింది ?

కాంత: ఆ గొడవెందుకులెండి !

గోపి : పాపం వారడుగుతుంటే చెప్పడంలో తప్పేమీ లేదు కాదూ-!
(ఇద్దరూ కాఫీ త్రాగుతారు) అసలు గొడవ చాలా
వుందిలెండి ! మా ఆస్తంతా రంగయ్య మామే స్వాహం
చేసుకున్నాడు. అసలు చంద్రంబావ మా అక్కయ్యని...

[కాంతం కోపంగా చూస్తూ రోషంగా నటిస్తుంది.]

గోపి : (నవ్వి) పెండ్లి చేసుకుందామని ఉద్దేశముందిలెండి.
అది రంగయ్య మామకు యిష్టం లేదు. పైగా రమా
దేవిగారికీ...

కాంత: నువ్వు మాట్లాడావంటే నోటికి తాళం ఉండదు !

గోపి : ఉన్నమాట చెప్పడానికి నోటికి తాళం యెందుకు ? రంగయ్య మావకూ...రమాదేవిగారికీ యేదో ఉంది లెండి. అసలు జమీందారుగారు చచ్చిపోటానికి కారణ మేంటో...

(గోపాలం ఏదో వ్రాస్తూంటాడు.)

గోపి : బాబోయ్ ! ఏదో రాసుకుంటున్నారు.

గోపా: (నవ్వి) భయమేమీ లేదు లే...

గోపి : మినపకుడుం చాలా బాగుందండీ ! కాఫీ యెక్కడ తెప్పించారు ?

గోపా: నన్ను జోల్తా కొట్టేంచకు. జమీందారుగార్ని చంపిం దెవరు ?

కాంత: నమస్కారమండి ! మా తమ్ముడికి ఏమీ తెలియదు.

గోపా: తెలిసినంతవరకే చెప్పాలి.

గోపి : చెప్పాలా ?

గోపా: చెప్పు ?

కాంత : గోపీ !

గోపి : జరిగిందానికి అబద్ధం చెప్పడం యెందుకు ! రంగయ్య మావా రమాదేవిగారో...

కాంత: ఊరుకో గోపీ ! (గోపాలంతో) నమస్కారమండి ! యెందుకండీ మమ్మల్ని పిలిచి ఈ విధంగా అడుగుతారు. మాకేం తెలియదు (గోపీ చెయ్యి పట్టుకొని) రా గోపీ ! వెళ్ళిపోదాం !

[[illegible] ....]

చంద్ర: ఏమైంది? ఫోన్ చేశావా?

గోపా: ప్రాణాలతో ఉండగానే చచ్చిపోయాను!

చంద్ర: ఎవరు?

గోపా: గోపి, కాలిపోయాను.

గోపా: అరె...! అప్పుచేయలేకపోయావా?

గోపా: ఎందుకు ప్రాణాలతో భయపడ్డాను.

చంద్ర: ఏమన్నా సాక్షీ లాగడానికి ప్రయత్నం చేశావా?

గోపా: అవును.

చంద్ర: పిల్లలకెలా తెలుస్తుంది?

గోపా: తెలుసు.

చంద్ర: చెప్పారా?

గోపా: కొంతవరకు.

చంద్ర: అయితే నీపని చాలావరకు పూర్తయిందనుకుంటాను.

గోపా: ఒక్కసంగతి మినహాగా.

చంద్ర: జమీందారు చావడం కదూ.

గోపా: అది తెలిసింది. ఎలా చంపబడ్డాడో మాత్రం వివరాలు తెలియడంలేదు.

చంద్ర: కొద్దిరోజుల్లో ఆసంగతికూడా తెలుసుకోగలవు.

గోపా: మీకెలా తెలుసు?

చంద్ర: నీసామర్థ్యాన్ని జట్టి. నీ పట్టుదలకు ప్రభుత్వం ఆశ్చర్య పడుతుంది? నాకు చాల సంతోషంగా వుంది. (షేక్ హేండ్ తీసుకుంటూ)

[గుమ్మంతెర యధాస్థానానికి వస్తుంది. గంగుల్ని, గోపీ- కాంతాన్ని వెతుక్కుంటూ వస్తాడు. ఆ వెనుక గడ్డంతో, సుష్కించిన శరీరంతో చేతికర్రతో ఆశగా చూస్తూ వస్తూంటాడు సూరయ్య]

సూర : (గంగుల్ని చూచి, గుర్తించి సంతోషించి) గంగులూ!

గంగు : (చేతులుచాచి) బాబూ ! కామొందుగోరూ !

సూర : (దగ్గరగా వస్తూ) గంగులూ !

[ఇద్దరూ కౌగలించు కుంటారు.]

గంగులూ! అంతా సుఖంగా ఉన్నారా? కాంతం, గోపీ యెలాఉన్నారు ? వాళ్ళ తిండికి ఇబ్బంది లేకుండా చూశావా ?

గంగు : (ఏడుస్తూ) బాబుగోరూ !

సూర : ఏం ! ఏడుస్తున్నావే ? బిడ్డల కేమీ అపాయం రా లేదుకదా ?

గంగు: లేదుండె.

సూర : మరెందు కేడుస్తున్నావ్ ?

గంగు: నాకర్మంవుండె. నాకనికి సచ్చిపోయిందుండె....

సూర : ఆఁ! నాగపే పట్టిందా నీకూడా ? మూలిగే నక్క మీాదే పడుతుంది తాటికాయ. ఏడిస్తే యేంలాభముంది. ఇంటికి వెళదాం నడు ?

గంగు : ఇల్లు ! ...

సూరి : ఏం ?...

గంగు: నాకేమీ [illegible] ఏమయిపోయారో ... మీకూ తెల్సులేదా.

సూరి : ఇల్లు లేదూ ?

గంగు: లేదు, కాలిపోయిందని [illegible] అనుకున్నాను.

సూరి : ఆఁ! అనుకుంటున్నారా ? నా బిడ్డలు అనుకుంటున్నారా ?

గంగు: అప్పుడప్పుడు. నా ఇంటికి [illegible] అయినా ... ఇంటిముందుగా ఇక్కడే ఉండాలుండేవారు మీ బిడ్డలు...

సూరి : ఇక్కడే... ఈ రోడ్డుమీదా ?...

గంగు : ఇక్కడే అడుక్కుంటున్నారండి.

సూరి : ఎలా అడుక్కుంటున్నారు ? నా బిడ్డలు ఎలా అడుక్కుంటున్నారు? "కాసీ ధర్మం చెయ్యండి బాబూ! కడుపు కాలిపోతుంది బాబూ! మా నాన్న చచ్చిపోయాడు బాబూ!" అని అడుక్కుంటున్నారా ? (పడిపోతాడు)

గంగు : పడిపోయారా బాబుగోరూ! (సూరయ్యను పట్టుకొని లేవతీస్తాడు) బాబుగోరూ !

సూరి : అయ్యో! ఎలాంటి సంసారం ఎలాంటి స్థితికి వచ్చింది. గంగులూ! నా బిడ్డల్ని అన్యాయం చేశాను. అనాథల్ని చేశాను. ఎంత ద్రోహాలో... నేను రాను గంగులూ! నా బిడ్డలకు నా మొహం చూపించ లేను గంగులూ!

గంగు : మిూరగుపించకపోతే పిల్లలు చచ్చిపోతారుండె. రంగయ్యే చేశాడండె యింతపనీని.

సూర : రంగయ్యా! రంగయ్యా! నీదాహం తీరిందా రంగయ్యా!

[చంద్రం లోపల్నుంచి వస్తాడు]

చంద్ర: మావయ్యా!

సూర : (వెర్రిగా చూస్తూ) ఎవరూ?

గంగు : చంద్రం గోరుండె...

సూర : ఎందుకు బాబూ! ఎందుకు? నాపిల్లలకు మిూ కుటుంబం చేసిన సహాయానికి ఇదిగో దండం. ఇక మా గురించి, పలకరింపులూ, కులకరింపులూ ఎవ్వరికీ వద్దు.

చంద్ర: గంగులూ! ఇంటికి తీసుకువెళ్ళు?

సూర : నేనిక్కడుంటే నీకు సిగ్గుగా ఉందికదూ. నేను పిచ్చివాడిలా కనిపిస్తే నీకు చిన్నతనంగా ఉందికదూ! కాని నా పిల్లలు అడుక్కుతింటుంటే ఆనందంగా చూశావు. తిండిలేక మాడిపోతుంటే నీకేం పట్టనట్లు నిర్లక్ష్యంగా చూశావ్. ఇల్లూ వాకిలీ లేకుండా, తల్లీ తండ్రీ లేకుండా అనాధులై అల్లల్లాడి పోతుంటే...

గంగు : ఎందుకు లెండె...

చంద్ర: ఉద్యోగ గొడవల్లో ఉండటంవల్ల విషయాలు నాకు తెలీలేదు. గోపీని కాంతాన్ని నేను తీసుకువస్తాను. ఇంటికినడు? (వెళ్తాడు)

సూర : ఆగు.

[చంద్రం ఆగుతాడు]

సూర : [illegible] సూరయ్యా ?

చంద్ర: [illegible] నా కేమిటి [illegible] ?

సూర : [illegible] కనిపిస్తాను ! [illegible].

చంద్ర: నేను వినను.

సూర : వినుర్రా. ఎంత [illegible]... చంద్రానికి ఎంతొత్తె.

చంద్ర: (విరాగంగా) [illegible]!

సూర : [illegible] ఆ సిరుల [illegible] మనస్సు నువ్వెందుకు [illegible] ?

చంద్ర: నిదానించి మాట్లాడుతున్నావా; మావయ్యా!

సూర : (వికటంగా) నిదానించడం నీ బాబుకి బాగా తెలుసు. అందుకే ఆడదాని సౌన్దర్యాన్ని, నిన్ను అందలాన్నెక్కించాను. ఉద్యోగం యిప్పించాను.

[చంద్రం వినలేక వెళ్ళిపోతాడు]

సూర : (నవ్వి) వెళ్ళిపోతున్నాడు నాయుడు. యేమీ చెయ్యలేక వెళ్ళిపోతున్నాడు.

గంగు : పోనిద్దురూ యెందుకండె. కొంపకు చేరుకుందాం పదండె.

సూర : (పిచ్చిగా) కొంప! కొంపెక్కడుందిరా అమ్మాయకుడా! రంగయ్య లాక్కుపోయాడుగా !

గంగు : పడిపోయిన మా కొంపుంది కదండె...

సూర : పడిపోయిన కొంపల్లో మనలాంటి వారు చేరితే పూర్తిగా పడిపోతాయిరా! బాగున్న వాళ్లు పందిరి వేసినా బంగారం అయిపోతుంది...

గంగు : బాగా సెప్పారుండె.

సూర : చెప్పడంలో బాగెందుకురా? బాగుపడితే ఈ బాధే లేదు. రంగయ్య బాగుపడ్డాడు. కారణం? (నవ్వి పైకి చూచి) ఒరేయ్! అదిగో అటుచూడు!... గద్ద... గద్ద కాళ్ళలో పాము...పామునోట్లో యేముందీ!... కప్ప...కప్పకడుపులో... చిన్న చేప...చేపను కోస్తే...

గంగు : ఏమోనుండె...

సూర : దాహముంటుంది. ఆ దాహం గాలైపోయి గాలివాన పుట్టి లోకాన్ని కదలించి లోభులకు లోటుతీసుకొస్తుంది.

గంగు : మీామతి పోగొట్టుకుంటున్నారుండె.

సూర : నా పిల్లలు కనుపించేవరకూ నాకు మతిలేదు. మతి లేనంతవరకూ నాకు గతిలేదు... రంగయ్యా! ఎంతపని చేశావ్? నీ ప్రాణంమీద ఆశవుందా? అలాచూస్తావేం? నా పిల్లల్ని యేంచేశావ్?

[గంగుల్ని కదిపి అడుగుతాడు]

నువ్వా...అబ్బా! ...(బిగ్గరగా) గోపీ! కాంతం! గోపీ! కాంతం! (పడిపోతాడు)

గంగు : బాబుగోరూ! బాబుగోరూ! (లేవదీయబోతుంటాడు)

[తెరపడుతుంది]

[illegible]

[illegible]

[[illegible]]

[illegible] —[[illegible]] :

ఒలిగినవారెవొ ఒరినాడు
ఒలగా వో మెసు యూనాడూ
ఒడియు బంధ్లిగా బంధ్లు ఒడత్తై
తెల్లవాయను ఏనాడో——॥నేయు॥

[ఖాసిం ప్రవేశించి]

ఖాసిం: అల్లా! యేమి ఖర్మామండీ!

రమా: ఎవళ్లు వాళ్ళు ?

ఖాసిం: సూరయ్యగార్కి పిల్లలూహాండి.

రమా: సూరయ్య పిల్లలా ?

ఖాసిం: జీ !...మ్మా !

రమా: అదుక్కు తింటున్నారేం ?

ఖాసిం: సెప్పేదాన్కి యేమీాఉంది. అ గాదల్కి చేసి ఇక్సి పెట్టారూ అమ్మా!

రమా: ఎవరు ?

ఖాసిం: కోపాన్కి లిసిపించకపోతే నాదీ సమాధానం మీాదీఅని సెబుతుంది. అరె ! సూరియ్యాకే జైల్కి పంపించార్.

జానేదో. పిల్లల్కీ యేంజేశారూ అండీ? ఇంట్లోనుంచీ బయట్కీ కొట్టార్ రంగయ్యాగార్ !

రమా: (ఆలోచనతో) ఆ పిల్లల్నిద్దర్నీ యిలా తీసుకువస్తావా?

ఖాసిం: హెందుక్కవండి ?

రమా: తీసుకురా చెబుతాను.

ఖాసిం: కడుపుకోసం వచ్చి మీారూసెప్పిన బాడ్కాపనీ అంతా చేశానువమ్మా! ఇంకా నాది అలాంటి పనులు సేయదు. తిండి లేకపోతే మాడీసస్తాం.

రమా: ఇప్పుడు నిన్ను యేం పాడుపని చేయమన్నాను?

ఖాసిం: పిల్లల్ హిప్పుడు హెందుక్కవండి. ఇంట్లోపెట్టి సావకొట్టే దాన్కీ కాకపోతే...

రమా: (బాధగా) ఖాసిం! అంత నీచురాలి ననుకొంటున్నావా? ఆ పిల్లల్నిద్దరినీ ఇలా తీసుకురా? నేను చేసిన యీ ఘోరానికి ప్రతిఫలంగా వాళ్ళ ఋణాన్ని నేను తీర్చుకుంటాను.

ఖాసిం: హెవ్వామనసు యేదో హనుకుంటుందివండీ!

రమా: పెళ్ళి వాళ్ళను తీసుకురా!

ఖాసిం: నేను హెల్తే పారిపోతారూఅండీ? మనయిల్లూహంటే ఆళ్ళకీ రాక్షసీ అంతాభయం.

లోపల సూరి: (పిచ్చినవ్వు నవ్వుతూ, తలబాదుకుంటూ) నా బిడ్డ లెక్కడున్నారు? ఏంచేశావ్? ఎక్కడ దాచావ్?

ఆ నాన్న! ఇన్నాళ్ళుగా నేనుకొని అలా నన్నెప్పనేరా!
చెప్పు? చెప్పరా? చెప్పు? గంగులూ!

రమా: (ఆందోళనగా చూస్తూ) ఖాసిం! నాగయ్యలాగ ఉన్నావేమిటి?

ఖాసిం: నాగయ్యగారింట్లో సంబంధం చేస్తున్నారండి! నాగయ్య వచ్చి నోట్ల - పెళ్ళికోసం నిశ్చితార్థం చేసుకున్నాడండి.

రమా: నిన్న ఖాసిం గోపాలుని వచ్చాడేమో!... నేను ఆ ముఖాన్ని చూడలేను. తొందరగా వెళ్ళు?

[ఖాసిం వెళ్తాడు. రమా గదిలో సొమ్మసిల్లి కూలబడిపోతుంది]

(నేపథ్యంలో పాట)

మోసపోతివే మగువా
దాసులునమ్మి మోసపోతివే....
పాలుత్రాగిన పాము నీపై
పడగవిప్పి బుసకొట్టే
దాని జీవనము భగ్నపడెనే
దారిజాడగ వికటామెనే ॥ మో ॥

(ఖాసిం వచ్చి గాబరాగా చూసి)

ఖాసిం: అరె!...రోత్తాప్పైం.... మాం. ఏంట్రాం జరిగింది?

రమా: (కన్నీరుతో) యేమీలేదు.

ఖాసిం: అదేట్రాంవండీ! కారణం లేకుండా కళ్ళు పొంగిబడి నీళ్ళు పొంగుకొని వస్తాయి అండి?

రమా: నిజం ఖాసిం! ఎందుకో నా హృదయం బాధపడు తోంది. ఎవరో పిడికిలితో నా హృదయాన్ని పిండు

తున్నట్లుంది. ఏమీ ప్రశాంతత లేదు. ఏదో ఆవేదన అంతరాన ఎప్పుడూ వ్యధపెడుతూ వుంటుంది. ఒక్కొక్కసారి ప్రాణాన్నికూడా పోగొట్టుకుందామనే బుద్ధి పుడుతూ ఉంటుంది.

ఖాసిం: హూఁ! సైతాన్కీ వాలా పట్టిందీ హోమ్మా?

రమా: అవును సైతాను పట్టింది.

ఖాసిం: (భయంగా) బాప్ రే!....

రమా: ఆ సైతాను అందరికీ కనుపించే సైతానే.

ఖాసిం: ఐసా బోలో?

రమా: ఆస్తికోసం, ధనాపేక్షకోసం, ఆదిలో నాపై అనురాగాన్ని చిలకరించి, నాచేత ఘోరకృత్యాలు చేయించి, అమాయకులకు మనసు విరచడానికి మందు పెట్టించి, మతిపోగొట్టించి, మనిషిలా సంచరించే రంగయ్యే నన్ను పట్టుకున్న సైతాను.

ఖాసిం: (ఆశ్చర్యంగా) రంగయ్యా!...

రమా: నేను చేసిన ఘోరకృత్యాలూ, నా పేరుపెట్టి చేసిన దుర్మార్గాలూ, బ్రతికుండగానే అంతర్గతంగా నరకాన్ననుభవింపజేస్తున్నాయి. గుండెకోతకోస్తున్నాయి. మనస్సు భయకంపితమౌతోంది. నేను జీవించను ఖాసిం!

[సోఫామీద బోర్లపడుతుంది]

ఖాసిం: తప్పేవమ్మా!...దేఖో ఏమ్మా! కామేశంగార్కి మందూ పెట్టీనార్?

రమా: నవమాసాలూ మోసి కన్న నా కొడుకును నిర్దాక్షిణ్యంగా
వదిలేసి, ఖాసిం యిప్పుడు దానికి కారణం. అది
కూడా రంగయ్యే చేయించాడు.

ఖాసిం: జమీందార్గారి సంగతి చెప్పనేలేదు రమా?

రమా: నేను జమీందారుగారిని యవ్వనంలో వున్న నన్ను
పెళ్లిచేసుకున్నారు. ఎందుకు చేసుకున్నారో పెళ్ళి
యిక నాకు చాలానే ముసలివాళ్ళయారు. శారీరకంగా
ఏమీ సుఖపెట్టలేరు. కాని విశ్వసించాను. నాపట్ల
ఏ విధమైన అనుమానం లేదు... జమీందారుగారి అంత
రంగికుల్లో రంగయ్య ఒకడు. నా మానసిక దౌర్బ
ల్యాన్ని పసికట్టి నా ప్రణయానికి దోహదమిచ్చాడు.
రంగయ్యతో సుఖం పొందటం ఆటంకంగా వుండటంవల్ల
రంగయ్య ఆలోచనతో అతను యిచ్చిన మందును
పాలల్లో కలిపి జమీందారుకు యిచ్చాను. హార్టెటాక్
వల్ల చచ్చిపోయాడని పుకారు పుట్టించాను.

ఖాసిం: ఐసా బోలో?

రమా: ఏమిటి? ఇవన్నీ అడుగుతున్నావు, ఎవరు నువ్వు?

ఖాసిం: గాబరా మత్ కరో, మేరా నాంహై ఖాసిం.

రమా: (కంగారుగా) ఖాసిం! నన్నేమీ ప్రశ్నించకు. నాకు
వెనకా ముందూ యెవ్వరూ లేరు. నిన్ను నా కొడుకుగా
చూడక దగ్గర బంధువంతిగా చనువిచ్చాను. అందుకే
అన్ని విషయాలూ ఏదో ఆవేశంలో చెప్పేశాను.
ఎక్కడా వెల్లడిచేయకు. రంగయ్య నన్ను ప్రేమిస్తానని

భయంగా ఉంది. ...న్నీ వేసెయ్యి?

ఖాసిం: రంగయ్యా హేస్టిగా చేస్తాడూవండి!

రమా: ఆస్తంతా తనపేర వేయాలట. లేకపోతే నన్నంతం చేస్తాడట. దుర్మార్గుడు!

ఖాసిం: అరె!...కామేశాన్కి ఆస్తిహైంకో మీకు వాడ్కీ-పేరా వేస్తే, ఫాయిదా క్యా?

రమా: ఆస్తి కామేశంపేర లేదు. జమీందారుగారు నన్ను విశ్వసించారు. నాకు సర్వస్వాన్ని ధారపోశారు. ఆస్తి కూడా నాపేర నే వ్రాశారు. అల్లాంటివార్ని-(ఏడుస్తుంది)

[కామేశం వస్తాడు]

కామే: (నవ్వుతూ) అమ్మా! ఏడ్చినా లాభంలేదు. నా రెండు లక్షలూ ఇవ్వకపోతే ఈ రైఫిల్ ప్రజంటు చేస్తాను. కాదుకాదు పేలుస్తాను.

రమా: (భయంగా) ఆఁ...కామేశం!

కామే: ఇప్పుడు కాదులే. రెండు లక్షలకీ రెండుగంటల టైమిచ్చాను.

రమా: కామేశం! రెండులక్షలూ, ఇస్తే యెందుకూ గాకుండా చేస్తావు.

కామే: అసలు డబ్బు యెందుకూ గాకుండా చేయడానికే కదమ్మా! అమ్మా! ఆస్తంతా నా చేతిలోవుంటే, అరగంటలో ఆరు సినిమాలుతీసి ఆరులక్షల అరపై

[illegible] [illegible] (మాధురింగారి) [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. ఆలోచించుకో! [illegible] [illegible] [illegible] లోపల నన్ను [illegible], నేను [illegible]. (వెళ్తాడు)

రమా: ఖాసిం! ఎవర్రా. [illegible] [illegible]? ఎక్కడ [illegible] ఎక్కడికో [illegible] చెప్పా. లేదా వచ్చి పోయిందని [illegible]. [illegible]?

[ఖాసిం వస్తాడు]

రమా: (భయంగా) ఆc. [illegible] వస్తున్నావ్?

[ఖాసిం [illegible] వస్తాడు]

రమా: ఖాసిం!

[ఖాసిం ఎక్కువగా నవ్వుతూ గడ్డం, మీసం తీసివేస్తాడు. రమాదేవి ముఖానికి చేతులు పెట్టుకొని కెవ్వుమని అరుస్తుంది.]

గోపా: భయం లేదు.

రమా: ఎవరు నువ్వు?

గోపా: ఎలా కనిపిస్తున్నాను?

రమా: అలా మారిపోయావేమిటి?

గోపా: మారవలసి వచ్చింది.

రమా: వేషం వేసుకొని నన్ను మోసం చేస్తావా?

గోపా: విషానికి విషం విరుగుడు. మోసగాళ్ళను మోసమే పనిచేస్తుంది.

రమా: నీ పేరు?

గోపా: గోపాలం. రంగయ్యా మీరూ కలిసి, జమీందారుకి మందుపెట్టి చంపి, దహనసంస్కారం తర్వాత ఈ రహస్యం జమీందారు హతుడయ్యాక స్టేషన్కు చేరింది. ఆరోజు నుంచి ప్రభుత్వం తీవ్రకృషి చేస్తోంది. నేను పోలీసు హెడ్గా ఉంటూ ఈ కార్యాన్ని సాధించగలనని గవర్నమెంటుకు హామీయిచ్చి మారువేషంలో మీ యింట్లో ప్రవేశించాను. విషయాలు తెలుసుకున్నాను. వెంటనే నిన్ను అరెస్టు చేయిస్తాను. (వెళ్ళబోతాడు)

రమా: ఆగు.

గోపా: (ఆగి) ఎందుకు ?

రమా: దీనివల్ల ఫలితం ?

గోపా: మోసగాళ్ళ పతనం.

రమా: నీ కేముంది ?

గోపా: ఏం కావాలి ?

రమా: అంతేనా !

గోపా: ఇంకా పెద్ద ఉద్యోగంలోకి పోవచ్చు.

రమా: అందువల్ల ధనాదాయం ఎక్కువౌతుంది. ఎంత చేసినా గొర్రెకు బెత్తెడుతోకేగా...పిచ్చివాడా ! రా! వచ్చై వేలు నీచేతిలో పెడతాను. ఉద్యోగం ఊడదు. రహస్యం పైకి తెలవదు. నీ భార్యాబిడ్డలు సుఖంగా బ్రతుకుతారు. ఏమంటావ్ ?

గోపా: నోరు ముయ్యమంటాను. డబ్బున్నవాళ్ళు లంచాలకు ఆశపెట్టి, ప్రభుత్వాన్ని అనుమానింప జేస్తున్నారు

ప్రజల్లో. నేను శాసనకర్తను. నిజాయితీగల గోపాలం. నాకు లంచమిస్తావా?...

రమా: ఏం? లంచం తీసుకునేవాళ్ళు లేరా?

గోపా: ఉన్నారు... కానీ పనిచెయ్యక్కర్లేకి కొన్ని మామూలుగాను కాని కార్యాన్ని సూచించాలా చేశాను, కనుక కాక్కొకటి ఎంగిలి కూడుతినే వెంగళప్పలు కూడా అలాగే ఉన్నారు. కాని అందరూ అలా ఉన్నారనుకోవద్దు. ఇకమీదట ఇల్లువిడిచి వెలుపలకు వెళ్ళడానికి సిద్ధపడను. (బయటకు వెళ్తాడు)

[రమాదేవి కంగారుగా బట్టలు సర్దుతూ వుంటుంది; రంగయ్య ప్రవేశం]

రంగ: ఏమిటీ హడావుడి?

[రమాదేవి నిశ్శబ్దము]

రంగ: ఎక్కడికీ ప్రయాణం?

రమా: (చూడకుండానే) స్వర్గలోకానికి.

రంగ: (చిన్న నవ్వునవ్వి) స్వర్గానికి వెళ్ళినా విడిచిపెట్టడుగా ఈ రంగయ్య.

రమా: నీవు నరకంలో విడిచిపెట్టినా స్వర్గంలా భావిస్తాను. నీతో స్వర్గానికి వెళ్ళినా నరకయాతన అనుభవిస్తాను.

రంగ: ఏమిటి? ఈవేళ పరలోక ప్రస్తావన వస్తోంది?

రమా: ప్రయాణానికి ప్రాతిపదిక కనుక్కుంటున్నాను.

రంగ: (కోపంగా) ఎవరికి?

రమా: నీకు—

రంగ: మతిపోయి మాట్లాడుతున్నావు.

రమా: గతులు మారాయి. మతులు చెదరకుండా యెలా ఉంటాయి ?

రంగ: రమా చెప్పి !

రమా: నడిమంత్రపు సిరి మనిషిని వానరుణ్ణిగా చేస్తుందంటే నేను క్రితం నమ్మలేకపోయాను. నీవు నిజమని నిరూపించావ్.

రంగ: ఏమిటి ? ఈ వేళ వేదాంతం మాట్లాడుతున్నావ్.

రమా: వేదాంతంకాదు. ఇది మన ఉపసంతం, లేదా నా జీవితాంతం. ఖాసిం ఖాసింకాదు. అతడు సి. ఐ. డి. — మాస రహస్యాన్ని తెలుసుకోవడానికి నౌకరుగా జేరిన పోలీసు ఉద్యోగి.

రంగ: (ఆశ్చర్యంగా) ఎవరు చెప్పారు ?

రమా: అతని వేషం వెల్లడి కావటమే చెప్పింది. రంగయ్యా ! నీ స్వార్థంకోసం నా జీవితాన్ని నాశనం చేశావు. నీ దాహం తీరిందిగా. ఇక దయచెయ్యి !

రంగ: (వికటంగానవ్వి) శుద్ధ కంగాళు జంతువ్వి.

రమా: మానవత్వం మంట కలిసినప్పుడు జంతువులే మనకు ఆదర్శమౌతాయి ! నీతో నాకు మాట్లాడగల అవకాశం లేదు. నువ్వు అవతలకు వెళ్తావా వెళ్ళు, లేదా నేను వెళ్ళేదారికి నువ్వు అడ్డురాకు. (పెరట్లోకి వెళ్ళబోతుంది)

రంగ : (ఆస్తగించి) ఏవీ జరగనివానికి సిద్ధపడను.

రమా: నువ్వు ఆనవాలుని అభినయించలేవు.

రంగ : ఆ మాట అనటానికి నీకు ఏ అధికారం లేదు.

రమా: రంగయ్యా!

రంగ : రమా! ఖాసిం సి. ఐ. డి. కాని...ఎస్. ఐ. చంద్రం—
నా కొడుకని నేనూరుకుంటే నువ్వెప్పుడో విన్నావా.

రమా: చంద్రానిది నీలాంటి చౌకబుద్ధి కాదు. నీసంగతి నువ్వు
కూడా మరిచిపోతావు.

రంగ : అయితే రమాదేవి పంతంగా నా కంటకంగా.

రమా: అవి వెనుకటి రోజులు.

రంగ : ఇప్పుడు?

రమా: నిన్ను స్వామిద్రోహిగా—చోరుడుగా గుర్తించాను.

రంగ : హంతకురాలిగా నిన్ను నిర్ధారణచేస్తే?

రమా: ఆధారం నీవేనని వాదిస్తాను.

రంగ : ఎక్కడ?

రమా: కోర్టులో.

రంగ : ఆ మాత్రం దానికే ప్రయాణం పొందుదు?

రమా: నిన్ను అంతం చేయటానికి కష్టం లేక.

రంగ : ఓ...సానుభూతి ఉందన్నమాట.

రమా: ఆఁ. అనుభూతి పరిపూర్తిగా పొందేసరికి అపవాదని
బ్రతుకంతేగా—

రంగ: గర్వం నశించినా కూడా గంభీరత పోదుకోయ్?
రమా: ఇప్పుడు నువ్వెందుకొచ్చావ్?
రంగ: ఒకప్పుడు ఒకందుకొచ్చాను; ఇప్పుడు మరొకందుకొచ్చాను.
రమా: ఏమిటది?
రంగ: (క్రైజారుతీసి) ఇది!
రమా: ఆఁ!...
రంగ: (రెండో చేత్తో కాగితంతీసి) కంగారులేదు. ఇది కాగితం, ఇది క్రైజారు. కావలసింది కాగితంమీద పని. కాదంటే క్రైజారుతో పని. ఏం చెబుతావ్?
రమా: ఏం చేయను?
రంగ: కాగితంమీద సంతకం చేయాలి.
రమా: ఎందుకు?
రంగ: నీ ఆస్తి నాపరం కావాలి.
రమా: రంగయ్యా! (వెనక్కు వెళ్తుంది)
రంగ: నోర్మూయ్? కాలు కదిపేవా నీ రక్తం నీ కళ్ళతో చూస్తావ్. ముందు కలం తీయ్?
రమా: (వెర్రిగా) నేను తీయను.
రంగ: రమా!...
రమా: నేను సంతకం చేయను.
రంగ: (మీదకు వెళ్తూ) రమా!!

రమా: నన్ను చంపినారు రే.....

రంగ: రమా!

[అని నీరసించి పడ్తుంది. రమా తన నొప్పిలో పడిపోతుంది. రంగయ్య కత్తితో పొడిచివేయబోతాడు, వెంటనే కామేశం పిస్టల్‌తో వస్తాడు]

కామే: (గురిచూపి) హేండ్సప్!

[రంగయ్య [illegible]]

కామే: మా అమ్మను చంపుతావా?

రంగ: లే... లే... లేదు.

కామే: లేదంటావేమిటి? కళ్ళారా చూస్తుంటే...నాకు రెండు లక్షలూ ఇచ్చేవరకు ఆగు. ఆ తర్వాత చంపుదాం. (పిస్టల్ దించి) అమ్మా! అరగంట టైము అయిపోయింది. నా రెండు లక్షలూ...ఊఁ...

రంగ: (కామేశం వెనకపాటుగా వచ్చి చెయ్యి పట్టుకొని) పిస్టల్ విడిచిపెట్టు.

కామే: నేను విడువను.

తెరలో సూర: ఎక్కడదాచారు?

రంగ: విడిచిపెట్టు!

కామే: విడవను.

తెరలో సూరం: ఏంచేశారు! నా బిడ్డ ఎక్కడున్నాది?

[రంగయ్య, కామేశం పెనుగులాటలో పిస్టల్ పేలి రమా దేవికి తగుల్తుంది. రమా దేవి కెవ్వున అరచి పడిపోతుంది. కామేశం పారిపోతాడు. సూరయ్య లోపలకు వస్తాడు]

సూర: ఎవరు కాల్చారు? ఎవరు చంపారు? రమాదేవి గారా!...రమాదేవిగార్నే చంపావా? పాలుత్రాగిన రొమ్మునే గుద్దావా!

రంగ: కామేశం లేడు...వాడే...

సూర: కారణం?

రంగ: ఏముంది, డబ్బుకోసం. పిచ్చివాడుకదూ?

సూర: కామేశం పిచ్చివాడే...కాని నేను పూర్తిగా పిచ్చివాణ్ణి ఇంకా కాలేదు. నువ్వు దుర్మార్గుడవు. అతనిలో దుర్మార్గత్వం లేదు. అతను నీలాగ మనుష్యులను బాధపెట్టలేదు. తండ్రిసీ బిడ్డల్నీ వేరుచేసి తగుదునమ్మా అని తిరగలేదు. నమ్మించి నీలాగ నాశనం చేయలేదు. ఎప్పటికయ్యా నీకు జ్ఞానం వచ్చేది?

రంగ: వచ్చింది...నువ్వు చెప్పినమాట నచ్చింది. బావా! ఈమెను నేనే చంపాను. చాలా దుర్మార్గాలు చేశాను. ఇలాంటి నీచమైన జీవితాన్ని నాశనం చేసుకుంటేనే గాని నాకు తృప్తిలేదు. ఇదిగో నాశనం చేసుకుంటా చూడు? (పిస్టల్ తనవైపు గురిచూపుకొని, తటాలున సూరయ్యవైపుతిప్పి వికటంగా నవ్వి) అమాయకుడా! చావంటే సులభంగా లేదు. మనిషి తనకుతాను సాధారణంగా చావలేడు. అందుచేత నిన్నే నేను చంపుతాను. ఒకళ్ళనే చంపడంలో నాకు తృప్తిలేదు. చావుకువచ్చే ప్రతిఫలం ఒక్కటే...ఎంత మందిని చంపినా ఒక్కటే శిక్ష.

[పిల్లవాడోసారిగా తోసేసాడు. గంగులు వచ్చి పెట్టెకి కర్రతో గొడుతున్నాడు. పిల్లలు క్రింద పడుతుంది. సూరెమ్మ పిల్లలు పట్టుకుంటాడు.]

సూర: మంచిని సంపాలని మూర్ఖత్వం ఎంత ప్రయత్నిస్తూ చేస్తేనే చంపగలుగుతోంది. నువ్వు చేసిన ప్రయత్నాలే నేను చేస్తానని చూస్తున్నావా? అమ్మగో...

[చంద్రం వస్తాడు]

చంద్ర: విడిచిపెట్టావా?

సూర: ఆఁ!...

రంగ: సమయానికి వచ్చావు. లేకపోతే నన్నుకూడా చంపే వాడు.

గంగు: ఏంటి పేల్తున్నావ్ నాయాల్ది. కర్రతీసుకొని సంపేత్తాను.

చంద్ర: ఏయ్ గంగులూ!

గంగు: ఇదే మన్నాయముండె. మా బాబుగోరు పిల్లలకోసం వచ్చారు. అంతేగాని...

చంద్ర: నిన్నడగ లేదు.

రంగ: కుక్కకన్నా యెక్కువ విశ్వాసం వెధవకి.

గంగు: ఆ కుక్కకున్న బుద్ధికూడా లేదు నీకు.

సూర: గంగులూ! నువ్వూరుకో. ఏంబాబూ చంద్రం! నీ పనేదో నువ్వు కానియ్?

గంగు: బాబుగారూ!

చంద్ర: నువ్వు చంపినమాట నిజమా?

సూర: కాదంటే ఒప్పుకుంటావా ?

రంగ : ఒప్పుకుంటేమాత్రం గవర్నమెంటు ఊరుకుంటుందా !

చంద్ర: ఊరుకోదు. (వ్యంగ్యం గా) హంతకుడెవడో తెలుసు
కుంటుంది. వాడి అంతు తేల్చుకుంటుంది.

[నెమ్మదిగా కాగితం తీస్తాడు]

రంగ : అదీ...

చంద్ర: అదే...ఇదేమిటి నాన్నా ?

రంగ : (కంగారుగా) కా...కా...కాగితం.

చంద్ర: సూరయ్యమావాఁ ! గంగులూ నువ్వూ మా పోలీసు
కస్టడీలో ఉండండి. మా నాన్న చేసిన యీ గొప్ప
కార్యానికి మీరు సాక్షులుగా ఉండాలి. అందుకేలే.

గంగు: గరికితిన్న గాడిద సత్తాదిగాని గరిక్కేఁ...

సూర: రంగయ్యబావా ! చావుని తప్పించుకునే తెలివితేటలు
మానవులు కనిపెట్టలేకపోయారు. నువ్వింకా ప్రయ
త్నంచెయ్యి. (గంగులు, సూరయ్య వెళ్తారు)

[రంగయ్య రెండడుగులువేసి వెళ్ళబోతాడు]

చంద్ర: ఆగండి.

రంగ : తలుపువేసి వస్తాను. స్థాయిగా మాట్లాడుకుందాం.

చంద్ర: వెళ్ళడానికి వీల్లేదు.

రంగ : కారణం కావాలిగా...

చంద్ర: కారణానికి రహస్యం ఎందుకు ?

రంగ : రహస్యానికి కారణం ఉందిగాబట్టి.

చంద్ర: ఈమెను పిస్టల్‌తో కాల్చింది మీరేనా?

రంగ: కామేశం అని చెప్పానుగా.

చంద్ర: నూరయ్యని ముందు చెప్పావుగా.

రంగ: ఊరికే నిన్ను భయపెట్టడానికలా అన్నాను.

చంద్ర: కామేశానికి పిచ్చెక్కించింది మీరేనా?

రంగ: కాదు.

చంద్ర: జమీందార్ని విషం పెట్టి చంపించింది మీరేనా?

రంగ: శుద్ధ అబద్ధం.

చంద్ర: అంత్యకాలంలో అబద్ధం అనవసరం.

రంగ: ఎవరికి?

చంద్ర: మీకు. నేను కొడుకునుగాను, మీరు నాకు తండ్రీ కారు. బంధుత్వం ఆవలపెట్టి భయాన్నికూడా విస్మరించి సత్యానికి జయం కలిగేట్టుగా సహకరించండి. లేదా అబద్ధమనే మరొక నేరం మీ పాపనేరాన్ని ఋజువు పరుస్తుంది. ఆలోచించక వెంటనే చెప్పండి.

రంగ: నువ్వు నావాడివనే ముందుగా చెప్పడానికి ప్రయత్నించాను. కాదని చెప్పావు. ఇప్పుడు నాకెక్కడా అవకాశం లేదని చెప్పుతున్నాను. అవసరంవస్తే, ఈ కేసులో నేరస్థుణ్ణి కానని నిరూపణకూడా చేస్తాను. సుతులను కన్న తండ్రులకు నీవు ఆదర్శంగా నిలచి, ఆప్యాయత, ప్రేమ అనేది పుత్రుడనే పదార్థంలో గాలించినా కనుపించదని నువ్వు చాటితే చాలు. [illegible] కోసం కష్టాలు యిష్టాలుగా భరించి, కళ్ళల్లో పెట్టు

కొని కాపాడిన తండ్రులను అంధుల్ని చేసి, అనాథు
లుగా సాగనంపే అమోఘ మేధావులు కన్నబిడ్డలనే
నీతిని నువ్వు సూచిస్తే చాల సంతోషం. కాని...

చంద్ర: ఏ బిడ్డా తండ్రిని చోరుడుగా కమ్మని తనదారిని
యేర్పరిచుకోలేదు. తనకోసం హంతకుడుగా, అవినీతి
పరుడుగా సచరించమని తండ్రిని సాగనంపలేదు. తన
విద్యా వినోదాలకోసం తండ్రి పరువును తాకట్టుపెట్టే
పుత్రుడు పుత్రుడు కాదు, శత్రువు. ఉద్యోగధర్మాన్ని
నిర్వర్తిస్తున్న ఏ బిడ్డా తనతండ్రిని ద్రోహిగా, అవినీతి
పరుడుగా, చివరకు హంతకుడుగా, విని – కని – సత్య
శీలుడు నాతండ్రి అని చావుడప్పును ప్రయోగించడు. ఏ
నాడూ శిరస్సు వంచకుండా ఆత్మశుద్ధితో ఆ తండ్రిని
బట్టి నేరస్థుడని వెల్లడిచేసి నిజాయితీని నిలిపి, నిర్భ
యంగా ఉద్యోగధర్మాన్ని నిర్వర్తిస్తాడు.

రంగ: చంద్రం! (ఆవేశం)

చంద్ర: మాట్లాడానికి వీలు లేదు.

రంగ: తండ్రిగా అర్థిస్తున్నాను.

చంద్ర: ఇన్‌స్పెక్టరుగా అరెస్టు చేస్తున్నాను.

రంగ: ఇది నీకు ధర్మంగా ఉందా?

చంద్ర: మీ పని మీకు ధర్మంగా ఉందా?

రంగ: నీ అభివృద్ధి కోరాను. అన్యాయాల్ని నెత్తిన వేసు
కున్నాను. నన్ని ఆపత్తునుండి రక్షించవూ? నన్ని
ప్రమాదాన్నుండి కాపాడవూ? నిన్ను కడుపారా

[illegible]
తల్లినీ – తండ్రినీ – చంద్రం!

చంద్ర: (దుఃఖం ఆపుకోలేక) నాన్నా! (కాగితాలందుకొని) ఇది నా విద్యుక్తధర్మం. దీన్ని నేను సహించను నాన్నా!

[గోపాలుల ప్రవేశం]

గోపా: కాలాన్ని మరుస్తున్నారు.

చంద్ర: (తేరుకొని) ఆల్ రెడీ!

గోపా: రెడీ!

చంద్ర: ఆల్ రైట్. పోలీస్ రమ్మను, ఈ శవాన్ని అంబులెన్సు కారులో వేయండి! మా నాన్నను... కాదు – ఈ రంగయ్యకు సంకెళ్ళు వెయ్యండి!

రంగ: (ఏడుస్తూ) చంద్రం!

[చంద్రం వినిపించుకోకుండా వెళ్తాడు]

గోపా: కమాన్! (రంగయ్య చేయి పట్టుకుంటాడు)

[తెర జారుతుంది]

పల్లెపడుచు

ఎనిమిదవ రంగం

[సూరయ్య యిల్లు. గోపీ మామిడాకుల తోరణాలు గుమ్మానికి కడతాడు. కాంతం ఒకటి రెండుసార్లు వచ్చి దండెం మీద గుడ్డలు సర్ది, మంచం వాల్చి వెళ్ళిపోతుంది. లోపలనుంచి పాట వినిపిస్తుంది.]

(నేపథ్యంలో పాట)

రైతురాజా శుభసమయమ్మిదే....
శిరోపరిభాగాన కిరీట ధారణా....
నిష్పృహ ఏలా ? నీకూ నిష్పృహ ఏలా ?
శాశ్వతశోభ సస్యశ్యామలా స్వరాజ్యరథమే అదిగో !
నూతన పథమున పయనించుటకూ
భారత కర్షక యోధుల్లేచిరి
భయోత్పాత మేలా ? జయోన్మాద భేరీ !
మ్రోగినదో ! మ్రోగినదో !! మ్రోగినదో !!!

[సూరయ్య వీథిలోనుంచి వస్తాడు]

సూర: యేమిట్రా గోపీ ! ఈ హడావుడి ?

[కాంతం చెంబుతో నీళ్ళు తెస్తుంది.]

గోపి : అక్క పెళ్ళి. నీకు తెలీదూ ?

కాంత: చూడు నాన్నా !

గోపి : పెళ్ళవుతుంటే ఎలాగా చూస్తాడు !

సూర: ఊరుకోరా ! (చెంబుతో బయటకు వెళ్తాడు)

గోపి : అరె! నాన్న వస్తాడనుకుంటున్నట్టున్నావే. అసలు గోపాలం నాతో ఏమేం చెప్పాడు?

కాంత: నీతో చెప్పింది నేనెక్కడ విన్నాను.

[సూరయ్య వస్తాడు]

సూర: ఎవడ్రా నీకు చెప్పింది. చచ్చినోడి నా సాక్ష్యం ఇప్పుడి కయింది. ఇంకా గంగులు బోనులోనే ఉన్నాడు. ఇక చంద్రం అవస్థ చూడు! అందుకే చూడలేక ముందే వచ్చేశాను. అటు కన్నతండ్రి, ఇటు న్యాయం! ఏమిటో ఏదో అనుకున్నాంగాని, చంద్రంలాంటి మంచివాడు, న్యాయమూర్తి, భూమిమీద ఉన్నాడా అనిపిస్తుంది. కోర్టులో ఎలా మాట్లాడాడనుకున్నావ్?

కాంత: ఏలా మాట్లాడేడు నాన్నా?

గోపి : ఓ...అక్కయ్యా!...చెప్పు నాన్నా చెప్పు!

కాంత: గోపీ! నాకు కోపమొస్తే నా...!

గోపి : ఔనులే...బావతో చెబుతావ్.

కాంత: నాన్నా! (లోపలకు వెళ్తుంది)

సూర: ఏడ్చావ్. పిచ్చి నాయన! ముద్దాయిబోనులో వున్నవాడు తండ్రైనా రంగయ్యబావ సరి....

గోపి : ఉరి ఆర్డే....ఇంకా పాపమేమిటి నాన్నా?

సూర: ఎలాగైనా దగ్గిరబంధువు. ఏదో నిధివాశలోపడి ఈ పని చేశాడుగాని, అవసరప్పుడు ఎంతో ప్రాణం ఇచ్చేవాడు. ఈ పరిస్థితుల్లో అదే ఉంటే....

కాంత: (వచ్చి) యెందుకులే నాన్నా తెల్చుకోవడం, భోజనానికి లే !....

సూర: వడ్డించావా అమ్మా !

కాంత: ఆఁ అయింది.

[ఇద్దరూ లోనికి పోతారు. గోపి తండ్రి కేసి ఆయోమయంగా చూచి మళ్ళీ పనిలో పడతాడు. గోపాలం వస్తాడు]

గోపి : నువ్వు చెప్పినమాట పట్టిదటగా....

గోపా: ఎవరు చెప్పారు ?

గోపి : మా నాన్న.

గోపా: వట్టిదో గట్టిదో తర్వాత తెలుస్తుంది. ఈ దండలు తీసుకో. ఎవ్వరికీ చూపించకు.

గోపి : ఏంటో....మా నాన్న నమ్మడం లేదసలు.

గోపా: అప్పుడే యెందుకు చెప్పావయ్యా !

గోపి : చెప్పకుండా పెళ్ళెలా అవుద్దయ్యా !

[సూరయ్య చెయ్యి తుడుచుకుంటూ వస్తాడు]

సూర: గోపాలంగారా !....కూర్చోండి !

గోపా: వెళ్ళాలండి. గంగులు సాక్ష్యంకూడా అయిపోయింది. కాసేపటికో కూసేపటికో జడ్జిమెంటుకూడా యిస్తారు. ఈ విషయం మీతో చెప్పడనికి సైకిలు మీద వచ్చాను. (వెళ్తాడు)

కాంత: ఏం నాన్నా! కిరసనాయిలు దీపంలా వెలిగిపోతుంది?

సూర: ఏమీ లేదమ్మా! నా గోడు వినిపించాను. పాపం.... రంగయ్య ...

గోపి : పాపం....పాపం. అతనిలాంటి ఈ మనుషుల్లో నాలుగు తిరిగి లేరా అయ్యా.

[కామేశం వస్తాడు]

సూర: ఇలా దయచెయ్యండి !

కామే: మీరిలాగే కూర్చోండి. నేనిలాగే నిలబడతాను.

సూర: ఎందు చేత ?

కామే: మీకు తెలియదు. మీకు తెలియదని నాకు తెలుసు. చాలామంది మా లాంటి వాళ్ళకు తెలిసినా తెలియనట్లు నటిస్తారు.

సూర: ఏమిటది ?

కామే: అదే !

గోపి : సరిగ్గా చెప్పండి ?

కామే: ఆఁ.... చెబుతా. మీ పేరు ?

కాంత: మతిపోయిందేమిటి ?

గోపి : ఇదివరకు లేదీ అసలు.

సూర: ఊరుకోరా ! పాపం ఆయన్ని చెప్పనివ్వండి !

కామే: అదే. ఆ మంచితనమే మీకొంప ముంచేస్తుంది.

సూర: మీ గురించి చెప్పినా తగువే.

కామే: అంటే. మీరు రైతులు, మేం జమీందార్లం. కష్ట పడేవాళ్ళు మీరు, కాజేసేవాళ్ళం మేము. మీ కడుపులు ఎండించి మేము పండగలు చేసుకుంటున్నాం. ఈజీచైరుందా గోపీ?

గోపి : అదే అనొస్తుంటున్నా.

కామే: యికర్నాజ్ మీ.

కాంత: గంగులు వస్తున్నాడేమో!

కామే: ఆఁ నిజమే!

సూర: లేదులెండి. నేనున్నానుగా.

కామే: ఔను. మీరున్నారుగా — సూరయ్యగారూ! లోగడ మీ యిర్వైె అయిదు ఎకరాల భూమి అన్యాయంగా ఆక్రమించాం కదూ! ఇవిగో తిరిగి దస్తావేజులు వ్రాయించా. రేపే రిజిష్టరీకి వెళదాం.

సూర: కామేశంగారూ! నామీద మీకుండే అభిమానానికి నేను చాలా కృతజ్ఞుణ్ణి. కాని...ఇది న్యాయంగా ఉండదు.

కామే: న్యాయమెక్కడ దాక్కుందయ్యా! యేదన్నా ఉంటే గంగుల్లో మీలోనే దాక్కుంది...తీసుకోండి!... మీకో న్యాయం! మాకో న్యాయం! మీ న్యాయం మిమ్మల్ని నాశనం చేసింది, మా న్యాయం మమ్మల్ని బాగుచేసింది. ఇదిగో...మీరు తీసుకోకపోతే...గోపీ!

గోపి : ఇలా యిచ్చేయండి.

కామే: అదీ మాట. మీరు సాగిపొండి. వస్తానుమెంటే.
(వెళ్తాడు)

గోపి : అక్కా, రా! నాకు భోజనం పెట్టు! (గోపి వెళ్తాడు)

[గంగులు నవ్వుతూ మురిసిపోతుంటూ వస్తాడు]

గంగు: కామందుగోరూ! మాబతే ఒరుసుకుంది. ఊరి...ఊరా దేను. (ఓరి నాయనా!) నాకిచ్చి ఋణాలు తీరింది. ఇదిగో నమ్మా కాంతమ్మగోరూ! మిఠాయిలు. నోరు తీపిచేసుకోండి. ఆయుర్యాల మంచిదని. (కామేశాన్ని చూచి) ఎవరో...

[కాంతం లోపలకు వెళ్తుంది.]

కామే: (వెనక్కి వెళ్తూ) నే... నే... నేను.

గంగు: (బిగ్గరగా) ఆగు!

కామే: (ఏడుపు మొహంతో) సూరయ్యగారూ!

సూర: ఏమిట్రా గంగులూ అదీ.

గంగు: సంతోషంలో ఏదో అన్నానుగాని. ఆరిమీద నాకు కోపమేంటి?

కామే: అదీమాట. అయితే నాకు సరదాయే. గంగులూ! నీ కైదు ఎకరాలు శాంక్షన్.

గంగు: నేను కైదుకెళ్లిందే!

కామే: కాంగ్రెసువాళ్ళు కాదోయ్! నేను - యిస్తున్నది.

గంగు: ఎందుకో, ఆ అన్నాయం సామ్మి. కష్టపడాల, కడుపుకు తినాలగాని.

కామే: తప్పదు. తీసుకోవాలి!

[చంద్రం వస్తాడు]

చంద్ర: ఏమిటది ?

కామే: అయిదెకరాలు గంగులి కిస్తున్నాను.

చంద్ర: నాకు !

కామే: పది.

చంద్ర: అయితే నాలుగురోజుల్లో గంగుల్లాగే మీరూ తయారౌతారు.

కామే: ఏం. సూరయ్యగారికి న్యాయంగా పాతికెకరాలు యివ్వాలికదా.

చంద్ర: అవును.

కామే: అందుకిచ్చాను.

చంద్ర: గంగులుకూ నాకూ రెండుకూ – అని.

కామే: నవ్వుతూ అన్నాను. అసలిస్తానేమిటి ?

[గోపాలం వస్తాడు]

గోపా: (శాల్యూట్ కొట్టి) సార్ !

చంద్ర: ఏం ?

గోపా: (ఉత్తరం యిచ్చి) టపా అండి.

సూర: ఏమిటిబాబూ అది ?

గంగు: గవర్నమెంటోరి గొడవ.

చంద్ర: సి. ఐ.——గా ఆర్డర్.

కామే: సర్కిలినస్పెక్టరే...ఏది...కాంగ్రాట్యులేషన్స్.

సూర: యేం సంగ్రహం! మన కామేశంగారి ....

కామే: క్రాక్ బ్రా...

చంద్ర: అవును.

గంగు: పిచ్చోడండి పాపం.

కామే: నువ్వు కొట్టినప్పట్నుంచీ మరీ యెక్కువయింది.

చంద్ర: అందుకే సూచిస్తాను.

సూర: ఏమిటది?

చంద్ర: ఒకమంచి సర్జన్‌తో కన్సల్ట్ చేశాను. దానికి యొక్క [illegible] కామేశంగారు భర్తకీ, కామేశంగారి బ్రెయిన్ మొగుడు, గంగులు ఆపరేషన్ – ఒక నెల్లాళ్ళల్లో పూర్తిగా తగ్గిపోతుంది.

గంగు: నిజమేనండీ బాబూ!

చంద్ర: అవును.

కామే: గంగులూ!

గంగు: కామేశంగోరూ! (కౌగలించుకుంటారు)

గోపి : (విసురుగావచ్చి) ఏమిటీ గొడవ. మా అక్క పిలుస్తోంది!

కామే: పిలుస్తోందా?

గోపి : నిన్ను కాదయ్యా! మా బావని.

చంద్ర: ఈలాగే రమ్మను.

శాంత: (ప్రవేశించి) ఎందుకు?

చంద్ర: సూరాడా! నాకు్న విషయంచూస్తే నాకు చాల బాధ గానేవుంది. కాని, నా వాగ్దానాన్ని నెరవేర్చుకోవ టానికి ఈరోజునే నిర్ణయించుకున్నా. గోపీ!... యేదీ?

[గోపీ దండ ఇస్తాడు]

చంద్ర: కాంతం ! ఇలారా !

[కాంతం వస్తుంది; మెడలో వేస్తాడు]

సూరి: (నవ్వుతూ గోపీదగ్గర రెండవదండ తీసుకొని కాంతాని కిచ్చి) చూస్తావేం అమ్మా! ఈదండ తీసుకో !

[కాంతం, దండ చంద్రంమెళ్ళో వేస్తుంది]

గోపి : బాజాబజంత్రీలు లేవండి ?

గంగు: బూరిముక్కలో...

కామే: భోగం మేళమో !

చంద్ర: అనవసర ఖర్చుల్లేని యీ పెళ్ళే నా కానందం.

సూరి: (ఆనందంగా) బాబూ! పరలోకంలో ఉన్న ఆమె కోర్కె ఈ నాటికి నెరవేరింది.

[చంద్రం కాంతం నమస్కరిస్తారు; సూరయ్య ఆశీర్వ దిస్తుంటాడు. ఈ రంగంలో ముందుపాట వినిపిస్తుంది.]

[తెర]

ఐపోయింది.

